ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు fb.com/vaartha
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
22-12-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 324 పేజీలు: 10+4 వెల: 8.00

అగ్ర రాజ్యానికి షట్‌డౌన్ గండం గట్టెక్కినట్టే!
కేజ్రీవాల్ విచారణకు గవర్నర్ అనుమతి
5లో

## ప్రభుత్వ పథకాలను అధికారులు ప్రజలకు చేర్చాలి

### ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయం తెలుసుకొని ముందుకు వెళ్లాలి

### ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త కార్యాచరణలో స్వయం సహాయక సంఘాలకు ప్రాధాన్యం

### ఎస్‌హెచ్‌జి సభ్యుల తలసరి ఆదాయం పెంచాలి: సిఎం చంద్రబాబు



**విజయవాడ, డిసెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం ఆలోచన విధానాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరంగా ఉండాలన్నది మన ప్రభుత్వ లక్ష్యం. ఆ దిశలో అనేక చర్యలు చేపడుతున్నాం, అవి ప్రజలకు తెలియాలి.ఆ పథకాల విషయంలో లబ్దిదారులకు సహకరించాలి.ఒక సమస్య ఎలా పరిష్కారమవుతుందో వారికి తెలియాలి. మానవీయ కోణంలో వారికి అండగా ఉండాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా పథకాలను ప్రజలకు దగ్గరగా తీసుకుని వెళ్లాలని సూచించారు. రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా పురోగతి సాధించేలా చూస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.వన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యానికి అనుగుణంగా సెర్ప్, మెప్మా అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అన్ని ఎస్‌హెచ్‌జీలను వాటి ఆదాయ ఆర్జన బట్టి ఐదు కేటగిరీలుగా విభజించాలని సూచించారు.

ఏడాదికి రూ.లక్ష కన్నా తక్కువ ఆదాయం వచ్చే గ్రూపును నాన్ లాక్ పతిగా, రూ. లక్ష నుంచి రూ. 10 లక్షలు వరకు లాక్‌పతి, రూ. 10 లక్షలు పైన సంపాదిస్తే మైక్రో, రూ.50 లక్షలు కన్నా అధికంగా ఆదాయం వస్తే స్మాల్, రూ. కోటి కన్నా ఎక్కువ ఆర్జిస్తే మీడియం కేటగిరీలుగా విభజించాలన్నారు. అలాగే వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం వారీగా ఆదాయ వివరాలు ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాలను ఎంఎస్‌ఎంఇలుగా రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద అందించే ప్రోత్సాహకాలతో ఆయా సంఘాలకు లబ్ది చేకూరుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం లక్ష ఎంఎస్‌ఎంఇ రిజిస్ట్రేషన్లు అయినా చేయాలన్నారు. డ్రోన్ దీదీ పథకాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం అయ్యేలా స్వయం సహాయకబృంద సభ్యులకు శిక్షణ అందించాలని చెప్పారు. ఎస్‌హెచ్‌జీ సభ్యుల తలసరి ఆదాయం రాష్ట్ర తలసరి ఆదాయం కన్నా చాలా తక్కువ ఉందని, దీనిపై దృష్టి పెట్టి వారి ఆదాయమార్గాలు మెరుగు పరిచేలా ఆలోచన చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం >>2



## మహిళలకు ఉచిత బస్సుపై జనవరి 2న నిర్ణయం!

### కేబినెట్ సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలకు అవకాశం

**విజయవాడ డిసెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కొన్నింటిని వరుసగా అమలు చేస్తూ వస్తోంది. ఇక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కూడా త్వరలోనే అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లుగా తెలుస్తోంది. గతంలోనే ఈ పథకం అమలు చేస్తారనే ప్రచారం జరిగినా అది కార్యరూపం దాల్చలేదు. అయితే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కీలక నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం, మహిళలకు ఫ్రీ బస్సు స్కీమ్ అమలులో ఉన్న రాష్ట్రాలలో పర్యటించడానికి మంత్రుల కమిటీ ఏర్పాటు చేసింది. ఎపి రవాణా శాఖ మంత్రి ఛైర్మన్‌గా హోంమంత్రి మహిళా శిశు సంక్షేమం శాఖ గిరిజన సంక్షేమ శాఖ మంత్రులు ఈ కమిటీ సభ్యులుగా చేర్చింది ప్రభుత్వం. ఇక ఈ కమిటీ కన్వీనర్‌గా రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించింది. కమిటీ సమావేశాలు నిర్వహించడం కమిటీ ఇచ్చే సమాచారం పొందుపరచడం వంటి బాధ్యలను కన్వీనర్‌కు అప్పగించింది.

సాధ్యమైనంత త్వరగా సదరు రాష్ట్రాల్లో పర్యటనలు ముగించి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక వచ్చే నెల అంటే 2025 జనవరి 2వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అద్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రాజధాని అమరావతి నిర్మాణాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై కూడా చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది.

## అర్జున్‌ది బాధ్యతా రాహిత్యమే

### హీరో అర్జున్ వైఖరిపై అసెంబ్లీలో వాఖ్యానించిన తెలంగాణ సిఎం రేవంత్

### ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఒప్పుకోం

### తొక్కిసలాటలోనూ కొడుకు చేయి వదలని తల్లి

### మృతురాలి కుటుంబాన్ని హీరో, నిర్మాత పరామర్శించలేదు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు21:** 'సినిమాలు తీసుకోండి. వ్యాపారం చేసుకోండి. డబ్బులు సంపాదించుకోండి. ప్రభుత్వంనుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు తీసుకోండి. షూటింగ్‌కు సంబంధించి ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండి. కానీ ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు' అని సినిమా ప్రముఖులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. తాను కుర్చీలో ఉన్నంత వరకు ఇలాంటి ఘటనలు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరిగితే ప్రత్యేక మినహాయింపులు ఉండవని తేల్చి చెప్పారు. శనివారం అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి సంధ్య థియేటర్ ఘటనపై చర్చ సందర్భంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. సంధ్య థియేటర్ ఘటనలో హీరో అల్లు అర్జున్ బాధ్యతా రహితంగా వ్యవహరించారని ఆరోపించారు. 11 రోజుల వరకు బాధిత కుటుంబం వద్దకు హీరో, నిర్మాత వెళ్లి పరామర్శించలేదన్నారు. ఒక్క రోజు హీరో జైలుకు వెళ్లి వస్తేనే, సినిమావారంతా ఇంటికి పరామర్శలకు క్యూ కట్టారని చెప్పారు. అల్లు అర్జున్‌కు ఏమైనా కన్నుపోయిందా? కాళ్లుపోయాయా? చేతులు పోయినవా, కిడ్నీ పోయిందా? ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. తొక్కిసలాటలో ఒక తల్లి చనిపోయింది, కొడుకు బ్రెయిన్‌డెడ్‌తో ఆసుపత్రిలో ఉన్నడు, ఒక్కరైనా పరామర్శకు వెళ్లివచ్చారా అని ఆయన టాలీవుడ్ ప్రముఖులపై మండిపడ్డారు. 2వ తేదీన అనుమతి కోసం థియేటర్ వాళ్లు దరఖాస్తు చేసుకుంటే సంధ్య థియేటర్ లోపలికి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు ఒకే దారి ఉండటంతో సెలెబ్రిటీ వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని అనుమతి ఇవ్వడం లేదని 3న పోలీసులు థియేటర్ వాళ్లకు లేఖ రాశారన్నారు. పోలీసులు దరఖాస్తు తిరస్కరించినా 4వ తేదీన రాత్రి 9.30 సమయంలో వాహనం రూఫ్‌టాఫ్ నుంచి చేతులు ఊపుతూ ర్యాలీగా హీరో థియేటర్‌కు వచ్చారన్నారు. >>2



## వ్యక్తిత్వ హననం చేయొద్దు

### ఒక్క మాటతో నా క్యారెక్టర్‌ను కించ పరచకండి

### పోలీసుల అనుమతితోనే సంధ్య థియేటర్‌కు వెళ్లా

### రోడ్‌షో చేయలేదు: హీరో అర్జున్

**హైదరాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త :** సంధ్య థియేటర్ ఘటన జరిగినప్పటి నుంచి తన మీద కొంత తప్పుడు ప్రచారం జరుగుతోందని, తన క్యారెక్టర్‌ను కించపరిచారని ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేశారు.తొక్కిసలాటలో చనిపోయిన మహిళ రేవతి, గాయపడ్డ ఆమె కుమారుడు శ్రీతేజ్ కుటుంబానికి క్షమాపణలు చెప్తున్నానని తెలిపారు. పోలీసుల అనుమతి ఉంటేనే ఆరోజు థియేటర్‌కు వెళ్లానని.. >>2

## ఘోర ప్రమాదం నలుగురు మృతి

**మడకశిర టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోని బుళ్ళ సముద్రం గ్రామ సమీపంలో ఆగి ఉన్న లారీని టెంపో ట్రావెల్ వాహనం ఢీకొని నలుగురు మృతులు అనంత వాయువుల్లోకి కలిశారు, శనివారం వెకువజామున ఘోర రోడ్డు ప్రమాదంజరిగింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఇద్దరు >>2

## పాప్‌కార్న్‌పై జిఎస్‌టి 18 శాతం

### 145 ఉత్పత్తులపై పన్ను శ్లాబ్ రేటు మార్చాలని కౌన్సిల్ సమావేశం నిర్ణయం

**జైసాల్మేర్, డిసెంబరు 21:** జీవిత బీమా, ఆరోగ్యబీమాలపై జిఎస్‌టిని రద్దుచేయడం లేదా తగ్గించడంనే నిర్ణయాన్ని అధ్యయనంచేసిన కమిటీ వాయిదావేసింది. శనివారం జైసాల్మర్‌లో జరిగిన 55వ జీఎస్టీ మండలి సమావేశంలో చర్చించిన రాష్ట్రాల ఆర్థిక మంత్రులు ఈనిర్ణయాన్ని వాయిదావేసారు. జిఎస్టీ రద్దులేదా తగ్గింపును మంత్రులు వ్యతిరేకించారు. బీహార్ డిప్యూటి ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి అధ్యక్షతన ఏర్పాటుచేసిన మంత్రుల కమిటీ బీమాపై తన నివేదికను ఇచ్చింది. గ్రూప్ బీమా లేదా వ్యక్తిగ బీమా, లేక సీనియర్ సిటిజెన్ల బీమాయా అన్నది ఇదమిద్ధంగా స్పష్టం కాలేదు. >>2






శనివారం వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ నిర్వహించిన సమావేశంలో ఎపి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

### పథకాల కేటాయింపులలో ఎపికి

## ప్రాధాన్యమివ్వండి


### కేంద్ర ఆర్థికమంత్రి సీతారామన్‌ను కోరిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల

### వివిధ రాష్ట్రాల ఆర్థికమంత్రుల సమావేశానికి హాజరు

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** 2025-2026 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పనపై కేంద్రం కసరత్తును ప్రారంభించింది. అందులో భాగంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సంప్రదింపులు చేపట్టారు.ఇందు కోసం రాజస్థాన్‌లో జరిగిన సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు.ఈ సమావేశంలో ఎపి రాష్ట్ర ఆర్థిక అవసరాలు, ప్రాధాన్యతా రంగాలకు అవసరమైన నిధులు అంశంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు పయ్యావుల వివరించారు. నదుల అనుసంధానం, పూర్వోదయా వంటి స్కీమ్‌ల కేటాయింపుల్లో ఎపికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. రెండువేల టిఎంసిల నీరు సముద్రం పాలవుతోంది. ఎపి సిఎం చంద్రబాబు పట్టి సీమద్వారా కృష్ణాగోదావరి నదుల అనుసంధానం చేపట్టారు. ఇప్పుడు కృష్ణాపెన్నా నదుల అనుసంధానం చేయాల్సి ఉంది. నదుల అనుసంధానం ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీరు అందు తుంది. దేశంలోనే అతి తక్కువ వర్ష పాతం నమోదయ్యే అనంతపురం జిల్లా >>2

## రాంగోపాల్ వర్మకు ప్రభుత్వం షాక్

### నోటీసులు జారీ చేసిన ఫైబర్ నెట్



**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** వివాదస్పద సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మకు రాష్ట్ర ప్రభుత్వం ఉహించని రీతిలో షాక్ ఇచ్చింది. వ్యూహం సినిమాకు నిబంధనలకు విరుద్ధంగా గత ప్రభుత్వంనుంచి నిధులు పొందడంపై ఎపి ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఆయనకు నోటీసులు పంపింది. వ్యూహం సినిమాకు తగినన్ని వ్యూస్ లేకపోయినా ఫైబర్‌నెట్ నుంచి కోటీ 15 లక్షల రూపాయల మేర అనుచితంగా లబ్ధి పొందడంపై రామ్‌గోపాల్ వర్మకు లీగల్ నోటీస్ జారీచేశారు. ఈ మేరకు ఫైబర్‌నెట్ ఛైర్మన్ జి.వి.రెడ్డి ఆదేశాల మేరకు నాటి ఫైబర్‌నెట్ ఎండీ సహా ఐదుగురికి నోటీసులిచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా లబ్ధి పొందినందున 15 రోజుల్లోపు వడ్డీతో సహా మొత్తం చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వ్యూహం సినిమాకు వ్యూస్ ప్రకారం డబ్బులు చెల్లించేలా రామ్‌గోపాల్‌వర్మతో ఒప్పందం >>2



శనివారం కువైట్ విమానాశ్రయంలో ఓ ప్రవాస భారతీయుని పరామర్శిస్తున్న ప్రధాని మోదీ

# మోడీజీ! మాతాతతో మాట్లాడండి..

## కువైట్‌లో ఉన్న తాతకోసం అభ్యర్థించిన ఓ మనవరాలు

### అక్కడికి చేరగానే మట్లాడి ఆమెకు తిరిగి సందేశం పంపిన ప్రధాని

**కువైట్, డిసెంబరు 21:** గల్ఫ్‌దేశాల పర్యటనలో భాగంగా కువైట్ పర్యటనకువెళ్లిన ప్రధాని ప్రవాసభారతీయులతో సమావేశం అయ్యారు. తానిచ్చిన మాటప్రకారం 101 ఏళ్ల మంగళ్‌సేన్ హండా అనే మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని కలిశారు. ఆయనతో ఆత్మీయంగా మాట్లాడారు. ఒకవైపు ప్రవాసభారతీయులంతా చప్పట్లు వందేమాతరం నినాదాలతో హోరెత్తిస్తుండగా అక్కడున్నవారందరినీ మోదీ పలకరించారు. మంగళ్‌సేన్ హండాను కలవాలంటూ ఎక్స్‌వేదికగా ఆయన మనవరాలుచేసిన అభ్యర్థనను అంగీకరించిన మోదీ కువైట్‌కు చేరుకున్న అనంతరం ఆయనతో ప్రత్యేకంగా కలిసి మాట్లాడారు. అదేవిధంగా రామాయణం, మహాభారతాలను అరబిక్‌భాషలో అనువదించిన అబ్దుల్లా అల్‌బరూన్, వీటిని అరబిక్‌భాషలో ప్రచురించిన అబ్దుల్ లతీఫ్ అల్ నెసెఫ్‌లనుకూడా పలకరించారు. కువైట్‌లో ఉన్న ప్రవాసుల్లో భారతీయులే ఎక్కువమంది ఉన్నారు. దేశ జనాభాలో 21శాతం మంది భారతీయులే. ప్రైవేటు ఉద్యోగుల్లో 30శాతంమంది భారతీయులే కనిపిస్తారు. వాణిజ్యపరంగా ఇరుదేశాలమధ్య మంచి సంబంధాలున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇరుదేశాలమధ్య 10.47 బిలియన్ డాలర్ల విలువైన వాణిజ్యం జరిగినట్లు అంచనా. భారత్‌కు ముడిచమురును సరఫరాచేస్తున్న దేశాల్లో ఆరో అతిపెద్ద దేశం కువైట్. మనదేశం అవసరాల్లో మూడుశాతంవరకూ కువైట్ మాత్రమే తీరుస్తోంది. భారత్‌నుంచి కువైట్‌కు ఎగుమతులు రెండు బిలియన్ డాలర్లవరకూ ఉన్నాయి. అలాగే భారత్‌లోకువైట్ పెట్టుబడులు 10 బిలియన్‌డాలర్ల మార్కును దాటాయి. ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతంచేసే లక్ష్యంతోనే ప్రధానిమోడి పర్యటనలో ఉన్నారు. కువైట్‌రాజు షేక్ మిషాల్ అల్‌అహ్మద్ అల్‌జుబేర్ అల్ సబహ్‌తో ప్రత్యేకంగా సమావేశం అవుతున్నారు.

# ప్రజలకు చేర్చాలి

అమలు చేసే పథకాలు, చేపట్టే కార్యక్రమాలు, తీసుకునే నిర్ణయాలపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వారి అభిప్రాయాల మేరకు నడుచుకోవాలనుకుంటోంది. దీనిలో భాగంగా ఇకపై ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఫోన్ల ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరును తెలుసుకోనుంది. లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్ కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనుంది. లబ్ధిదారుల నుంచి ఆయా పథకాల అమలుపై వారి అభిప్రాయం కోరుతూ కాల్స్ వెళ్తాయి. వాటిపై ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసుకుని పని చేయనుంది. ఇంటింటికీ పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల నుంచి ఈ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా లేదా, దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు తీసుకున్నారు. పౌర సేవలపైనా అభిప్రాయ సేకరణపథకాలతో పాటు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీల అమలుపైనా ప్రజాభిప్రాయం తెలుసుకోనున్నారు. ఉచిత ఇసుక విధానం అమలు, మద్యం కొత్త పాలసీ, అమ్మకాలపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాలు, కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్ వంటి పలు కీలక శాఖల్లో ప్రజలు పొందుతున్న పౌరసేవలపై కూడా ఐవీఆర్ఎస్‌ద్వారా ప్రజల నుంచి సమాచారం సేకరించనున్నారు. నేరుగా ప్రజల నుంచి వచ్చే ఈ సమాచారంతో ప్రజలు ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తం చేస్తే..వాటికి గల కారణాలు విశ్లేషించి సేవలను మరింత మెరుగుపరచనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కూడా బాధ్యతపెంచి మంచి సేవలు ప్రజలకు అందేలా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజలు చెప్పిందే ఫైనల్ అనే విషయం ప్రాతిపదికన ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఇలా ప్రభుత్వానికి వచ్చే ఫోన్ కాల్స్‌కు ప్రజలు ఒపిగ్గా తమ అభిప్రాయాలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరుతున్నారు. ఈ ఫోన్ కాల్స్‌కు ప్రజలు వెచ్చించే ఒకటి రెండు నిమిషాల సమయంతో ప్రభుత్వం నుంచి ఉత్తమ సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీనికి ప్రజలు తమవంతుగా సహకరించాలన్నారు. ఈ క్రమంలోనే 20 లక్షల ఉద్యోగాల కల్పనపై కేబినెట్ సబ్ కమిటీ కూడా వేశారని మంత్రి లోకేష్ తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలోనూ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి పెట్టుబడి విషయంలోనూ కలెక్టర్లు జాగ్రత్తగా డీల్ చేయాలని సూచించారు. ఆర్సెలార్ మిట్టల్‌కు ఎన్ఎండీసీ ముడి ఇనుము ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని చెప్పారు. పైప్ లైన్ ద్వారా ముడి ఇనుము ఖనిజం వచ్చేలా చేయాలని కోరుతున్నారని లోకేశ్ వివరించారు. ఈ విషయంపై స్పందించిన చంద్రబాబు ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం ఉక్కు మంత్రికి, ఎన్ఎండీసీకి స్వయంగా తానే ఫోన్ చేసి ఫాలోఅప్ చేస్తున్నట్లు చెప్పారు.ప్రాజెక్టు ఆలస్యమైతే వారికి వడ్డీలాంటి విషయంలో ఇబ్బందులు వస్తాయని చంద్రబాబు వివరించారు. ఆ కారణంగా ఇతర రాష్ట్రాలవైపు వారు చూసే అవకాశం ఉందన్నారు. అందుకే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై పదేపదే చెబుతున్నట్లు వెల్లడించారు. పర్యాటకం కూడా ఉపాధి కల్పనలో కీలకమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు, సమర్థ పాలన అందించేలా అన్ని ప్రభుత్వశాఖలు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.




శనివారం యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ లక్నోలోని మెడికల్ వర్సిటీ కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

# రాంగోపాల్ వర్మకు ప్రభుత్వం షాక్

>> చేసుకున్నారని జి.వి.రెడ్డి పేర్కొన్నారు. సినిమాకు కేవలం 1863 వ్యూస్ ఉన్నాయని ఈ లెక్కన ఒక్కో వ్యూస్‌కు 11 వేల రూపాయల చొప్పున నిబంధనలకు విరుద్ధంగా చెల్లించారని వివరించారు. దీనిపై వివరణ కోరుతూ లీగల్ నోటీస్ ఇచ్చామని జి.వి.రెడ్డి వెల్లడించారు. ఇక ఎపి ఫైబర్ నెట్ సంస్థ చెల్లింపులపై ప్రస్తుత ఛైర్మన్ జి.వి.రెడ్డి మీడియాకు సమాచారం అందించారు,. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలకు కేబుల్, ఇంటర్నెట్ అందించడమే లక్ష్యంగా 2016లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్‌ను అప్పటి సిఎం చంద్రబాబు ప్రారంభించారని జివి రెడ్డి తెలిపారు. వైఎస్సార్సీ హయాంలో ఎపిఎస్ఎఫ్ఎల్ కనెక్షన్ల సంఖ్య 5 లక్షలకు పడిపోయి, సంస్థ ప్రస్తుతం దివాళా అంచున ఉందని వివరించారు. గత ప్రభుత్వ తీరువల్లే దివాళా తీసే పరిస్థితికి వచ్చిందన్న ఆయన సంస్థలో అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతోందని తెలిపారు. “2019లో 108 మంది ఉద్యోగులతో నెలకు 40లక్షల ఖర్చుతో నడిపి 10 లక్షల కనెక్షన్లను పెంచాం. కనెక్షన్లు 10 లక్షల నుంచి 5 లక్షలకు పడిపోయినా భారీగా అక్రమంగా ఉద్యోగులను నియమించారు. గతం ప్రభుత్వం 1363 మంది ఉద్యోగులను నియమించి నెలకు 4 కోట్లు వేతనాలు చెల్లించింది. ఉద్యోగుల వేతనాలు పదిరెట్లు పెరిగినా ఆ మేరకు కనెక్షన్లు పెరగాల్సి ఉండగా 5లక్షలు తగ్గాయి. కేబుల్ ఆపరేటర్లను చిత్రహింసలకు, వేధింపులకు గురి చేశారు. ఏపీఎస్ఎఫ్ఎల్ కు 1262 కోట్లు అప్పు చేశారు. టిడిపి హయాంలో 3513 కోట్లు పెట్టుబడి పెట్టి 10లక్షల కనెక్షన్లు పెంచాం. అంతా రెడీగా ఉన్న సంస్థను వైఎస్సార్సీపీ హయాంలో 6869 కోట్లు ఖర్చుపెట్టి దివాలా తీయించారు. వందల మంది ఉద్యోగులను నియమించగా, వారంతా జీతాలు తీసుకుంటూ వైఎస్సార్సీ మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే, ఇళ్లల్లో పనిచేశారు. విజిలెన్స్ విచారణ జరుగుతోంది.. నివేదిక వచ్చాక పూర్తి వివరాలు వెల్లడిస్తా. వ్యూహం సినిమాను ఫైబర్ నెట్ లో టెలికాస్ట్ చేసి అక్రమంగా అధిక మొత్తాన్ని దర్శకుడు రాంగోపాల్ వర్మకు చెల్లించారు. ఎక్కడా లేని విధంగా 1863 వ్యూస్ వస్తే 2 లక్షలు చెల్లించాల్సి ఉండగా ఏకంగా 2.10 కోట్లు రాంగోపాల్ వర్మకు అక్రమంగా చెల్లించారు“ అని జివి రెడ్డి వెల్లడించారు.

# అర్జున్‌ది బాధ్యతా రాహిత్యమే

>> ఊపుతూ ర్యాలీగా హీరో థియేటర్‌కు వచ్చారన్నారు. అతను కేవలం థియేటర్‌కు వెళ్లి సినిమా చూసి వెళ్ళిపోతే అభ్యంతరం ఉండేది కాదు.కానీ థియేటర్‌కు వెళ్ళేటప్పుడు రోడ్డుపై కారు రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లారని పేర్కొన్నారు.దీంతో పక్కన ఉన్న అన్ని థియేటర్ల నుంచి ఒక్కసారిగా పబ్లిక్ సంధ్య థియేటర్ వైపు రావడంతో ఒక్కసారిగా తోపులాట జరిగిందని వివరించారు.తొక్కిసలాట ఘటనలో తల్లి రేవతి చనిపోయింది. ఆమె కొడుకు కోమాలోకి వెళ్ళాడు.అంత తొక్కిసలాటలో కూడా ఆ తల్లి కొడుకు చేయి విడిచిపెట్టలేదు... బిడ్డపై తల్లి ప్రేమ అలాంటిది..కొడుకు చేయి పట్టుకుని ఆ తల్లి చనిపోయిందని తెలిపారు. హీరో థియేటర్ లోపల ఉండటం వల్ల లోపల కూడా తొక్కిసలాట జరిగింది.ఈ విషయాన్ని హీరోకు ఏసీపీ చెప్పినా, శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదం ఉందని చెప్పినా హీరో వినలేదని,బయటకు వెళ్లడానికి హీరో ఒప్పుకోలేదని,దీంతో డీసీపీ వెళ్లి అక్కడ నుంచి కదలకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను కారు ఎక్కించారు.అయినా వెళ్ళేటప్పుడు కూడా కార్ రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్‌షోచేస్తూ వెళ్లారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో హీరోపై , యాజమాన్యం పై పోలీసులు కేసు పెట్టారు.బాధ్యత రహితంగా సమాధానాలు ఇవ్వడం వల్లే పోలీసులు వారి విధి నిర్వహించారని తెలిపారు.ఈ ఘటనపై కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికత్వం ప్రదర్శించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈఘటనలో కేసు నమోదు చేసి, కొంతమందిని అరెస్టు చేశారని చెప్పారు. ఘటన తర్వాత హీరో ఇంటికి వెళ్లి కేసునమోదు అయ్యిందని పోలీసులుచెప్పారన్నారు. పోలీసుల పట్ల హీరో అల్లుఅర్జున్ దురుసుగా ప్రవర్తించారని, విచారణలో భాగంగాహీరోను పోలీసులు పీఎస్‌కు తీసుకెళ్లార న్నారు. సినీ పరిశ్రమను ప్రోత్సహించాలని భావించి మా ప్రభుత్వం ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చింది.ప్రాణాలు బలి తీసుకుంటే వాళ్లను ఏమీ అనొద్దు అంటే ఇదేం న్యాయం అని ప్రశ్నించారు.

# వ్యక్తిత్వ హననం చేయొద్దు

>> అక్కడ థియేటర్ ముందు రోడ్ షో చేయలేదన్నారు. థియేటర్ లోకి వెళ్లిన తర్వాత తనతో ఎవరూ ఏమీ చెప్పలేదని, పోలీసులు వచ్చి జనం అధికంగా గుమికూడారని, వెళ్లమని చెప్తే వెళ్లిపోయానని తెలిపారు. తనపై చేసినవన్నీ తప్పుడుఆరోపణలేనని స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. సిఎం వ్యాఖ్యల నేపథ్యంలో అల్లుఅర్జున్ శనివారం రాత్రి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. థియేటర్ తనకు గుడిలాంటిదని, అక్కడ ప్రమాదం జరగడం నిజంగా బాధగా ఉందని ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. పోలీసులు, అధికారులు అందరూ కష్టపడి పనిచేసినా, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని విచారం వ్యక్తంచేశారు. తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని తెలిపారు. తన క్యారెక్టర్‌ను తక్కువచేసే ప్రయత్నం జరుగుతోందన్నారు.నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. నేను ఎలాంటి ర్యాలీ చేయలేదు. థియేటర్‌కు కొద్దిదూరంలో నాకారు ఆగిపోయింది. కారు ముందుకు కదల్లేదు. చేయి చూపిస్తూ ముందుకు కదలండని పోలీసులు అంటేనే నేను బయటకు వచ్చి, చేతులు ఊపాను. థియేటర్ లోపలికి వచ్చిన తర్వాత ఏ పోలీస్ లోపలికి వచ్చి జరిగిన సంఘటన గురించి చెప్పలేదు. తొక్కిసలాటలో మహిళ చనిపోయిన విషయం మరుసటి రోజు వరకు నాకు తెలియదు. మరుసటి రోజు విషయం తెలిసిన తర్వాత బన్నీ వాసుకు ఫోన్‌చేసి, ఆస్పత్రికి వెళ్లమని చెప్పాను. నేను కూడా బయలుదేరదామని సిద్ధమయ్యా. కానీ, నాపై కేసు నమోదు చేశారని బన్నీ వాసు చెప్పాడు. నా లీగల్ టీమ్ కూడా వద్దనివారించింది. అందుకే నేను ఆస్పత్రికివెళ్లలేదు అన్నారు. “నేనెవరినీ నిందించడానికి ఈ ప్రెస్ మీట్ పెట్టలేదు. మా సినిమాకు ప్రభుత్వం అన్ని రకాలుగా సపోర్ట్ చేసింది. అందుకు ధన్యవాదాలు. కానీ, నాపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారు. నా వ్యక్తిత్వాన్ని హననంచేస్తున్నారు. నాకు మానవత్వం లేదనడం సరికాదు. మళ్లీ మళ్లీ చెబుతున్నా, నా వ్యక్తిత్వంపై చేసిన ఆరోపణలన్నీ 100 శాతం అబద్ధం. ప్రస్తుతం న్యాయపరమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉండటంతో మీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతున్నా. త్వరలోనే అన్నింటికీ సమాధానమిస్తా“ అని అల్లు అర్జున్ అన్నారు.

# ప్రాధాన్యమివ్వండి

>> రాయలసీమలోనే ఉంది. జైసల్మేర్ కంటే అనంతపురంలోనే వర్షపాతం తక్కువ కేంద్రం కూడా నదుల అనుసంధానం పైన దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా ఎపిలో నదుల అనుసంధానికి నిధులు కేటాయించాలి. పూర్వోదయా స్కీంలో భాగంగా ఇఎపి ప్రాజెక్టుల ద్వారా రాయితీలు ఎపికి అందివ్వాలి. మౌలిక సదుపాయాలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మెట్రో రైలు వంటి ప్రాజెక్టులకు నిధులను ఇఎపి ప్రాజెక్టులతో అనుసంధానించాలి. 90 : 10 పద్దతిన పూర్వోదయా స్కీం నిధులను అందివ్వాలి.

గ్రీన్ ఫీల్డ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్శిటీ, ఏవియేషన్ యూనివర్శిటీ సంప్రదాయేతర ఇంధన వనరులపై ప్రత్యేక యూనివర్శిటీ ఏర్పాటుకు రూ. 100 కోట్లు ఇవ్వాలి. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు విభజన చట్టం మేరకు ఆర్థిక సాయం అందివ్వాలి. ఏపీలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు. ఐదు టెక్స్‌టైల్ క్లస్టర్లను ఏర్పాటుకు నిధులివ్వాలని కోరారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 939115
2nd Prize Rs.7000/- 80011
3rd Prize Rs.3500/-
10429 16158 32773 34632 48104
48256 57735 69691 85766 95646
4th Prize Rs.200/-
2661 2996 3756 5398 5429
5512 7131 7449 7697 8025
5th Prize Rs.100/-
0329 1133 1968 2287 2778
2969 4595 7095 7522 8716
6th Prize Rs.50/-
0001 1548 3768 5399 7275 8517
0025 1713 3782 5533 7288 8696
0087 1787 3813 5750 7358 8734
0254 1876 3865 5877 7611 8771
0263 1985 4021 5908 7618 8945
0410 2102 4117 5928 7640 8989
0531 2161 4349 6010 7739 9074
0593 2256 4502 6219 7807 9141
0652 2563 4618 6541 7914 9236
0687 2678 4639 6587 7948 9325
0719 2799 4640 6626 8253 9442
0739 2984 4743 6650 8285 9641
0969 3056 4868 6710 8299 9813
0986 3221 5176 6810 8306 9937
1033 3438 5268 6840 8396 9989
1139 3464 5281 6931 8439
1157 3509 5393 6996 8450

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 844004
2nd Prize Rs.7000/- 04313
3rd Prize Rs.3500/-
11549 16916 39075 40731 47493
49867 57529 64786 66826 78825
4th Prize Rs.200/-
2184 3969 4135 5017 6782
7626 7859 7875 8043 9706
5th Prize Rs.100/-
0187 0523 1055 3289 4785
4994 5073 7516 7713 8665
6th Prize Rs.50/-
0037 1845 3349 5285 7146 9088
0420 1945 3362 5294 7167 9094
0586 2008 3430 5340 7171 9137
0793 2203 3442 5450 7268 9187
0866 2338 3522 5484 7684 9239
0905 2544 3577 5677 7746 9246
0948 2594 3733 5785 7895 9276
0980 2627 3751 5788 8112 9481
1006 2685 4151 5992 8161 9570
1166 2756 4397 6121 8450 9754
1217 2758 4436 6133 8469 9778
1276 2840 4527 6259 8577 9848
1318 2879 4664 6371 8611 9959
1403 2921 4712 6377 8743 9965
1679 3138 4756 6447 8767 9966
1770 3215 4773 6621 8818
1818 3336 5205 6756 9072

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 832698
2nd Prize Rs.7000/- 92233
3rd Prize Rs.3500/-
16279 31797 35599 63021 77209
77293 81090 89645 97501 99375
4th Prize Rs.200/-
0296 0840 1074 1430 1595
2679 3112 4711 5475 7005
5th Prize Rs.100/-
3221 4048 4118 5535 7089
7401 9259 9545 9627 9901
6th Prize Rs.50/-
0018 1456 3572 5711 7325 8601
0118 1594 3637 5749 7772 8767
0169 1607 3794 5828 7790 8798
0230 1850 3798 5837 7899 8847
0241 2028 3917 5910 7950 8987
0331 2187 4001 5958 8069 9017
0805 2249 4252 5963 8093 9172
0873 2305 4282 6038 8177 9174
0903 2435 4380 6310 8195 9302
0911 2474 4471 6359 8230 9416
0931 2478 4487 6571 8234 9603
0985 2488 4703 6643 8271 9617
1034 2868 5169 6680 8383 9832
1089 2929 5386 6707 8503 9983
1104 2998 5493 6720 8517 9985
1237 3089 5494 7048 8570
1367 3413 5661 7088 8600

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 329862
2nd Prize Rs.7000/- 95303
3rd Prize Rs.3500/-
12532 14352 14674 17883 37019
44458 58089 59663 70257 85888
4th Prize Rs.200/-
0992 2005 2455 3525 6298
6378 7392 8734 9274 9405
5th Prize Rs.100/-
0912 2269 2414 3845 6012
6373 6905 7715 8011 8599
6th Prize Rs.50/-
0080 1870 3975 5075 7118 8131
0232 1882 4047 5234 7230 8173
0353 1889 4195 5371 7318 8225
0439 1910 4270 5815 7356 8374
0472 2018 4278 5841 7395 8458
0560 2172 4285 5875 7433 9175
0705 2294 4288 5885 7464 9301
0793 2436 4320 5978 7468 9393
0816 2451 4335 6221 7575 9453
0843 2586 4488 6437 7632 9460
0933 2723 4533 6602 7669 9501
1001 2944 4677 6656 7697 9667
1168 2955 4738 6671 7712 9697
1220 2956 4767 6695 7804 9980
1314 3092 4841 6870 7850 9985
1606 3164 4850 6945 7914
1781 3893 4892 7086 8070

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 529490
2nd Prize Rs.7000/- 69194
3rd Prize Rs.3500/-
04143 10714 13530 44906 53501
77469 86766 93073 95852 97249
4th Prize Rs.200/-
0578 0608 2137 3808 4234
4408 5172 5705 7417 9896
5th Prize Rs.100/-
0107 0405 0444 1785 2857
4511 4528 6611 8369 9447
6th Prize Rs.50/-
0047 2638 4494 5790 7045 8742
0136 2702 4497 5825 7098 9228
0250 2909 4527 5973 7222 9288
0414 2991 4639 6089 7329 9339
0577 3110 4741 6133 7411 9379
0588 3282 4801 6263 7480 9394
0815 3350 4953 6312 7484 9446
0916 3613 5079 6323 7651 9678
1173 3638 5115 6391 7828 9768
1201 3640 5298 6482 7908 9781
1474 3878 5360 6550 7915 9826
1671 3889 5367 6564 7917 9901
1714 4103 5399 6713 8037 9913
1791 4250 5560 6848 8100 9987
2144 4256 5613 6907 8147 9995
2223 4313 5631 6957 8401
2598 4320 5709 6973 8699

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 737414
2nd Prize Rs.7000/- 48340
3rd Prize Rs.3500/-
00630 03283 19625 33219 34719
48228 54407 75311 76082 81683
4th Prize Rs.200/-
0484 1250 1770 2447 3013
4325 5359 6611 6762 9113
5th Prize Rs.100/-
0525 0699 0719 2002 2341
5099 5199 6447 7378 9953
6th Prize Rs.50/-
0041 1756 3362 5622 7709 9179
0066 1763 3582 5814 7711 9183
0234 2248 3586 5917 8026 9227
0342 2498 3646 6121 8062 9238
0393 2557 3647 6132 8158 9386
0547 2611 3705 6156 8170 9479
0568 2700 3734 6220 8321 9503
0755 2850 3853 6260 8400 9524
1253 2882 3910 6534 8410 9605
1304 2947 4344 6628 8539 9611
1488 3020 4540 6665 8829 9699
1508 3047 4690 6723 8847 9715
1538 3091 5356 6950 8965 9864
1625 3275 5414 7154 9044 9942
1662 3304 5566 7155 9055 9961
1711 3307 5581 7329 9151
1713 3353 5604 7447 9160

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 579113
2nd Prize Rs.7000/- 86559
3rd Prize Rs.3500/-
05629 11142 19619 24234 29834
38573 41549 59145 84841 91010
4th Prize Rs.200/-
3255 3539 3762 4290 4665
7903 8911 8972 9321 9524
5th Prize Rs.100/-
1753 1773 2361 3377 4374
5919 7389 8613 9818 9879
6th Prize Rs.50/-
0053 1677 2944 4688 6102 7733
0142 1868 2962 4907 6264 7794
0217 1882 2963 4960 6290 7981
0252 1920 2981 5038 6465 8230
0523 2001 3245 5085 6642 8455
0583 2026 3367 5131 6729 8587
0681 2053 3391 5155 6778 8970
0819 2154 3506 5343 6783 9026
1207 2206 3513 5436 6940 9179
1243 2246 3524 5474 7038 9251
1405 2269 3651 5486 7157 9428
1456 2373 3938 5688 7226 9481
1463 2548 4129 5693 7457 9494
1497 2559 4161 5811 7465 9917
1541 2730 4167 5853 7521 9955
1558 2757 4296 5899 7528
1591 2795 4438 6033 7710

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 669824
2nd Prize Rs.7000/- 49988
3rd Prize Rs.3500/-
03577 27450 28794 30058 35080
42473 60004 76425 82815 92622
4th Prize Rs.200/-
0295 0707 2535 2975 4853
5064 5485 7346 8102 9972
5th Prize Rs.100/-
0145 1482 1945 3995 4638
6305 6960 7746 8303 9086
6th Prize Rs.50/-
0053 1778 3200 5359 6866 8243
0434 1802 3237 5609 6924 8252
0548 1892 3412 5848 6942 8445
0603 1926 3438 6031 6952 8556
0613 1992 3649 6032 7115 8755
0820 2004 3823 6075 7118 8827
0829 2179 4306 6116 7137 8880
1027 2229 4329 6208 7220 8897
1118 2515 4351 6306 7274 9015
1180 2567 4494 6328 7383 9042
1360 2615 4581 6567 7386 9099
1387 2666 4641 6614 7628 9461
1405 2673 4676 6619 7700 9605
1629 2709 4702 6631 7983 9699
1688 2734 4727 6648 8128 9860
1723 3008 5071 6674 8231
1747 3176 5160 6753 8235

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 845577
2nd Prize Rs.7000/- 61781
3rd Prize Rs.3500/-
14354 16256 34343 39104 45854
47953 48996 76751 90626 95901
4th Prize Rs.200/-
0786 2731 2930 3197 3887
4509 4868 5045 5561 7030
5th Prize Rs.100/-
0197 1019 2774 3089 3870
5048 6592 8075 8355 9069
6th Prize Rs.50/-
0059 1856 3672 5239 6836 8353
0067 2032 3807 5290 7199 8462
0165 2055 3913 5291 7214 8520
0679 2097 4265 5367 7284 8594
0685 2334 4289 5525 7328 8596
0736 2499 4334 5781 7339 8694
0782 2655 4340 5954 7594 8752
0902 2657 4414 6097 7680 9028
0947 2694 4437 6114 7930 9047
1424 2867 4440 6120 7979 9185
1465 3124 4544 6158 7989 9235
1467 3436 4651 6329 8059 9348
1578 3454 4655 6348 8123 9363
1626 3587 4781 6428 8165 9373
1727 3610 4900 6503 8199 9844
1730 3651 5049 6711 8321
1749 3666 5175 6716 8322

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 273163
2nd Prize Rs.7000/- 73185
3rd Prize Rs.3500/-
09131 16204 26893 28476 36002
50909 51244 52015 54910 98096
4th Prize Rs.200/-
0527 1333 2733 3207 3462
4425 5587 6089 8198 8512
5th Prize Rs.100/-
2084 2146 3272 3587 5404
5624 6708 6870 8335 8463
6th Prize Rs.50/-
0060 1492 3511 4734 6424 8204
0308 1627 3541 4739 6645 8486
0431 1719 3559 5004 6800 8895
0557 1922 3577 5095 6947 8958
0611 2012 3744 5127 7133 8997
0713 2344 3791 5156 7186 9098
0838 2466 3873 5182 7445 9119
0878 2552 3892 5265 7596 9219
0947 2923 3938 5295 7624 9263
1006 2932 3979 5558 7640 9514
1021 3090 4020 5727 7719 9519
1066 3360 4107 5764 7727 9577
1069 3382 4238 5873 7778 9590
1318 3431 4254 5919 7848 9749
1365 3453 4331 6017 7874 9925
1431 3463 4556 6128 7994
1452 3498 4596 6316 8004

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 971110
2nd Prize Rs.7000/- 82727
3rd Prize Rs.3500/-
14280 14747 25232 36370 47692
58256 58827 71759 82433 93247
4th Prize Rs.200/-
1702 1816 2221 2736 5078
5083 5181 6554 6649 8439
5th Prize Rs.100/-
1467 3577 4235 6353 6364
6628 8383 8467 8907 9940
6th Prize Rs.50/-
0205 1982 3432 5288 7153 8599
0294 1997 3493 5343 7157 8697
0334 2127 3666 5441 7176 8714
0645 2188 3721 5524 7305 8855
0680 2364 3882 5560 7381 8959
0687 2416 4065 5911 7417 9107
0943 2447 4317 5947 7436 9303
0950 2755 4493 5984 7524 9522
1352 2776 4537 6409 7627 9537
1367 2980 4627 6418 7703 9593
1409 3069 4745 6615 7812 9624
1451 3076 4943 6673 7942 9721
1458 3092 4971 6692 8033 9931
1493 3114 4973 6785 8314 9950
1542 3151 5018 6842 8378 9951
1576 3409 5106 6931 8448
1675 3426 5250 6942 8596

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 824790
2nd Prize Rs.7000/- 35169
3rd Prize Rs.3500/-
13525 24422 35699 46450 57302
68508 68838 79791 81711 92354
4th Prize Rs.200/-
0413 3661 4105 4725 4998
5092 6012 8310 8492 9857
5th Prize Rs.100/-
0009 0383 0511 0950 6165
6286 6577 6919 8243 8510
6th Prize Rs.50/-
0184 1586 3063 4757 6546 9027
0252 1850 3112 4793 6630 9074
0254 1972 3146 4947 6812 9235
0295 2005 3368 4979 6848 9237
0734 2146 3628 5094 7014 9241
0736 2279 3643 5120 7599 9242
0762 2325 3648 5146 7613 9263
0838 2375 3702 5547 7829 9380
0927 2408 3787 5696 7861 9413
1019 2446 3827 5705 8082 9438
1021 2556 3973 5741 8110 9547
1074 2676 3987 5763 8270 9562
1202 2739 4086 5813 8404 9588
1297 2798 4231 6204 8676 9673
1303 2813 4268 6205 8787 9967
1384 2840 4478 6279 8831
1520 2979 4497 6298 8959

# మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు

## పోలీసులు అరెస్టు చేయకుండా ఆదేశాలు ఇవ్వలేమని వెల్లడి

## విష్ణుపై ఎలాంటి పోస్టులు వద్దని మనోజ్‌కు సిటి సివిల్ కోర్టు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** టాలీవుడ్ నటుడు మోహన్ బాబుకు హైకోర్టులో చుక్కెదురయ్యింది. జర్నలిస్టుపై దాడిచేసిన ఘటనలోపోలీసులు తనను అరెస్టు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలన్న పిటిషన్‌ను హైకోర్టు శనివారం తిరస్కరించింది, మోహన్ బాబు హైదరాబాద్‌లోనే వున్నట్లు అఫిడవిట్ దాఖలు చేస్తే అప్పుడు ఏదైనా తేలుస్తామని హైకోర్టు పేర్కొంది. ఇతర ప్రాంతాలలో వుండి పిటిషన్ దాఖలు చేయడం వల్ల ప్రయోజనం వుండదని ధర్మాసనం స్పష్టం చేసింది. దీనిపై తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. మరోవైపు మోహన్ బాబు చిన్న కుమారుడు మనోజ్‌కు సిటీ సివిల్ కోర్టు మధ్యంతర నిషేధ ఉత్తర్వులు జారీ చేసింది. సోదరుడు విష్ణు గురించి యూట్యూబ్ లేదా ఇతర సోషల్ మీడియా ద్వారా ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, ఆయన పరువు నష్టం కలిగించే విధంగా మాట్లాడవద్దని ఆదేశాలు జారీచేసింది. కుటుంబవివాదాల నేపథ్యంలో మనోజ్‌చేసిన వ్యాఖ్యలు విష్ణును మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని ఆయన తరపు న్యాయవాదులు దాఖలు చేసిన పిటిషన్‌పై సిటీ సివిల్ కోర్టులో శనివారం నాడు వాదనలు జరిగాయి. దీనికి సంబంధించిన ఆధారాలను విష్ణు తరపు న్యాయవాదులు కోర్టుకు సమర్పించారు. దీనిని విచారించిన న్యాయమూర్తి మనోజ్ భవిష్యత్తులో తన సోదరుడు విష్ణుపై ఎలాంటి వ్యాఖ్యలు చేయరాదని మధ్యంతర నిషేధ ఉత్తర్వులు ఇచ్చారు.

# ఉత్తరాంధ్రలో వర్షాలపై సిఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ, డిసెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. సీఎంవో అధికారులు ఆయా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రికి వివరించారు. కలెక్టర్లు జిల్లా స్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలు అప్రమత్తతపై వివరించారు. భారీ వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు స్కూళ్లకు సెలవు ప్రకటించినట్లు సీఎంకు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని వర్షాల అనంతరం పంటనష్టం వివరాలు సేకరించి రైతులకు సాయం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. భారీ వర్షాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు చేరేలా చూడాలని సూచించారు. అన్ని స్థాయిల్లో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# పాప్‌కార్న్‌పై జిఎస్‌టి 18 శాతం

>> ఇందుకోసం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చౌదరి చెప్పారు. అంతకు ముందే మంత్రులకమిటీ ఆరోగ్యబీమాపై సీనియర్ సిటిజన్లకు మినహాయింపు ఇవ్వాలని, అలాగే జీవితబీమాపై జిఎస్టీని ఐదుశాతంకు తగ్గించాలనిసూచించింది. ఐదులక్షల బీమా కవరేజి ఉన్న పాలసీలపై ఐదుశాతానికి తగ్గించాలని సూచించింది. ఈ రేట్ క్రమబద్దీకరణకోసం ఏర్పాటుచేసిన కమిటీకి కన్వీనర్ అయిన సామ్రాట్ చౌదరి ఈ నివేదికలో 148 ఉత్పత్తులపై సమావేశంలో ప్రస్తావనకు రాలేదన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబ్‌లకు తోడు 35శాతం జీఎస్టీతో మరో శ్లాబ్‌ను కూడా తీసుకువచ్చేందుకు సిఫారసుచేసింది. హానికర ఉత్పత్తులకు ఈ శ్లాబ్ అమలవుతుంది. బీమా ప్రీమియంలపై ఏకాభిప్రాయానికి రాలేదు. బీమాప్రీమియం టాక్స్ తగ్గించడం వల్ల తమకు రాబడులు దెబ్బతింటాయని అనేక రాష్ట్రాలు వ్యతిరేకించాయి.

# ఘోర ప్రమాదం, నలుగురు మృతి

>> మృతి చెందగా.. మరో ఇద్దరు మడకశిర ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందారు.మరో పది మందికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగ్రాతులను చికిత్స నిమిత్తం మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించగావారికి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం కర్ణాటక ప్రాంతం తూమ కూరు , మరికొందరిని బెంగళూరు తరలించారు. అమరాపురం మండలం , గుడిబండ మండలం , 13 మంది రెండు మండలాలకి చెందినవారు .

అనంతరం కర్ణాటక ప్రాంతానికి చెందిన డ్రైవర్ మనోజ్ కుమార్ కూడా మృతి చెందారు .తిరుమల దేవస్థానంలో దర్శనానికి వెళ్లి స్వగ్రామమైన అమరాపురం ,గుడిబండ మండలాలకు తిరుగు ప్రయాణంలో క్షతగాత్రులు వస్తుండగా టెంపో ట్రావెల్ వాహనం ఆగి ఉన్న లారీని ఢీకొని ప్రమాదకు చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో వ్యాన్‌లో 14మంది యాత్రికులు ఉన్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి వెళ్లి పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మృతులు గుడిబండ, అమరాపురం మండలాల వాసులుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అసలు ఈ ప్రమాదం ఏలా జరిగిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు

## వారం - వర్జ్యం

తేది : 22-12-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి మ.2.33
ఉత్తర పూర్తి
వర్జ్యం : మ.2.18-4.05
దు.సా.4.14-4.58
శుభసమయం : ఉ.6.00-7.00,
2) 5.50-6.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** గతంలో చేయించిన ఇన్సూరెన్స్‌లు ఉపయోగకారిగా పరిణ మిస్తాయి. నూతన పరిచయాల పెరుగుతాయి.

**వృషభం:** కొంత ధనాన్ని అడ్వాన్సులుగా ఇస్తారు. ఉద్యోగస్థులకు అనుకూలంగా ఉంటుంది.

**మిథునం:** శాశ్వత ప్రయోజనాలు చేకూర్చే అధికారంగా పత్రాల మీద సంతకములు జరుగవచ్చు.

**కర్కాటకం :** అనుకున్న బదిలీ లభిస్తుంది. ప్రచురణ, స్టేషనరీ వ్యాపారస్థులకు అనుకూలం.

**సింహం:** సహోదర, సహోదరీ వర్గమునకు మీ శక్తికి మంచి సహాయ సహకారములను అందిస్తారు.

**కన్య :** పొదుపు చేసిన ధనాన్ని కొత్త పెట్టుబడిగా పెడతారు. క్రయ విక్రయాలలో లాభాలు.

**తుల :** లిటిగేషన్ మనస్తత్వము కలిగిన వారి వలన చికాకులు తప్పకపోవచ్చు.

**వృశ్చికం:** పిల్లల పురోగతి మీరు ఊహించిన దాని కన్నా మెరుగ్గా వుంటుంది. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు.

**ధనుస్సు:** ఆశించిన విధంగా కాకపోయినా బ్యాంకు ఋణాలు మంజూరు అవుతాయి.

**మకరం:** గృహ ముందు కొన్ని సౌకర్యములను ఏర్పరచుకుంటారు. పనులు సకాలంలో పూర్తి.

**కుంభం:** తనఖా వస్తువులను విడిపిస్తారు. కుటుంబ సభ్యులను కలిసి సంతోషంగా గడుపుతారు.

**మీనం :** మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని ముఖ్యమైన పనులను విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్ నుంచి జాతీయస్థాయి అతి విశిష్ట రైల్ సేవ పురస్కార్ అవార్డును అందుకున్న గుంతకల్లువాసి ఆంథోనీ దొరైరాజ్

## గుంతకల్లు వాసికి రైల్వే అతి విశిష్ట్ రైల్ సేవ పురస్కార్ అవార్డు

### దక్షిణ మధ్య రైల్వేలో మరో ఐదుగురికి..

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 21, ప్రభాత వార్త:** భారతీయ రైల్వే 69వ వారోత్సవాలను పురస్కరించుకుని దేశస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ సామర్థ్యాలను 101 మంది సిబ్బందికి రైల్వేశాఖ ప్రతిష్ఠాత్మక " అతి విశిష్ట రైల్ సేవ పురస్కారం " వ్యక్తిగత అవార్డులతో పాటు, సివిల్ ఇంజనీరింగ్, నిర్మాణాల విభాగం సివిల్ ఇంజనీరింగ్ షీల్డ్ లతో ఘనంగా సత్కరించించింది. రైల్వేశాఖలో 202324 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన రైల్వేజోన్లను, విభాగాలను గుర్తించి, ఈనెల13, 16 తేదీల్లో ఎంపిక చేసిన రైల్వే బోర్డు శనివారం విజేతలకు రైల్వేబోర్డు వ్యక్తిగత అవార్డులను ప్రదానం చేసింది. న్యూఢిల్లీలోని ప్రగతి మైదానం, భారత మండపం ఆడిటోరియంలో శనివారం జరిగే 69వ రైల్వే వారోత్సవ వేడుకలో కేంద్ర రైల్వేశాఖామంత్రి అశ్వినీవైష్ణవ్ విజేతలకు ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే నుంచి రైల్వే బోర్డు వ్యక్తిగత అవార్డుకు ఎంపికైన వారు: రైల్వే వాణిజ్య వర్గ విభాగం ద్వారా రైల్వే రెవెన్యూను పెంపొందించే విధానాలను అభివృద్ధి చేయడంతోపాటు అమలుచేస్తే రైల్వే రెవెన్యూ పెరిగేందుకు దోహద పడుతుంది. రైల్వేలో సరికొత్తగా ఈ విధానాన్ని ప్రవేశ పెట్టడం ద్వారా రైల్వే ఆదాయం పెరుగుతుందని రూపొందించిన ఈప్రక్రియను అనతపురం జిల్లా, గుంతకల్లులోని సత్యనారాయణ పేటకు చెందిన ఆంటోనీ దొరైరాజ్ రైల్వే బోర్డుకు నివేదించారు. ప్రస్తుతం ఆంటోనీ దొరైరాజ్ సికింద్రాబాద్ లోని పి సి సి ఎం కార్యాలయంలో సి సి ఐ/సి సి ఎస్ గా పనిచేస్తున్నారు. అతనితో పాటు సీనియర్ డి ఇ ఎన్ కోఆర్డినేషన్ గా పనిచేస్తున్న జె.వెంకట అనూష, సీనియర్ డి సి ఎం గా పనిచేస్తున్న వావిళ్లపల్లి రాంబాబు, సుహేత్ శర్మ, ఎస్ ఎస్ ఇ లుగా పనిచేస్తున్న ఆదినారాయణ, వినోద్ లు ఎంపికయ్యారు.కాగా దక్షిణ మధ్య రైల్వే సివిల్ ఇంజనీరింగ్ విభాగం షీల్డ్ ను జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, పి సి ఇ పి ఎస్ బ్రహ్మానందం, సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణాల విభాగానికి సంబంధించిన షిల్డ్ ను జీఎం జైన్, ముఖ్య పరిపాలన అధికారి సత్య ప్రకాష్ లు షేరింగ్ షీల్డ్ లను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ నుంచి అందుకున్నారు.

## వైకుంఠద్వార దర్శనాలకు రేపు, ఎల్లుండి శ్రీవాణి బ్రేక్, ఎస్ఇడి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో

### - జనవరి 10నుండి 19వరకు అవకాశం
### - ఆ రోజు మాజీలకు దర్శనాలు రద్దు



**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిగే తిరుమల ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు శ్రీవాణి బ్రేక్, ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో సోమవారం, మంగళవారం ఉదయం టిటిడి విడుదల చేస్తోంది. రానున్న జనవరి 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజులు గోవిందుని ఆలయంలో మోక్షమార్గమైన వైకుంఠద్వారాలను తెరచి భక్తులను అనుమతించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే అవసరమైన ఏర్పాట్లు, కార్యాచరణ టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి సిద్ధం చేశారు. జనవరిలో పదిరోజులు ఎటువంటి దర్శన టిక్కెట్, టోకెన్ లేని భక్తులను తిరుమలకు అనుమతించరు .దర్శనానికి ఆలయంలోనికి అనుమతించరు. ఆ పదిరోజులు రోజువారీగా శ్రీవాణి బ్రేక్ దర్శనాలను రోజుకు వెయ్యిటిక్కెట్లు విడుదల చేయనున్నారు. ఇక 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు రోజుకు 25వేల లెక్కన ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. ఈ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో టిటిడి అధికారులు పారదర్శకంగా విడుదల చేసి సామాన్యభక్తులు అందుకునే చర్యలు తీసుకుంటున్నారు. సామాన్యభక్తులు సులభంగా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఐటి విభాగం చర్యలు తీసుకుంది. 23వతేదీ రేపు సోమవారం ఉదయం 11గంటలకు శ్రీవాణి బ్రేక్‌దర్శన టిక్కెట్లు, 24వతేదీ మంగళవారం ఉదయం 11గంటలకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు .పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి,ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా హిందూభక్తులు భావిస్తారు. ఇప్పుడు రానున్న జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలువిరాళమిచ్చినా 500 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇక ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9కేంద్రాలలో 10 ప్రాంతాల్లో జనవరి 9వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు విడుదల చేయనున్నారు.ఆ పదిరోజులు ఆలయంలో ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్ధులు, ఎన్ఆర్ఐ దర్శనాలను రద్దుచేయడం జరిగింది. జనవరి 10వతేదీ శుక్రవారం కావడం, ఆ రోజు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి 3.30గంటలకు అభిషేకం నిర్వహిస్తారు. ఈ పవిత్రమైన సేవ అనంతరం స్వామివారికి అలంకరించి ఆ తరువాత ఏకాదశిరోజు ఉదయం 5.45గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయి. అధికరద్దీ కారణంగా ఆలయంలో వేదాశీర్వచనం రద్దుచేశారు. అదేరోజు ఉదయం 9గంటలకు స్వర్ణరథం, 11న ఉదయం చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం జరుగుతుంది. గోవిందమాల భక్తులకు ఎటువంటి ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించరు. వైకుంఠద్వార దర్శనాల రోజుల్లోరోజుకు 3.50లక్షలు లడ్డూలు అదనంగా నిల్వచేస్తారు. భక్తులకు టీ,కాఫీ, పొంగల్, చక్కెరపొంగలి, ఉప్మా పంపిణీ చేసేలా ఆదేశాలు వెలువడ్డాయి. ఆ పదిరోరోజుల్లో భక్తులు తిరుపతిలోనూ గదులు పొందాలి.ప్రోటోకాల్ ప్రముఖులు స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు కల్పిస్తారు. జనవరి 10వతేదీ మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్లకు దర్శనాలు ఇవ్వరు.

# తిరుమల సమాచారం

## జనవరి 7న విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

### - 6వతేదీ సిఫార్సులేఖలు తీసుకోరు
### - ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం



**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు వచ్చే మంగళవారం జనవరి 7వతేదీ ఆలయంలో ఉదయం మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు ఆనందనిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహాద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ఈ సందర్భంగా 7వతేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. జనవరి 6వతేదీ సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు. ఆలయంలో జరిగే అష్టదళపాదపద్మారాధన సేవ రద్దుచేశారు.

## ఆలయం ముందు రాజకీయవ్యాఖ్యలు

### బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్‌పై కేసు నమోదు



**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆలయ నిబంధనలు ఉల్లంఘించి ఇటీవల తిరుమల శ్రీవారి ఆలయం ముందు వివాదాస్పద రాజకీయ వ్యాఖ్యలుచేసిన బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్‌పై చట్టపరంగా కేసు నమోదు చేయాలని టిటిడి యోచిస్తోంది. ఇందుకు అవసరమైన విషయంపై న్యాయనిపుణులతో టిటిడి ఆలయ అదికారులు. విజిలెన్స్ అధికారులు చర్చిస్తున్నారు. మూడురోజుల క్రిందట బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్ వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు రావడం, విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకుని ఆలయం వెలుపల వివాదాస్పద రాజకీయ వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో టిటిడి నిబంధనలను ఉల్లంఘించి వ్యాఖ్యలు చేయడంతో వివాదాస్పదమైంది. దీనిపై స్వయంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అసహనం వ్యక్తం చేసి తీవ్రంగా పరిగణించారు. ఇదే సమయంలో మంగళవారం తిరుమలలో టిటిడి పాలకమండలి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఈ అంశంపై చర్చించి కేసు నమోదుకు ముందుకు వెళతారని విశ్వసనీయ సమాచారం. కాగా ఇప్పటికే వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న రాజకీయ నేతలు ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి నిర్ణయించింది. తొలిసమావేశంలోనే దీన్ని ఆమోదించింది. మంగళవారం తిరుమలలో జరిగే రెండవ ధర్మకర్తలమండలి సమావేశంలో తిరుమల ఆలయ పవిత్రతను కాపాడటంలో భాగంగా ఎవరూ కూడా కొండపై రాజకీయాలు మాట్లాడకూడదనే నిబంధనలు కఠినంగా అమలుచేసే దిశగా ,ఇందుకు ఉత్తర్వులు కూడా వెలువడించే అవకాశం కనిపిస్తోంది.

## 28న డయల్ యువర్ టిటిడి ఇఒ



**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు ఈనెల 28వతేదీ శనివారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను 28న ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా టిటిడి ఇఒ శ్యామలరావుతో నేరుగా మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## శ్రీవారి సేవలో సంయమేంద్రతీర్థస్వామి



**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని వారణాశి కాశీ మఠం సంస్థాన్ పీఠాధిపతి శ్రీమద్ సంయమేంద్ర తీర్థ స్వామి దర్శించుకున్నారు. శనివారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామికి, శిష్యులకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ సాంప్రదాయంగా పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వామికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జనవరి 29నుండి దేవుని గడప లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న కడపజిల్లా దేవునికడపలోని లక్ష్మీవేంకటేశ్వంస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు జనవరి 29వతేదీ నుండి ప్రారంభంకానున్నాయి. ఫిబ్రవరి 6వతేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. దేవునికడపలోని స్వామివారి బ్రహ్మోత్సవాలకు జనవరి 28వతేదీ సాయంత్రం 6గంటలకు అంకురార్పణ జరగనుంది. 29వతేదీ ఉదయం 9.30గంటలకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ఆరంభమవుతాయి. ఫిబ్రవరి 3వతేదీ ఉదయం 10గంటలకు స్వామివారి కల్యాణోత్సవం జరగనుంది. 300 రూపాయలు చెల్లించి గృహస్థులు ఇద్దరు భక్తులు కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. ఫిబ్రవరి 7వతేదీ సాయంత్రం 6గంటలకు పుష్పయాగం జరగనుంది. భక్తులు పుష్పాలను సమర్పించవచ్చు. జనవరి 29వతేదీ ఉదయం ధ్వజారోహణం, రాత్రి చంద్రప్రభవాహనం, 30న ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి పెద్దశేషవాహనం, 31వతేదీ ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి సింహవాహనం, ఫిబ్రవరి 1వతేదీ ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి హనుమంతవాహనం, 2న ఉదయం ముత్యపుపందిరివాహనం, రాత్రి గరుడ వాహహనం, ఫిబ్రవరి 3న ఉదయం కల్యాణోత్సవం, రాత్రి గజవాహనం, 4న ఉదయం రథోత్సవం.

## విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం



ఠాగూర్ గ్రంథాలయంలో ప్రపంచ ధ్యాన దినోత్సవంలో విద్యార్థినిలు

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** స్ఫూర్తి కుటుంబం ఆంధ్ర ప్రదేశ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బందర్ రోడ్ లోని ఠాగూర్ మెమోరియల్ గ్రంథాలయంలో డిసెంబర్ 21 న ప్రపంచ ధ్యాన ఉత్సవం సందర్భం గా ఆధ్యాత్మిక విశ్వగురువు , సైంటిఫిక్ సెయింట్ , పూర్ణ గురుదేవులు శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు అనుగ్రహించిన ఆసన , ప్రాణాయామ , ధ్యాన ప్రక్రియలో విద్యార్థి ,విద్యార్థునులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లుగా యోగ శిక్షకులు శ్రీప్రభాకర్ చెప్పారు. ఆసన ,ప్రాణాయామం ,ధ్యానం గురించి ,వాటి వల్ల ఉపయోగాలు గురించి కూడా వివరిం చారు . స్ఫూర్తి కుటుంబం ట్రస్టీ శ్రీ చొప్పరపు నారాయణ రావు గారు ప్రస్థాన సాధన లో కలిగే ఖిపరివర్తనఖి కారణంగ, మనసుకుఇన్నోవేటివ్ కాన్స్స్ యస్ నెస్ కలుగుతుంది అని గురుదేవులు గురు విశ్వస్ఫూర్తి తెలియచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి శ్రీమతి రమాదేవి గారు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మొదలు పెట్టారు స్ఫూర్తి కుటుంబం వాలంటీర్స్ శిక్షణకులు 35 మంది పాల్గొన్నారు.

## పిఎం రాష్ట్రీయ బాల పురస్కార్‌కు క్రీడాకారిణి ఎంపిక



క్రీడాకారిణి జెస్సీ రాణి

విజయవాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి: పీఎం రాష్ట్రీయ బాల పురస్కార్‌కు ఏపీ క్రీడాకారిణి ఎంపికైంది. అంతర్జాతీయ స్కేటింగ్ వేదికపై రాణిస్తున్న గుంటూరు జిల్లాలోని మంగళగిరి క్రీడాకారిణి మాత్రపు జెస్సీరాజ్‌ను ప్రతిష్టాత్మక ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్-2025 వరించింది.14 ఏళ్ల జెస్సీరాజ్ విజయవాడలోని ఓ ప్రైవేటు పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. దేశవ్యాప్తంగా ఏటా వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన 25 మంది చిన్నారులకు కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందిస్తుంది. తాజా జాబితాను ఇటీవల కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ మంత్రిత్వశాఖ ప్రకటించింది. విజయవాడలో జెస్సీరాజ్ చదువుకుంటునే స్కేటింగ్‌లో శిక్షణ తీసుకుంటుంది.ఆమె తన తొమ్మిదో ఏట నుంచి స్కేటింగ్‌లో శిక్షణ తీసుకుంటుంది. తల్లిదండ్రులు రాధ, సురేష్‌ల ప్రోత్సాహం, కోచ్ సింహాద్రి సూచనలతో ఇప్పటి వరకు జాతీయ అంతర్జాతీయ పోటీల్లో రాణిస్తూ 50 పతకాలు బహుమతులు సాధించింది. ఈ ఏడాది జూన్‌లో న్యూజిలాండ్ వేదికగా జరిగిన పోటీల్లో ఇన్‌లైన్ ఫ్రీ స్కేటింగ్ విభాగంలో బంగారు పతకం సాధించి సత్తా చాటింది. దిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా ఈ నెల 26న పురస్కారం అందుకోనున్నట్లు ఆమె తండ్రి సురేష్ తెలిపారు.

## అమ్మ భక్తులకు అరచేతిలో సమాచారం!

**విజయవాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని ఇంద్రకీలాద్రికి నేటి నుంచి ఈ నెల 25 వరకూ భవాని దీక్షల విరమణ కోసం పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తారు. కొండపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దర్శించుకొని, ఇరుముడులు సమర్పిస్తారు. అంతమంది భక్తులు సులువుగా సేవలు పొందేలా ప్రభుత్వం ఈ ఏడాది సాంకేతిక సాయం తీసుకుంది. దర్శనాల బుకింగ్ ప్రసాదం కేంద్రాలు రవాణా సౌకర్యం పార్కింగ్ ప్రదేశాల్లో రద్దీ ప్రథమ చికిత్స కేంద్రాలు, కేశఖండశాల వివరాల సెల్‌ఫోన్‌లో తెలుసుకునే వీలు కల్పించింది. ముఖ్యంగా భవానీలు ఇరుముడలతో చేసే గిరి ప్రదక్షిన కోసం ఒక యాప్‌ను రూపొందించింది. ప్రదక్షిణ చేస్తున్న భక్తులు ఎక్కడున్నారు. ఎంత సేవటోల్ల ప్రదక్షిణ పూర్తి చేయగలరు వంటి వివరాలు అందులో తెలుసుకోవచ్చు. గూగుల్ ప్లే స్టోర్‌లో భవానీ దీక్ష-2024 యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే ఈ సేవలు పొందొచ్చు.

## రూ.1.20 లక్షలు విలువ చేసే గంజాయి స్వాధీనం

### - నలుగురు నిందితులు అరెస్టు

**చిత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త: చిత్తూరు** టుటౌన్ స్టేషన్ పరిధిలో శనివారం ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య ఆధ్వర్యంలో పోలీసులు ఇరువారం బోడిగుట్ట పరిసరాల్లో దాడులు నిర్వహించి గంజాయి నిల్వ వుంచి రవాణా చేయడానికి సిద్ధంగా వున్న నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి నుండి 1.20 లక్షల రూపాయల విలువైన 8.1 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య వెల్లడించిన వివరాల మేరకు చిత్తూరు నగర పరిధిలో పలువురు గంజాయి విక్రయాలు నిర్వహిస్తూ యువతను చెడు వ్యసనాలకు బానిసలు చేస్తున్నారని సమాచారం వుండటంతో ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు డీఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో తన నేతృత్వంలో ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది ఇరువారం బోడిగుట్ట పరిసరాల్లో శుక్రవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనికీల్లో బోడిగుట్ట పరిసర ప్రాంతంలో ఒక స్కూటీలో నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా కన్పించడంతో తనిఖీలు నిర్వహిస్తే వారి నుండి 8.1 కేజీల గంజాయి లభ్యమైందన్నారు. ఈ మేరకు వీరిలో సంతపేట తంగవేలు కాలనీకి చెందిన బిఆర్ అమరనాథ్(37), చిత్తూరు హాస్పిటల్ రోడ్డుకు చెందిన దేవేంద్ర(47), గూలింగ్స్‌పేట ఎంజిఆర్ వీధికి చెందిన డి.లోకేష్(25), కార్తీక్(20)లు వున్నారని వీరికి బంగారుపాళ్యం చీకూరుపల్లికి చెందిన వాసు అనే వ్యక్తి గంజాయిని వైజాక్ ఏజెన్సీ ఏరియా నుండి తెప్పించి విక్రయిస్తాడన్నారు.

## రాష్ట్రంలో కొన్ని బ్రాండ్ల మద్యం ధరలు తగ్గింపు

విజయవాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో కొత్త సంవత్సరం వేళ మందు బాబులకు మంచి కిక్కు ఇచ్చే వార్త. మద్యం కంపెనీల మరి కొన్ని ఏపీలో ధరలు తగ్గించేందుకు నిర్ణయించాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నాణ్యమైన మద్యం తక్కువ ధరకే అందిస్తామని హామీ ఇచ్చింది. కొత్త మద్య పాలసీ మేరకు కొత్తగా మద్యం దుకాణాలు ప్రారంభం అయ్యాయి. ధరల విషయంలోనూ వస్తున్న ఫిర్యాదులతో ప్రభుత్వం అలర్ట్ అయింది. కొద్ది రోజుల క్రితం మూడు కంపెనీల ధరలు తగ్గించగా తాజాగా మరో 11 కంపెనీలు తమ ధరలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. ఏపీలో మద్యం ధరలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీలో మద్యం పాలసీ అమల్లోకి వచ్చిన సమయం నుంచి అనేక అంశాలు తెర మీదకు వచ్చాయి. అధిక ధరలు, బెల్టు షాపుల నిర్వహణపైన ప్రభుత్వం ఫోకస్ చేసింది. వీటిని నియంత్రించేందుకు మద్యం దుకాణాలకు హెచ్చరికలు చేసింది. అధిక ధరలకు విక్రయించినా బెల్టు షాపులను ప్రోత్సహించినట్లు గుర్తిస్తే తొలి సారిగా జరిమానా ఆ తరువాత లైసెన్సు రద్దు చేస్తామని స్పష్టం చేసింది. అటువైద్యం విక్రయాలను ఎక్సైజ్ శాఖ గమనిస్తోంది. అదే సమయంలో ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం బెల్టు షాపుల పై న అలర్ట్ అయింది. ఇక గత ప్రభుత్వంలో దూరమైన బ్రాండెడ్ మద్యం ప్రస్తుతం ఏపీలో అందుబాటులోకి వచ్చింది. రూ.99కే క్వార్టర్ మద్యం అందిస్తామని గతంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ లో మద్యంఅమ్మకాలు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. ధరలు తగ్గింపు విషయంలో ప్రభుత్వం లిక్కర్ కంపెనీలతో వరుసగా చర్చలు చేసింది. కొద్ది రోజుల క్రితం మూడు కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. ఇప్పుడు మరో 11 కంపెనీలు తాము అందించే మద్యం ధరల ఎమ్మార్పీ దాదాపు రూ.30 మేర తగ్గిస్తున్నట్లు ప్రభుత్వానికి హామీ ఇచ్చాయి. దీంతో ఏపీలు పలు రకాల మద్యం ధరలు తగ్గుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో మాన్షన్ హౌస్ బ్రాందీ క్వార్టర్ దర రూ. 220 నుంచి రూ.190 కు తగ్గింది. అదే బ్రాండ్ హాఫ్ బాటిల్ ధర రూ.440 నుంచి రూ.380 ఫుల్ బాటిల్ ధర రూ.870 నుంచి రూ.760 కు తగ్గించారు. రాయల్ చాలెంజ్ సెలెక్ట్ గోల్డ్ విస్కీ క్వార్టర్ దర రూ.230 నుంచి రూ.210 తగ్గింది. ఇదే బ్రాండ్ ఫుల్ బాటిల్ దర రూ.920 నుంచి రూ.840 కు తగ్గించారు. యాంటిక్విటి బ్లూ విస్కీ ఫుల్ బాటిల్ ధర రూ.1600 నుంచి రూ.1400 తగ్గించారు. ఇప్పుడు మరిన్ని కంపెనీలు మద్యం ధరలు ముందుకు రావటంతో వాటి ఉత్పత్తులు ధరలను ఖరారు చేసారు. ప్రతీ దుకాణం వద్ద ధరల పట్టిక ఖచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది.

## చెత్త ఏరుకునే వారితో సహకార సంఘం

### స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాత వార్తప్రతినిధి**రాష్ట్రంలో చెత్త ఏరుకునే వారితో సహకార సంఘం తెలిపారు.ఆ మేరకు ఆయన కార్యాలయం నుంచి సమాచార పత్రాన్ని విడుదల చేసారు.చెత్త రహిత రాష్ట్రంగా ఏపీ నిలుపుతామని పట్టాబి స్పష్టం చేసారు.దేశంలోనీ ప్రముఖ రాష్ట్రాలలో పరిశుభ్రంగా ఉన్న నగరాలలో పారిశుధ్య నిర్వహణ ఎలా జరుగుతుందో అనే విషయంపై అవగాహన పెంచుకుని అక్కడ అవలంభిస్తున్న కార్యాచరణ నీ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కూడా తీసుకు రావాలనే ముఖ్య ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ స్వచాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆయన సభ్యుల బృందం గత కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా పర్యటనలు కొనసాగిస్తున్నారు..ఇందులో భాగంగా మహారాష్ట్ర లోని పూణే నగ్నర లో అవలంభిస్తున్న ఒక వినూత్న పద్ధతి గురించి తెలుసుకున్న పట్టాభిరాం సభ్యుల బృందం ఈ రోజు అక్కడ పర్యటించింది. పూణే నగనరం లో ర్యాగ్ పికర్స్ (చెత్త ఏరుకునే వారు) గా ఉన్న 8 వేల మంది కలిపి ఒక కోపరేటివ్ సొసైటీనీ ఏర్పాటు చేసుకుని దానికి స్వచ్ కోపరేటివ్ సొసైటీఅని పేరు పెట్టుకుని ఇంటి ఇంటికి తిరిగి తడి చెత్తని,పొడి చెత్తని సేకరిస్తున్నారని, అలా వచ్చిన తడి చెత్తని, పొడి చెత్తనీ వేరు చేసి దానిని ట్రాన్స్ఫర్ స్టేషన్స్ కి తరలించి అక్కడి నుంచి ప్రాసెసింగ్ యూనిట్స్ కి పంపించడం ఒక ప్రక్రియగా సాగుతుందని ప్లాస్టిక్ కవర్స్, బాటిల్స్ సొసైటీ ద్వారా అమ్ముకుంటారు.

## ప్రజల దృష్టి మళ్లించేందుకు బిజెపి యత్నం: షర్మిల

**విజయవాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచిప్రజల దృష్టి మళ్లించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. పార్లమెంట్‌లో చోటుచేసుకున్న ఘటనలే ఇందుకు నిదర్శమని ఎక్స్‌లో శుక్రవారం ఆమె పేర్కొన్నారు. భాజపా ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ అంబేద్కర్‌కు వ్యతిరేకంగా ఉంటాయి. అందుకే ఆయన జ్ఞాపకాలను చెరిపేయాలని చూస్తున్నాం. పార్లమెంట్ లోపలికి వెళుతున్న రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే ప్రియాంకా గాంధీలను భాజపా ఎంపీలు అడ్డుకొని, పక్కకు తోయడం వారి అహంకారానికి నిదర్శనం , అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యల వీడియోను తొలగించాలని ఎక్స్‌కు కేంద్రం నోటీసులివ్వడంచూస్తుంటే వారు తప్పు చేశారని అర్థమవుతోంది. రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం చేస్తూనే ఉంటుంది అని స్పష్టం చేశారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION

**'E' Procurement Notice No.36/VMC/CDB/2024-25, Dt.21-12-2024**

Roads, Pipe lines, Supply of Workers, Supply of Laptops, Toilets, Flooring, Booster, Slabs,Pump sets, Silt, Painting, Octogonal Poles, Drain, Culvert, Compound wall, Water supply, repairs, Housekeeping services, (Total 61 works)-Est. Amount Rs.1660.32 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.

S/d-
For COMMISSIONER

రాజధాని అమరావతి నిర్మాణంలో ఏపీలోని నిరుద్యోగ యువతను భాగస్వాముల్ని చేయడం ద్వారా వారికి ఉపాధి కల్పించే దిశగాకూటమి ప్రభుత్వం సమాయత్తమవుతోంది. వివిధరంగాల్లోని వారికిమెరుగైన శిక్షణద్వారా వృత్తి నైపుణ్యాలు పెంచిరాజధాని నిర్మాణంలో భాగస్వాముల్ని చేయనున్నారు. దీని కోసం సీఆర్‌డీఏ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,నేషనల్ అకాడమీ ఆఫ్‌కన్‌స్ట్రక్షన్ సంయుక్తంగా పనిచేస్తున్నాయి. ఎల్‌అండ్‌టీ, ఏషియన్ పెయింట్స్, జేసీబీ సంస్థ సహకారంతో భవన నిర్మాణం రంగంలో ఉపాధి పొందేలా శిక్షణఇస్తున్నారు. ఆయా విభాగాల్లో పనిచేసిన అనుభవం ఉన్నవారికి తుళ్లూరులోని సీఆర్‌డీఏ కార్యాలయంతోపాటు ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వసతితో శిక్షణ ఇవ్వనున్నారు. రాజధాని పనులు ప్రారంభమయ్యే నాటికి ఏపీలోని సుమారు 10,000లమంది కార్మికుల్ని రాజధాని పరిధిలోని భవన నిర్మాణరంగంలో భాగస్వాములను చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.భవిష్యత్‌లో ఏర్పాటయ్యే ఐటీ పరిశ్రమల కోసం బీటెక్, ఎంసీఏ, బీసీఏ, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ చదివిన నిరుద్యోగులకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్రకార్యాలయంలో ఉన్న ఎంపవర్‌మెంట్ సెంటర్‌లో కోర్సును బట్టి 60నుంచి 90రోజులపాటు 18నుంచి30ఏళ్లలోపు వారికి శిక్షణ ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఏప్రాంతం వారైనా ఈ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చు. మంగళగిరితో పాటు రాజధాని పరిధిలోని29 గ్రామాల్లో ఇప్పటికే నైపుణ్యగణన పూర్తయ్యింది. దాదాపు 43,000ల మంది వివరాలు నమోదు చేసుకున్నారు.ఆయారంగాల్లో ప్రవేశం ఉన్న వారిని ఇప్పటికే గుర్తించారు. వీరికి అవగాహన కల్పించడానికి గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తూస్థానికంగా ఉన్నఉపాధి అవకాశాల్ని వివరిస్తున్నారు. త్వరలో ఆయా జిల్లాల్లో ఉన్న న్యాక్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# విశ్వనగరంగా విరాజిల్లనున్న అమరావతి

**ఘంటా విజయకుమార్**

విశ్వనగరంగా ఏపీ రాజధానిని తీర్చిదిద్దే దిశలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోంది. గత అయిదేళ్లు అంగుళం కూడా కదలని రాజధాని అమరావతి నిర్మాణం పనులు ఇప్పుడు చకచక ముందుకు సాగుతున్నాయి.దాదాపు నాలుగేళ్లుగా రాజధాని పోరుచేసిన అమరావతి అమ్మల కన్నుల్లో ఆనంద భాష్పాలు నిండగా అంతర్జాతీయ స్థాయి రాజధాని రూపుదిద్దుకుంటుంది. ఈ రాజధాని విషయంలో గతాన్ని ఇప్పుడు తలుచుకోకుండా ముందుకు ఒక స్థిర సంకల్పంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందుకు కేంద్రం ప్రపంచబ్యాంకు, ఆసియా బ్యాంకు సహకరిస్తున్నాయి. భారీగా విరాళాలు ఇవ్వడానికి ముందుకు రావడమే కాకుండా,కొంత మొత్తాలను మంజూరు చేసాయి. ఇక రాజధాని అమరావతిలో మరో రూ. 24,276.83 కోట్ల పనులు చేపట్టేందుకు సీఆర్‌డీఏ అథారిటీ ఆమోద ముద్ర వేసింది. రాజధానిలో ప్రధాన రహదారులు, రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన అన్నదాతలకు స్థలాలు కేటాయించిన ఎల్పీఎస్ లేఅవుట్‌లలో మౌలిక సదుపాయాల కల్పన, అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్, విభాగాధిపతుల కార్యాలయ భవనాల (టవర్ల) నిర్మాణాలకు సంబంధించిన ప్రతిపాదనలకు సీఆర్‌డీఏ నిర్ణయించింది. దీనితో కలిపి ఇప్పటివరకు రూ. 45,249.24 కోట్ల పనులకు ఆమోదం లభించింది. దీంతో టెండర్లు పిలువడానికి ప్రభుత్వం సిద్ధమవుతుంది. రాజధానిలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రభుత్వ భవనాలను నిర్మించడానికి మొత్తం రూ. 62,000 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసారు. ఆ దిశలో మిగతా పనులకు వీలైనంత త్వరలో అనుమతులు తీసుకుని టెండర్ల ప్రక్రియను వేగవంతం చేస్తారు. ఇదేక్రమంలో 20 సివిల్ పనులను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పనులకు 11 వేల 467 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని స్పష్టం చేసింది. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ సంయుక్తంగా ఇవ్వనున్న రుణంతో ఈ పనులు చేపట్టేలా కార్యాచరణ సిద్ధమౌతుంది.ప్రభుత్వం ఆమోదించిన పనుల్లో గెజిటెడ్,నాన్ గెజిటెడ్ అధికారులు,ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఏఎస్ అధికారులు, ఎమ్మె ల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణాలున్నాయి. న్యాయమూర్తులు, మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసంనిధుల మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సచివాలయ టవర్లు, అసెంబ్లీ, రాజధాని పరిధిలో మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం నిధులను వెచ్చించాలని నిర్ణయించింది. హ్యాపీ నెస్ట్ ప్రాజెక్ట్‌లో



భాగంగా 1200 ఫ్లాట్స్‌తో నిర్మించనున్న12 టవర్ల నిర్మాణానికి రూ.984కోట్లు ప్రభుత్వం ఖర్చుచేయనుంది. అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగును వెడల్పు చేయటంతో పాటు శాఖమూరు, నీరుకొండ దగ్గర రిజర్వాయర్ నిర్మాణం కోసం రూ.1585 కోట్లు వెచ్చించనుంది. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ లే అవుట్‌లలో రోడ్లు, మౌలిక వసతుల కోసం ఇప్పటికే 3,859కోట్లు కేటాయించింది ప్రభుత్వం. జనవరిలో పనులు ప్రారంభించి, మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేసేలా అడుగులు వేస్తోంది.అమరావతి అభివృద్ధిలో భాగంగా తొలిదశలో రూ.15వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. అత్యున్నత ప్రమాణాలతో అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ట్రంకురోడ్లను నిర్మిస్తారు. వరద నీటి నిర్వహణ పనులు, రిజర్వాయర్ల పునరుద్ధరణ, వరదను తట్టుకునే వ్యవస్థలను నిర్మిస్తారు. స్వచ్ఛమైన నీటిసరఫరా వ్యవస్థ, రోడ్లు, పార్కులు,హరిత నిర్మాణాలు చేపడుతారు. అత్యున్నత ప్రమాణాలతో ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వంయోచిస్తోంది. అందుకు అనుగుణంగానే అడుగులు పడుతున్నాయి. రాష్ట్రానికి మూడు రాజధానులుంటాయని ప్రకటించడంతో అమరావతి ఉద్యమానికి బీజం పడింది. గతంలో ప్రభుత్వం ప్రకటించినట్లుగా రాష్ట్ర రాజధానిగా అమరావతినే ఉంచాలని కోరుతూ రాజధాని కోసం భూమిని ఇచ్చిన రైతులు ఈ ఉద్యమంలోపాల్గొన్నారు. 2014-2018 ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం భారతదేశంలోని అత్యంత ప్రాచీన మానవ ఆవాస స్థానాలలో ఒకటి. ఈ ప్రాంతానికి కనీసం రెండు సహస్రాబ్దాల నాటి చరిత్ర ఉంది. శాతవాహనులు, ఇక్ష్వాకుల వంటి చారిత్రికక రాజవంశాలు ఈప్రాంతాన్ని పాలించాయి. ధాన్యకటకం వంటి నగరాలతో ఈ ప్రాంతానికి సంబంధంఉంది. ప్రస్తుతంమంత్రులు,జడ్జిలు, ఇతర బంగ్లాలకు రూ.41 వేలకోట్ల టెండర్లు పిలిచామని గుర్తుచేశారు. అందులో రూ.30వేల కోట్ల టెండర్లకు సంబంధించి పనులు ఇప్పటికే మొదలయ్యాయని వివరించారు. అమరావతి రాజధాని పనులపై మంత్రి నారాయణ మీడియా సమావేశం నిర్వహించారు. నీరుకొండ, కృష్ణాయ పాలెం, శాఖమూరి వద్ద రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని, ఉండవల్లి వద్ద 7,350 క్యూసెక్కులు పంపింగ్ చేసేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు సైతం రూ.15 వేలకోట్ల రుణం ఇస్తుందని గుర్తుచేశారు. ఇంజినీర్ల కమిటీ నివేదిక ప్రకారం సీఆర్‌డీఏ ముందుకెళ్తుంది. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో మూడుకాలువలు వస్తున్నాయన్నారు. వైకుంఠపురం, లామ్‌సహా మిగతాచోట్ల రిజర్వాయర్‌లు పెట్టాలని నెదర్లాండ్స్ కంపెనీ సూచించిందని తెలిపారు. మళ్లీ టెండర్లు పిలవాలంటే కనీసం 1015శాతం ధరలు పెరుగుతాయి. ప్రభుత్వం నియమించిన సాంకేతిక కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు 2014-19 మధ్య పనులు చేపట్టి, గత ఐదేళ్లుగా నిలిచిపోయిన టెండర్లను రద్దు చేసేందుకు సీఆర్డీ అథారిటీ ఆమోదం తెలిపింది. రహదారులు, అఖిల భారత సర్వీసు అధికారుల క్వార్టర్స్, అసెంబ్లీ,హైకోర్టు భవనాలు, న్యాయవాదుల బంగ్లాలు, మంత్రుల నివాసాలతో పాటు ఇతర నిర్మాణాలకు ప్రస్తుత అంచనాల మేరకు డిసెంబర్ 31లోగా మళ్లీ టెండర్లు పిలుస్తామని మంత్రి వెల్లడించారు. ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్న హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు మాత్రం జనవరి చివరిలోగా టెండర్లు పిలుస్తామని చెప్పారు. అన్ని పనుల్ని మూడేళ్లలో పూర్తిచేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు నారాయణ వివరించారు. రాజధాని అమ రావతిలో శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసు(ఏఐఎస్)ల అధికారుల కోసం నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్ టవర్లలో పెండింగ్ పనులు పూర్తి చేయడంపై సీఆర్‌డీఏ దృష్టిసారించింది. ఈ క్రమంలోనే రూ. 524.70కోట్లతో అంచనాలనుసిద్ధంచేసింది. ఇందు కోసం నూతన టెండర్లు పిలిచేందుకు సీఆర్‌డీఏనుంచి అనుమతి లభించింది.ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,అఖిల భారత సర్వీసుల అధికారులకు రాజధాని పరిపాలన నగరంలో, సీడ్‌యాక్సెస్ రహదారికి పక్కనే సిల్ట్, ఆపైన 12 అంతస్తులతో (ఎస్+12) 18 టవర్లు నిర్మిస్తున్నారు. 432అపార్ట్‌మెంట్ యూనిట్‌లు(ఫ్లాట్‌లు) సిద్ధం చేస్తున్నారు. టెండర్లు పిలిచి, పనులు అప్పగించినప్పటినుంచి తొమ్మిది నెలల్లోగా టవర్లను అందుబాటులోకి తేవాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఇప్పటివరకు ఈటవర్లపై సీఆర్‌డీఏ రూ.444.05 కోట్లు ఖర్చుచేసింది. వైఎస్సార్సీపీ సర్కార్అమరావతిపై కక్షగట్టి పనులు నిలిపేసింది. ఐదు సంవత్సరాల విరామంతర్వాత ఇప్పుడు వాటిని మళ్లీ చేపట్టి, పూర్తి చేయాలంటే అంచనావ్యయం గణనీయంగా పెరుగుతోంది. 18 టవర్ల నిర్మాణాన్ని 2017లో రూ.700కోట్ల అంచనా వ్యయంతోప్రారంభించారు. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చేనాటికే 18టవర్ల సివిల్‌స్ట్రక్చర్ల నిర్మాణం దాదాపుగా పూర్తయింది. 2014-2019 మధ్యవాటి నిర్మాణానికిసీఆర్‌డీఏ రూ.395.65కోట్లు వెచ్చించింది. ప్రధానంగా క్లబ్‌హౌస్,వాటర్ సంప్, పోడియం వంటి నిర్మాణాలు, ఫ్లోర్‌లు, ఫాల్‌సీలింగ్ వంటి ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్ పనులు, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వంటి పనులు, రోడ్లు,మురుగునీటి పారుదల వ్యవస్థలు, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్‌లు,ట్రాన్స్‌ఫార్మర్‌లు,చిల్లర్ యూనిట్లఏర్పాటు వంటి పనులు మిగిలాయి. మొత్తం టవర్లు పనుల పూర్తికి పన్నులతో కలిపి రూ.524.70కోట్లు ఖర్చుఅవుతుందని సీఆర్‌డీఏ అంచనా వేసింది. అంటే ఇప్పటికే ఖర్చుచేసిన రూ. 444.05 కోట్లుకలిపితే రూ.968.75 కోట్లు కానుంది. ●

# ఇంకా బాలారిష్టాలే!

**ఎ.వి.వి ప్రసాద్**

మహారాష్ట్ర

ఫలితాలు వచ్చిన పది రోజుల తర్వాత ప్రభుత్వం ఏర్పడింది. ఆ తర్వాత పది రోజులకు కేబినెట్ విస్తరణ జరిగింది. ఆ తర్వాత పది రోజులు గడచినా ఏ మంత్రిది ఏ శాఖో తెలియని అయోమయ స్థితిలో ప్రభుత్వం నడుస్తోంది. ఎందుకిన్ని బాలారిష్టాలు? పోనీ ఇప్పటికైనా దారిలోకి వచ్చిందా? అంటే అదీలేదు. ప్రభుత్వం ఏర్పాటైంది. మంత్రులు చిద్విలాసంగా కనిపిస్తున్నారు. కానీ ఏదోలోపం, ఏదో అసంతృప్తి. నిజంగా ప్రభుత్వం ఏర్పాటైందా? అనే సందేహం ప్రజలలో ఎక్కువవుతోంది.ఫడ్నవిస్ 'సంకీర్ణ ప్రభుత్వం' ఏర్పాటులో ఏదో 'అసమతౌల్యత' స్పష్టంగా కనబడుతోంది. డిప్యూటీ సిఎంలుగా ఉన్న షిండే, అజిత్ పవార్‌లు సంకీర్ణాన్ని చెరో పక్కకు లాగుతున్నారా? అనే అనుమానం కూడా కలుగుతోంది. 'మహాయుతి' మిత్రపక్షాలైన షిండే శివసేన, అజిత్ ఎన్‌సిపిల నుంచి ఎంపిక చేసిన ఎమ్మెల్యేలతో మొత్తం 39 మంది సభ్యులుగా డిసెంబర్ 15న మంత్రివర్గ విస్తరణ జరిగింది. ఇది జరిగి వారం రోజులు గడచినా ఆ మంత్రులెవరికి వారి శాఖలు ఏమిటో తెలియదు. సచివాలయానికి వస్తున్నారు, వెళ్తున్నారు, ఎవరికి తోచిన కాలక్షేపం వారు చేస్తున్నారు. ముఖ్యమంత్రి, ఇద్దరు డిప్యూటీ సిఎంలు మాత్రమే తమకు ఖరారైన సీట్లలో కూర్చొంటున్నారు. ఏమంత్రికి ఏ శాఖ ఇవ్వాలనే అంశంపై మూడు పక్షాల మధ్య ఇంకా ఏకభిప్రాయం రాలేదనీ, అందుకే ఇంత ఆలస్యమవుతున్నదనీ అంటున్నారు. పైగా వారందరు 'రెండున్నర సంవత్సరాల' మంత్రులు కావడంతో ఏశాఖ ఎవరికి ఇచ్చినా, వారికి తమ శాఖ లోతు పాతుల గురించి తెలిసేలోగానే సీట్లు ఖాళీ చేయ వలసి వస్తుంది. రెండున్నరేళ్లలో ఖాళీ చేసే కుర్చీ ఏదైతేనేమిటనే 'నిరుత్సాహం' కూడా ఇప్పటికే వారిలో బాగా ఆవరించింది. ఈ పరిస్థితిలో సమర్థవంతమైన ప్రభుత్వం ఏర్పడుతుందా? అన్నది మరోసందేహం. మూడు పార్టీలకు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల సీట్లు ప్రజలు ఇచ్చినా బాలారిష్టాలు తప్పకపోవడంతో ఫడ్నవిస్ ప్రభుత్వం ఇంకా గందరగోళ స్థితిలోనే కొట్టు మిట్టాడుతోంది. మంత్రులకే కాదు, సిఎం, డిప్యూటీ సిఎంలకు కూడా ఇంత వరకు శాఖలు ఖరారు కాకపోవడమే విచిత్రం.

నెల రోజులుగా వివిధ దశల్లో ప్రభుత్వ కూర్పు జాప్యం కావడానికి షిండేనే కారణమనే అభిప్రాయం అధికార వర్గాల నుండి వినిపిస్తోంది. గత ప్రభుత్వంలో ముఖ్య మంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే కొత్త ప్రభుత్వంలో కూడా అదే పదవి ఆశించారు. అయితే 'మహాయుతి' కూటమి ఏర్పాటుకు ఆ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రధాన కారణం తానే గనుక సిఎంతోపాటు కీలక పదవులన్నీ తమకే కావాలని బిజెపి పట్టు పట్టింది.



ఫడ్నవిస్

షిండేకు శాసన సభ్యుల మద్దతు బాగానే ఉన్నా, బిజెపిని ఎదిరించి నిలిచే పరిస్థితిలేదు గనుక చివరి దాకా బెట్టు చేసి చివరికి అన్నీఒప్పుకొంటూ వస్తున్నారు. ఈ పరిణామాలన్నిటి వెనుక అజిత్ కూడా తనవంతు పాత్ర పోషిస్తున్నారు. తాను బయటికి వెళ్లి 'అఘాడి' లో ఉన్న శరద్‌పవార్ ఎన్‌సిపిలో తిరిగి కలిసినా అక్కడ ప్రభుత్వం ఏర్పాటు కాగల 'నంబర్లు' లేక పోవడంతో బిజెపి గ్రూపులో ఉండడమే శ్రేయస్కరమని భావించి ఇచ్చిన వాటితో సరిపుచ్చుకొంటున్నారు. అయితే ఆయన కూడా మధ్యమధ్యలో బెట్టుచేసి తనకు రావలసిన 'వాటా' కోసం యధాశక్తి ప్రయత్నిస్తున్నారు. ఈ కారణం వల్లనే మంత్రివర్గ విస్తరణ జరిగినా ఏమంత్రికి శాఖలు ఇంకా దక్కలేదని తెలుస్తోంది. పుణేజిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఉండాలన్నది అజిత్ ఆకాంక్ష. ప్రభుత్వం ఏర్పాటైతే ఆ జిల్లాకు తననే ఇన్‌ఛార్జి మంత్రిగా ఉండాలని ఎన్నికల ముందే బిజెపికి విన్నవించారు. అప్పట్లో అందుకు తగిన హామీని కూడా పొందారు. కానీ ఇప్పుడు ఆ స్థానాన్ని తాను తీసుకోవాలని బిజెపి భావిస్తుండడంతో కూర్పు జటిలంగా మారింది. గత ప్రభుత్వంలోని పది మంది మంత్రులకు ఈసారి అవకాశం లభించకపోవడం కూడా బాలారిష్టాల సెగను ఎగదోస్తోంది. 16 మంది కొత్తవారిని ఈసారి మంత్రి పదవికి ఎంపిక చేశారు. బిజెపికి మొత్తం 19 మంది మంత్రు లుండగా షిండే శివసేనకు 11 బెర్తులు, అజిత్ ఎన్సీపికి 9బెర్తులు లభించాయి. అయితే షిండే, అజిత్‌లు మరికొన్ని మంత్రి పదవులు డిమాండ్ చేస్తుండడంతో అదికూడా ప్రతిష్టంభనకు కారణ మవుతోంది. తమకు మంత్రులను తక్కువగా ఇచ్చారు గనుక శాఖలైనా కీలక మైనవి ఇవ్వాలని అజిత్ డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యులైన ఛగన్ భుజబల్, దదిలీప్ వాల్సే పాటిల్‌కు ఈసారి అవకాశం ఇవ్వకపోవడంతో వారు అజిత్‌కు, గుడ్‌బై చెప్పే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వారు బిజెపివైపు చూస్తున్నారనీ, భుజబల్ బయటకు వెళ్తే ఆయన వెంట మరి కొందరు వెళ్లే అవకాశం కూడా లేకపోలేదనీ పరిశీలకులు భావిస్తున్నారు. శరద్‌పవార్ గ్రూపు నుంచిఅజిత్ గ్రూప్ బయటకు రావడానికి 'ఇడి' విచారణలే అసలు కారణం. బిజెపితో కలిసుంటే ఆ భయం నుంచి తేలికగా బయటపడ వచ్చనే అభిప్రాయం కూడా అజిత్ 'బేషరతు' మద్దతుకు కారణంగా చెప్పవచ్చు. అయితే ఫడ్నవిస్‌కు చాలా అనుకూలమైన నేతగా అజిత్‌కు గుర్తింపు రావడంతో ఆయనకు, ఆయన మంత్రులకు కోరుకుంటున్న శాఖలే లభించవచ్చని అంటున్నారు. కేబినెట్‌లో మొత్తం 43 మంత్రులకు అవకాశం ఉంది. ఇప్పుడు 39 మంది మంత్రులు, సిఎం, ఇద్దరు డిప్యూటీ సిఎంలు కలిసి 42 మంది ఉన్నారు. అంటే ఇక ఒక్కరిని మాత్రమే ముందు ముందు నియమించవచ్చు. రెండున్నరేళ్ల తర్వాత 40 మంది మంత్రులు రెండోబ్యార్ వస్తుంది గనుక ఐదేళ్ల కాలం పూర్తయ్యేసరికి 80 మంది మాజీలుగా మిగులుతారు. ఇంత మందికి లభించే 'లాంఛనాలు' అన్నీ కలిపి రాష్ట్ర ఖజానాపై అంతులేని భారం పడుతుంది. ఈ రెండున్నర ఏర్పాటు పార్టీలకు అవసరమైతే కావచ్చుగాని ప్రభుత్వానికి అవసరమా? అన్నది ఆలోచించాలి. ఇది కూడా బాలారిష్టాలలో భాగమేమరి. ●

# ప్రోరోగ్ దిశగా జస్టిన్‌ట్రూడో ఫోకస్!

**గన్ని మోహన్**

కెనడా

ఉత్తర అమెరికా దేశమైన కెనడాలో ఇప్పుడు పాలకపక్షం సంక్షోభం దిశగా వెళుతోంది. అధికారంలో ఉన్న ప్రధాని జస్టిన్ ట్రూడోకు పదవీగండం ముప్పు రోజురోజుకూ పెరుగుతోంది. అధికారంలో ఉన్న ఎంపిలే ఆయన దిగిపోవాలని కోరుకుంటున్నారు.ఇప్పుడు కొత్తగా న్యూ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ కెనడా నాయకుడు జగ్మీత్‌సింగ్ ప్రధాని ట్రూడోపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని ప్రకటించారు. ఆయన ధరలను అదుపుచేయలేకపోతున్నారని, ఇళ్లను నిర్మించలేకపోవడంవల్ల పక్కా గృహవసతి కల్పించలేకపోతున్నారని జగ్మీత్‌సింగ్ ఆరోపణలు గుప్పించారు. అత్యంత సంపన్న దేశంగా కొనసాగుతున్న కెనడాలో 2015నుంచి ప్రధానిగా కొనసాగుతూ వస్తున్న ట్రూడోకు ఇప్పుడు అవిశ్వాసం ప్రమాదం పొంచిఉంది. ఆయన పాలసీ విధానాలు నచ్చకపోవడంతోపాటు తాను నిర్వహిస్తున్న ఆర్థిక శాఖను వేరొకరికి మార్చడంతో ఉప ప్రధాని క్రిస్టియా ఫ్రీలాండ్ రాజీనామా చేసారు. కేబినెట్‌లో అత్యంత శక్తివంతురాలైన ఆమె రాజీనామా ఇప్పుడు ట్రూడో వర్గంలోప్రకంపనలు రేపింది. అంతేకాకుండా ఆమె తన రాజీనామా లేఖను పంపిస్తూ ట్రూడో ప్రజాదరణ కోల్పోతున్నారని, లిబరల్ పార్టీకి కొత్త నాయకత్వం అవసరమన్న అభిప్రాయం వ్యక్తంచేసారు.దీనికితోడు అమెరికాకు కొత్త అధ్యక్షుడుగా వచ్చిన డొనాల్డ్ ట్రంప్ కెనడాతో ఉన్న సరిహద్దు వెంబడి డ్రగ్స్ అక్రమ రవాణాను కట్టడిచేసి,అక్రమ వలసలను అరికట్టకపోతే సుంకాలను భారీగా విధించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అయినా కూడా విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా చేరాల్సిందేనని తేల్చిచెప్పారు. కొత్త అధ్య క్షుడు ట్రంప్ వ్యాఖ్యలు కూడా కెనడా లిబరల్ పార్టీ నేతలకు సుతరాము రుచించలేదు. దీనికంతటికీ కారణం ట్రూడోవైఫల్యాలేనని పేర్కొంటూఆయన దిగిపోవాలని కోరుతున్నారు. గతంలో ఒకసారి అవిశ్వాస తీర్మానాన్ని జగ్మీత్‌సింగ్ ఆధ్వర్యంలోని ఎన్డీపీ సాయంతోనే నెట్టుకొచ్చారు. దిగువసభ హౌస్‌ఆఫ్ కామన్స్‌లో అధికార పార్టీకి మెజార్టీ లేకపోవడంతో ఆయన కలిసివచ్చే సంకీర్ణాలపైనే ఆధారపడి నెగ్గుకొస్తున్నారు.ఇప్పుడదే జగ్మీత్ సింగ్ ఖలిస్తానీ వేర్పాటు వాదానికి కరుడుగట్టిన మద్దతుదారు. అందువల్లనే ట్రూడో ఖలిస్తానీ వాదులపట్ల కొంతమేర ఆపేక్షభావం ప్రదర్శించారు. ఇదే ఇప్పుడు భారత్‌తో దౌత్యబంధాలకు బ్రేక్‌పడేలా చేసింది. ఇంటాబయటా కూడా వ్యతిరేకత చవిచూస్తున్న ట్రూడో వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో ఇదేతీరులో కొనసాగితే అధికారలిబరల్ పార్టీ ఓటమిఖాయం అన్నభావన ఆయన సొంత పార్టీలోనే వ్యక్తమవుతోంది. ట్రూడో ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు తమపార్టీ సిద్ధంగా ఉందని, కెనడియన్లు తమకోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం



జస్టిన్ ట్రూడో

ఇస్తామని, దిగువసభ వచ్చే సమావేశంలోనే తీర్మానాన్ని ముందుకు తెస్తామని ఎన్డీపీ నేత ప్రకటించారు. ఈ తీర్మానానికి అన్నిపార్టీల మద్దతు లభించిందంటే తొమ్మిదేళ్ల ట్రూడో పాలన ఇక ముగిసినట్లే భావించాలి.ఇదే సమయంలోట్రూడో కూడా ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారనే చెప్పాలి. ఒంటోరియో ఎంపి డేవిడ్ మెక్ మ్యూన్టీనికెనడా ప్రజాభద్రత, లాఎన్‌ఫోర్స్‌వమెంట్ మంత్రిగా నియమించారు. ఒంటారియో జిల్లాకు చెందిన నతానియేల్ ఎర్స్‌కైన్‌స్మిత్‌ను కొత్త గృహనిర్మాణ మంత్రిగా ప్రకటించి వారిచేత ప్రమాణం చేయించారు.వచ్చేఏడాది ఎన్నికలకు వెళుతున్న తరుణంలో దిగువ సభలోలేని మెజార్టీని మళ్లీ రాబట్టుకోవాలంటే జగ్మీత్‌సింగ్ లాంటి పార్టీల మద్దతు ట్రూడోకు ఎంతోఅవసరం. అసమ్మతిగళంవిప్పిన ఎంపిలను ముందు దారికితెచ్చుకోడానికే వారి వర్గంలోని వారికి మంత్రిపదవులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆర్థికమంత్రిగా రాజీనామా చేసిన ఫ్రీలాండ్ స్థానంలో గినెట్టె పెటిట్ పాస్‌టేలర్ వచ్చారు. మరో మహిళా ఆర్థిక మంత్రిగా వచ్చిన టేలర్ తమ మద్దతుదారులు అందరూ ట్రూడో వైపే నిలుస్తారని చెపుతున్నారు. ఎన్ని ఎత్తులకు పైఎత్తులువేసినా మెజార్టీ లేకపోవడమే ట్రూడోకు పెద్దశాపంగా మారింది.స్వదేశంలో సవాళ్లు అధిగమించినా అమెరికాలో వచ్చే కొత్తప్రభుత్వంనుంచి కొత్త సవాళ్లు కూడా ఎదుర్కొనాల్సి ఉంటుంది. వీటన్నింటినీ అధిగమించాలంటే ట్రూడోముందస్తు వ్యూహంగా పార్లమెంటును నిరవధిక వాయిదా కూడా వేయవచ్చు. దీనివల్ల అవిశ్వాసం అనేది వాయిదా పడుతుంది. ఏదోఒక సాకుతో ఈ నిరవధికవాయిదా ఎన్నికలు సమీపించే వరకూఅమలు చేసి ఆ తర్వాత ఎన్నికలకు వెళ్లడంవల్లతమకు ఇబ్బందులుండవని ట్రూడో భావిస్తున్నారు. ఆచరణలో సాధ్యమే అయినా ప్రజాసర్వేలో లిబరల్ పార్టీపట్ల వ్యతిరేకత ఎక్కువవుతోందని తేలింది. ఒకవేళ పార్లమెంట్‌ను నిరవధిక వాయిదావేసి అవిశ్వాసంనుంచి తప్పించుకోగలిగినా ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలువస్తే ట్రూడోకు రాజకీయ భవిష్యత్తు సందిగ్ధంలోపడుతుంది.ప్రస్తుతం హౌస్‌ఆఫ్ కామన్స్‌కు శీతాకాలం వల్ల విరామం వచ్చింది. తిరిగి జనవరి 27వ తేదీ ప్రారంభమవుతుంది. మార్చి ఆతర్వాత అవిశ్వాసం నోటీసు వచ్చినా ఆ తీర్మానంనెగ్గడం ప్రతిపక్షాలకు అంత సులువుకాదు. కొన్ని వారాల వ్యవధిపడుతుంది. అలా కాకపోయినా కెనడా గవర్నర్ జనరల్‌మేరి సైమన్‌కకు ట్రూడోను తొలగించే అధికారంఉంది. గవర్నర్‌కు అధికారంఉన్నా సభలో మెజార్టీసాధించి హౌస్‌ఆఫ్‌కామన్స్ నమ్మకం ఉన్న ప్రధానిని ఏకపక్షంగా తొలగించే అవకాశంలేదు. అందువల్ల హౌస్‌ఆఫ్‌కామన్స్‌లో తమకు కలిసివచ్చే చిన్న పార్టీలను ట్రూడో ప్రసన్నం చేసుకోవచ్చు. ఇవన్నీ కాదనుకుంటే పార్లమెంటును ప్రోరోగ్‌చేయవచ్చు. అదేజరిగితే కొన్నివారాలపాటు సభనువాయిదాలు వేసుకుంటూ పోవడంవల్ల జస్టిన్‌ట్రూడోకు కొంత ఊపిరిపీల్చుకునే ఛాన్స్ వస్తుంది. ఈలోపు ప్రభుత్వంలో ఎదురైన వ్యతిరేకత,సంక్షోభాన్ని అధిగమించేందుకు ట్రూడో కొత్తప్లాన్లతో సిద్ధంకావచ్చు. ఈ అస్త్రంతో అవిశ్వాసం జాప్యం చేసుకోగలిగినా సొంత పార్టీనుంచి వచ్చే తిరుగుబాటును సర్దుబాటు చేసుకోలేకపోతే కెనడా ప్రధాని ట్రూడోకు స్థానభ్రంశం అనేది తప్పదు. ●

# జమిలి ఎన్నికలు రాష్ట్రాల అస్తిత్వానికి ముప్పు!



**డాక్టర్ కత్తి పద్మారావు**

భారత రాజ్యాంగాన్ని నిరంతరం సంక్షోభంలో ఉంచే అనేక ప్రతిపాదనలు, కార్యక్రమాలు, తీర్మానాలు జరుగుతూ వస్తున్నాయి. డిసెంబర్ 12వ తేదీ కేంద్ర కేబినెట్ ఒక తీర్మానాన్ని చేసింది. ఇందుకు గాను లోక్‌సభకు దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించి రాజ్యాంగం 129వ సవరణ బిల్లును సైతం ఆమోదించింది. ఇది పూర్తిగా భారతదేశ రాజ్యాంగ సూత్రాలకు, రాష్ట్రాలస్వయం ప్రతిపత్తికి విఘాతం కలిగించే తీర్మానం అని ప్రతిపక్షాలు వక్కాణించాయి. ఈసందర్భంగా తమిళనాడు సి.ఎం.స్టాలిన్ జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యతిరేకం అని, ప్రాంతీయ ఆకాంక్షలకు గొంతులేకుండా పోతుంది అని, సమాఖ్యవ్యవస్థ దెబ్బతింటుందన్నారు. ఇకపోతే ఒక దేశం,ఒకే ఎన్నిక బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడాన్ని ప్రతిపక్షాలు ఆక్షేపించాయి. ఈ రాక్షస అప్రజాస్వామిక ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు తెలిపాయి. పార్లమెంటులో అడ్డుకుంటామనిస్పష్టం చేశాయి. నిరంకుశత్వానికి తలొగ్గబోమని తేల్చి చెప్పాయి. అప్రజాస్వామిక ప్రతిపాదనలతో జమిలి ఎన్నికల నిర్వహణకు కేంద్రం సిద్ధమవుతోందని, ఇది అచరణ సాధ్యం కాని ప్రక్రియ అని వక్కాణించాయి.దీంతో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తారని ప్రాధాన్యతలు మార్చేస్తారనిఆందోళన వ్యక్తం చేశాయి. నిజానికి ఇది డా.బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తిగా భిన్నమైనతీర్మానం.ఫెడరల్ వ్యవస్థపై వేస్తున్న గొడ్డలి వేటు. నిజానికి ఇప్పుడు సామాజిక రాజకీయ అస్తిత్వ రాజకీయాల్లో ఇది అసాధ్యమైనవని, నిజానికి 1951-52లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల నుంచి 1967 దాకా లోక్‌సభకు, శాసన సభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహించినప్పుడు లేనిది ఇప్పుడు అభ్యంతరం ఎందుకు అన్నది బిజెపి ప్రశ్న. వాస్తవం ఏమిటంటే 1967 దాకా దేశమంతటా కాంగ్రెస్ మాత్రమే అధికారంలోఉంది. దానికి కేరళలో నంబూద్రిపాద్ నాయకత్వంలోని కమ్యూనిస్టు ప్రభుత్వం మాత్రమే మినహాయింపు. 1967లోనే మొట్ట మొదటిసారి దేశమంతటా గుత్తాధిపత్యానికి గండిపడింది. తొమ్మిది రాష్ట్రాలలో ప్రతిపక్ష ఐక్యకూటమిలోని సంయుక్త విధాయక్ దళ్ (ఎస్.వి.డి.) మంత్రివర్గాలు ఏర్పాటయ్యాయి. వీటిలో బిజెపికి పూర్వరూపమైన భారతీయ జనసంఘ్ కూడా భాగస్వామే. 1967 ఎన్నికలలోనే తమిళనాడులో కాంగ్రెస్ అధికారం కోల్పోయింది. అప్పటి నుంచి కాంగ్రెస్ అక్కడ అధికారంలోకి రానేలేదు. బిజెపికి ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశమే రాలేదు. ఎస్.వి.డి. ప్రభుత్వాలు రెండురెండున్నరేళ్లు మాత్రమే అధికారంలో కొనసాగాయి. అందుకే మొట్టమొదటిసారి కొన్ని రాష్ట్రాలలో విడిగా ఎన్నికలు నిర్వహించవలసి వచ్చింది. ఆ తరువాత దాదాపు అనేక రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఏర్పడడం పడిపోవడం మామూలైపోయింది. రాష్ట్రాలలో ప్రభుత్వాలు పడిపోతే లోక్‌సభ ఎన్నికలయ్యే దాకా శాసనసభ ఎన్నికలు నిర్వహించకుండా ఉండే అవకాశంలేదు. నిర్వహిస్తే అవి జమిలి ఎన్నికలు కావు. 1989 తరవాత కేంద్రంలోనూ సంకీర్ణ ప్రభుత్వాల సంప్రదాయం వచ్చింది. సంకీర్ణ ప్రభుత్వాలలో ఏ భాగస్వామ్య పక్షమైనా మద్దతు ఉపసంహరిస్తే, ఆ ప్రభుత్వం పడిపోతే మధ్యంతర ఎన్నికలు నిర్వహించక తప్పలేదు. రాష్ట్రాలలోనూ ఇదే పరిస్థితి, కేంద్రంలోకానీ, రాష్ట్రాలలో కానీ ఒకే పార్టీ ప్రభుత్వాలున్నా వాటిమీద అవిశ్వాస తీర్మానాలు నెగ్గితే మళ్లీ ఎన్నికలు నిర్వహించక తప్పదు. రాష్ట్రాల ప్రభుత్వాలు పడిపోతే ఆరు నెలల దాకా రాష్ట్రపతి పాలన విధించవచ్చు.ఆ తరవాతైనా విడిగా ఎన్నికలు నిర్వహించాల్సిందే. కేంద్రంలో అదే పరిస్థితి ఏర్పడితే రాష్ట్రపతి పాలనకు అవకాశం లేదు. అప్పుడైనా మధ్యంతర ఎన్నికలు నిర్వహించాల్సిందేగా!కేంద్రంలో ఏ పక్షానికి మెజారిటీ దక్కకపోతే హంగ్ పార్లమెంటు ఏర్పడుతుంది.అప్పుడు పరిష్కారం మళ్లీ ఎన్నికలు నిర్వహించాల్సిందే.జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే 1951నాటి ప్రజా ప్రాతినిధ్య చట్టం ఎన్నికలు నిర్వహించడం, దాని విధి విధానాలకు సంబం




ధించిన 324వ అధికరణం లోక్‌సభ, రాజ్యసభ కాల పరిమితికి సంబంధించిన 83వ అధికరణం,శాసనసభల కాల పరిమితిని నిర్దేశించే 172(1) అధికరణం, లోక్‌సభను రద్దు చేయడానికి రాష్ట్రపతికి అధికారం ఇచ్చే 85(2)బి అధికరణం శాసనసభలను రద్దు చేయడానికి గవర్నర్లకు అధికారం ఇచ్చే 174(2)బి అధికరణం, రాష్ట్రపతి పాలన విధించడానికి వీలు కల్పించే 356వ అధికరణం సవరించాల్సి ఉంటుంది. ఇలా అనేక అధికరణాలను కూడా సవరించాల్సిన అఘత్యం ఏర్పడుతుంది. భారత రాజ్యాంగాన్ని ఏదో ఒక రూపంలో సవరించాలని, రాజ్యాంగ వ్యవస్థలో ఉన్న మౌలిక స్వభావాన్ని దెబ్బతీయాలని బిజెపి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంది. అంబేద్కర్ ప్రజాస్వామ్యమే రాజ్యాంగ రక్షణకు జీవగ్ర అని చెప్పాడు. అంబేద్కర్ ఆలోచనల్లో స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, హేతువు, మానవ అనుభవం. చట్టం సహజసిద్ధమైన హక్కులు, సామాజిక సంబంధాలలో వ్యక్తుల, ప్రాధాన్యత ప్రజాస్వామ్య మౌలిక లక్ష్యాలు. నిజానికి ఈ రోజున పార్లమెంట్లో జరుగుతున్న వాద వివాదాలు మనం చూస్తే సామాజిక విశ్లేషకులు ఆశ్చర్యపోతున్నారు. ఆశ్చర్యపోతూ ఇలా విశ్లేషిస్తున్నారు. 17వ లోక్‌సభ కేవలం 55 రోజుల పాటే సమావేశమైంది. పార్లమెంట్లో ఆమోదించే అనేక బిల్లులు ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. కాని వాటి గురించి కూడా పార్లమెంట్లోనూ, బయటా జరగాల్సిన చర్చ జరగడం లేదు. చర్చ లేకుండా వాటిని ఆమోదించినా ఎవరూ పట్టించుకోవడం లేదు. 17వ లోక్‌భలో 35 శాతం బిల్లులపై కేవలం గంటలోపే చర్చ జరిగి ఆమోదం పొందాయి. 18వ లోక్‌సభ ముగిసే నాటికి పరిస్థితి ఎలా ఉంటుందో ఎవరూ చెప్పలేరు. అసలు మోడీ, అదానీ ఏక్ హై అని పార్లమెంట్లో నినాదాలు చేస్తూ,నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న ప్రతిపక్షాలకు మీడియాలోనూ, బయటా ఎంత ప్రాధాన్యత లభిస్తోంది? అదే సమయంలో కాశ్మీర్ స్వతంత్రతను సమర్థించిన అమెరికన్ పారిశ్రామికవేత్త జార్జి సోరోసోతో కాంగ్రెస్కు సంబంధాలున్నాయని బిజెపి నేతలు చేస్తున్న వాదనలను ఎంత మంది పట్టించుకుంటున్నారు? నిజానికి ఈఅంశాలు ఎన్నికల ప్రచారంలోనూ చర్చకువచ్చాయి కాని ఈ ఆరోపణల ఆధారంగాప్రజలు ఓటింగ్ చేశారని చెప్పేందుకు కచ్చితమైన ఆధారాలు ఏమీ లేవు. కాని పార్లమెంట్ సమావేశాల సమయంలోనే వీటిని ప్రస్తావించి సభను భగ్నం చేసేందుకు ఇరు పక్షాలుఎందుకు పూనుకుంటున్నాయి? నిజానికి పార్లమెంట్ సజావుగాజరగాలని అధికార ప్రతిపక్షాల్లో ఎవరు అనుకుంటున్నారో చెప్పడం కష్టం. ఉభయ పక్షాలూ తాము అధికారంలో లేనప్పుడు పార్లమెంట్ ప్రతిష్టంభనను ఆయుధంగా వాడుకున్న వారే. 1987లో బోఫోర్స్ కుంభకోణంపై ప్రతిపక్షాలు 45 రోజులపాటు సభ స్తంభించిపోగా 2010లో శీతాకాల సమావేశాలు మొత్తం 2జీ కుంభకోణంపై అట్టుడికిపోయాయి. 2012లో బొగ్గు కుంభకోణంపై ఆరు రోజుల పాటు సభలు జరగలేదు. అప్పుడు భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేసేందుకు వెనుకాడలేదు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడం ప్రజాస్వామ్యానికి మంచిది, అదేమంత అప్రజాస్వామికం కాదు అని రాజ్యసభలో ప్రతిపక్ష నేత అరుణ్‌జైట్లీ నాడు వ్యాఖ్యానించారు. పార్లమెంట్ను సరిగ్గా పనిచేసేందుకు అనుమతించకపోవడం కూడా ప్రజాస్వామ్య లక్షణమే అని లోక్‌సభలో ప్రతిపక్ష నేత సుష్మాస్వరాజ్ కూడా వ్యాఖ్యానించారు. 2001లో తెహెల్కా కుంభకోణంపై కూడా కాంగ్రెస్ 17 రోజులు పార్లమెంట్ను. స్తంభింప చేసినప్పుడు కూడా తన్నుతాను సమర్థించుకుంది. ఇప్పుడు కూడా పార్లమెంట్ ప్రతిష్టంభనను ఆయుధంగా వాడుకున్నవారే. నిజానికి రాజ్యాంగ కృషిలో అంబేద్కర్ చేసిన త్యాగం అసమానమైనది. ఒకసారి మనం గుర్తు చేసుకుంటే తరుచుగా రాజ్యాంగ రచనా ప్రణాళిక సంఘం సమావేశాలకు అంబేద్కర్, అతని కార్యదర్శి మాత్రమే హాజరయ్యేవారు. ఇతర సభ్యులు మొత్తం కార్యభారమంతా అంబేద్కర్‌పై వదిలిపెట్టి నిశ్చింతగా వుండేవారు. అంబేద్కర్ ఎంతోదీక్షతో కృషిచేసి అయిదు నెలలలో రాజ్యాంగముసాయిదా ప్రతి తయారుచేశారు. ఎంతో శ్రమకోర్చి ప్రపంచ దేశాల్లో భారతీయులు గౌరవంగా తలెత్తుకొని తిరిగే ఒక మహత్తర హేతువాద, లౌకికవాద, భావజాలంతో రచించిన రాజ్యాంగ పునాదిని, మౌలిక స్వభావాన్ని దెబ్బతీసే కేంద్ర క్యాబినెట్ తీర్మానం నెరవేరడం అసాధ్యమేననిపిస్తోంది. ●

# అగ్రరాజ్యానికి షట్‌డౌన్ గండం గట్టెక్కినట్టే!

## కీలక బిల్లుకు అమెరికా కాంగ్రెస్ ఆమోదం



**వాషింగ్టన్, డిసెంబరు 21:** అగ్రరాజ్యం యుఎస్‌కు షట్‌డౌన్ గండం తప్పినట్లే. డొనాల్డ్ ట్రంప్ డిమాండ్లతో నిలిచిపోయిన కీలక నిధుల బిల్లును ప్రతినిధుల సభ ఆఖరి క్షణంలో ఆమోదించింది. శుక్రవారం అర్ధరాత్రిలోగా ఉన్న గడువుకు కొన్ని గంటల ముందు శుక్రవారం సాయంత్రం (అమెరికా కాలమానం ప్రకారం) స్పీకర్ మైక్ జాన్సన్ ప్రవేశపెట్టిన కొత్త ప్రణాళికకు ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. అయితే, కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తిన డిమాండ్లను ఈ ప్రణాళిక నుంచి తొలగించింది. తర్వాత ఈ బిల్లును సెనేట్‌కు పంపగా అక్కడ కూడా ఆమోదం లభించింది. దీంతో అమెరికాకు షట్ డౌన్ ముప్పు తొలగిపోయినట్లే.

ప్రభుత్వ కార్యకలాపాలు, జీతాలకు సంబంధించి ప్రభుత్వానికి నిధులు సమకూర్చేలా బైడెన్ ప్రభుత్వం బిల్లును తీసుకొచ్చింది. దీన్ని తొలుత ట్రంప్ తిరస్కరించారు. సమాఖ్య ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు సమకూర్చడంతోపాటు, వివిధ ఆర్థిక బాధ్యతలు నిర్వర్తించేందుకు ఈ బిల్లులో రెండేళ్లపాటు రుణాలపై పరిమితిని ఎత్తివేయాలంటూ డిమాండ్ చేశారు. దీంతో ట్రంప్ ప్రతిపాదనను చేరుస్తూ ప్రతినిధుల సభ స్పీకర్ మైక్ జాన్సన్ గురువారం సరికొత్త బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అయితే, దీన్ని ప్రతినిధుల సభ 235-174తో తిరస్కరించింది. ఏకంగా 38 మంది రిపబ్లికన్ సభ్యులే డెమోక్రాట్లతో కలిసి బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం గమనార్హం. మరోవైపు, ఈ పరిణామాలపై శ్వేతసౌధం కూడా కీలక వ్యాఖ్యలు చేసింది. షట్‌డౌన్ వస్తే అధికార మార్పిడికి అంతరాయం కలుగుతుందని హెచ్చరించింది. దీంతో ట్రంప్ కాస్త వెనక్కి తగ్గాల్సి వచ్చింది. అటు రిపబ్లికన్ల నుంచే వ్యతిరేకత రావడంతో ఈ బిల్లులో మళ్లీ మార్పులు చేశారు. ట్రంప్ చేసిన డిమాండ్లను తొలగించి సమాఖ్య కార్యకలాపాలకు నిధులు, విపత్తు సహకారం వంటి అంశాలతో 118పేజీల మరో కొత్త ప్యాకేజీ బిల్లును స్పీకర్ మైక్‌జాన్సన్ శుక్రవారం ప్రవేశపెట్టారు. దీనికి ఎట్టకేలకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. 366-34తో ప్రతినిధులసభ ఆమోదం తెలిపింది. మెజారిటీ రిపబ్లికన్లు కూడా ఈ కొత్త బిల్లుకు అనుకూలంగా ఓటేశారు. అనంతరం దీన్ని సెనేట్‌కు పంపించారు. ప్రస్తుతం సెనేట్‌లో డెమోక్రాట్లే ఆధిక్యంలో ఉన్నారు. దీంతో అక్కడ కూడా 85-11తో ఆమోదం పొందింది. తర్వాత దీన్ని అధ్యక్షుడుజోబైడెన్ వద్దకు పంపించారు. ఆయన సంతకం చేస్తే ఇది చట్టంగా మారు తుంది. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 2018-19 మధ్య దాదాపు 35 రోజులపాటు ప్రభుత్వం మూతపడింది. దేశ చరిత్రలోనే అది సుదీర్ఘమైన షట్‌డౌన్‌గా నిలిచింది.



శనివారం ఒప్పందాలపై సంతకాలు చేస్తున్న ఇస్రో, ఈసాల చైర్మన్లు

# వ్యోమగాముల శిక్షణ, పరిశోధనల కోసం ఈసాతో ఇస్రో ఒప్పందం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 21 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలు, మానవ సహిత యాత్రలో పంపించే వ్యోమగాములకు శిక్షణ తదితర అంశాల్లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఈసా)లు పరస్పరం ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంపై ఇస్రో ఛైర్మన్, అంతరిక్ష పరిశోధన కార్యదర్శి డాక్టర్ ఎస్.సోమనాథ్, ఇఎస్ఐ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జోసఫ్ ఆష్ బాచర్‌లు సంతకాలు చేశారు. ఈ మేరకు శనివారం ఇస్రో ఒక ప్రకటన విడుదల చేసింది. భవిష్యత్‌లో భారతదేశం అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా కూడా ఈ ఒప్పందం ఉపయోగపడనుంది. మానవ మరియు బయో మెడికల్ పరిశోధన ప్రయోగాల అమలులో ఈసా సౌకర్యాల వినియోగంతో సహా వ్యోమగామి శిక్షణ, ప్రయోగాల అభివృద్ధి వంటివి ఇందులో ఉన్నాయి. ఈ పరస్పర ఒప్పందాల మేంకు రెండు ఏజెన్సీలు సహకరించుకుంటాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

ఇటీవల ఈసాకు చెందిన ఉపగ్రహాలను ఇస్రో రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన తర్వాత ఈ రెండు సంస్థల మధ్య బంధం బలపడింది.



# కర్ణాటకలో కారుపై పడిన కంటెయినర్ ట్రక్కు

## ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం

**బెంగళూరు, డిసెంబరు 21:** కంటెయినర్ ట్రక్కు కారుపై జారిపడి ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. కర్ణాటక రాష్ట్రంలోని నీలమంగళ పట్టణ సమీపంలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. మరణించిన ఆరుగురిలో ఇద్దరు చిన్నారులున్నారు. వివరాలిలా ఉన్నాయి. నీలమంగళ పట్టణానికి చెందిన ఓ కుటుంబం గత అక్టోబరులో కొత్త కారును కొనుగోలు చేసింది. శనివారం ఉదయం కారులో జాలీగా తిరిగొద్దామని కుటుంబంలోని నలుగురు బయలుదేరారు. వారి కారు జాతీయ రహదారి నాలుగుపై వెళ్తుండగా బెంగళూరు నుంచి తుమకూరు వెళ్తున్న కంటెయినర్ ట్రక్కు వారికి సమాంతరంగా వచ్చింది. అదే సమయంలో కంటెయినర్ ట్రక్కు ముందు వెళ్తున్న కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన పాల ట్రక్కును ఢీకొట్టింది. ఆ వెంటనే అదుపుతప్పి పక్కనే వెళుతున్న కారు, బైకుపైకి ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో కారులోని నలుగురు, బైకుపై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారని, ప్రస్తుతం మృతదేహాలు నీలమంగళ ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్నాయని బెంగళూరు రూరల్ ఎస్పీ సికె బాబా తెలిపారు. నడిరోడ్డుపై ఘోర ప్రమాదం జరగడంతో జాతీయ రహదారిపై మూడు కిలోమీటర్ల మే ట్రాఫిక్ నిలిచిపో యిందని ఆయన చెప్పారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసే పనిలో ఉన్నారని అన్నారు.

# తైవాన్‌కు అమెరికా భారీగా రక్షణ సాయం

## బైడెన్ ప్రభుత్వ కీలక నిర్ణయం

**వాషింగ్టన్, డిసెంబరు 21:** అమెరికా అధ్యక్షపదవి నుంచి వైదొలగనున్న బైడెన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ద్వీపదేశం తైవాన్‌కు భారీ రక్షణ సాయం అందించాలని బైడెన్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 571.3 మిలియన్ డాలర్ల రక్షణ సాయానికి అమెరికా ఆమోదం తెలిపింది. అంతేకాకుండా 265 మిలియన్ డాలర్ల విలువైన మిలటరీ ఆయుధాలను విక్రయించేందుకు అమెరికా విదేశాంగ శాఖ అంగీకరించింది. చైనా, తైవాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో బైడెన్ తీసుకున్న నిర్ణయం చర్చనీయాంశమైంది. నిజానికి అమెరికా, తైవాన్ మధ్య అధికారిక దౌత్య సంబంధాలు లేవు. కానీ, చైనా నుంచి తైవాన్‌కు ముప్పు పొంచి ఉండటంతో నిబంధనలకు కట్టుబడి ఆ దేశానికి రక్షణ సాయం చేసేందుకు అమెరికా ముందుకొచ్చింది. గత కొన్నాళ్లుగా తైవాన్, చైనా మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తైవాన్ ద్వీపం చుట్టుపక్కల సముద్ర జలాల్లో చైనా దూకుడు పెంచింది. మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో డ్రాగన్ తన బలగాలను తైవాన్ చుట్టుపక్కల మోహరించి తైవాన్ జలసంధిలో సైనిక కార్యకలాపాలను పెంచింది.




తైవాన్ అధ్యక్షుడు లాయ్ చింగ్ తె అమెరికాకు చెందిన హవాయి, గువామ్‌లో పర్యటించడం బీజింగ్‌కు ఆగ్రహం కలిగించింది. ఈ నేపథ్యంలో తైవాన్ చుట్టుపక్కల భారీగా సైనిక మోహరింపులు మొదలుపెట్టింది.

ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తున్న తైవాన్ చైనా సార్వభౌమాధికార వాదనలను తిరస్కరించడం కూడా ఉద్రిక్త పరిస్థితులకు కారణమే. ఈ నేపథ్యంలో తైవాన్‌కు అమెరికా రక్షణ సాయం చేయడం ఆసక్తి రేకిత్తిస్తోంది. తైవాన్ రక్షణ వ్యవస్థను మెరుగు పరిచేందుకు, మిలిటరీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, యుద్ధ సామగ్రి కొనుగోలు కోసం 571.3 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయం చేయా లని విదేశాంగశాఖ కార్యదర్శిని అధ్యక్షుడు బైడెన్ ఆదేశించారు అని వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. భద్రత హామీ ఇచ్చినందుకు అమెరికాకు తైవాన్ కృతజ్ఞతలు తెలిపింది.

# నెలాఖరులో స్పేడెక్స్ ఉపగ్రహాల ప్రయోగం

## అంతరిక్ష స్పేస్ నిర్మాణానికి ఇది ఎంతో ఉపయోగం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 21 ప్రభాతవార్త:** భవిష్యత్‌లో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్న ఇస్రోకు ఉపయోగకారిగా ఉండే డాకింగ్ ఉపగ్రహాలను ఈ నెలాఖరులో శాస్త్రవేత్తలు ప్రయోగిస్తున్నారు. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి మొదటి ప్రయోగ వేదిక ద్వారా పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్‌తో రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చేందుకు శాస్త్రవేత్తలు ప్రయోగిస్తున్నారు. ఈ ఉపగ్రహాలు ఇప్పటికే షార్‌ను చేరుకొని తుది పరీక్షలు జరుపుకుంటున్నాయి. ఇస్రోకు సంబంధించి ఉపగ్రహాలను మోసుకెళ్లే సామర్థ్యం కలిగిన రాకెట్లలో పిఎస్ఎల్‌వి-సి60, 99వ రాకెట్. పిఎస్ఎల్‌వి లోని అనుసంధాన భవనంలో వివిధ దశలను నిర్మాణం జరుపుకొని రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేశారు. శనివారం షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జెండా ఊపి ఈ రాకెట్‌ను ప్రయోగ వేదిక వద్దకు వెళ్లే పనులకు శ్రీకారంచుట్టారు. ఈ రాకెట్ ప్రస్తుతం మెల్లగా కదిలి లాంచ్ ప్యాడ్‌కు చేరుకుంటోంది. ఈ నెలాఖరున ప్రయోగం ఉంటుందని, త్వరలోనే ఖచ్చితమైన సమయం వివరాలు తెలియజేస్తామని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ స్పేడెక్స్ ఉపగ్రహాలు డాకింగ్ టెక్నాలజీని పరీక్షించడానికి ఉపయోగపడతాయని వారు తెలిపారు.



భారత్ ప్రయోగిస్తున్న స్పేడెక్స్ ఉపగ్రహాలు

# బంగ్లా పిల్లలుంటే చెప్పండి

## ఢిల్లీలోని స్కూళ్లకు సర్క్యులర్ పంపిన కార్పొరేషన్ అధికారులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** పాఠశాలల్లో బంగ్లాదేశ్‌కు చెందిన పిల్లలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అక్కడి పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేసింది. వారికి జనన ధృవీకరణ పత్రాలు జారీ కాని విషయం నిర్ధారించుకోవాలని సూచించింది. ఢిల్లీలో నివసిస్తున్న అక్రమ వలసదారులను గుర్తించాలని ఇదివరకే లెఫ్టినెంట్ జనరల్ కార్యాలయం ఆదేశాలు జారి చేసిన విషయం తెలిసిందే. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి సన్నద్ధమవుతున్న తరుణంలో అధికార ఆప్, బిజెపి మధ్య వలసదారుల సమస్య అనే అంశం కీలకం కానుంది. ఢిల్లీలోని వివిధ ప్రాంతాలలో బంగ్లాదేశ్ అక్రమ వలసదారులు చేసిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని అన్ని మున్సిపల్ జోన్‌లను కార్పొరేషన్ ఆదేశించింది. డిసెంబర్ 31 లోగా ఎంసిడి డిప్యూటీ కమిషనర్ ద్వారా యాక్షన్ టేకప్ రిపోర్ట్‌ను సమర్పించాలని కోఇరంది. ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ ఇస్తున్నప్పుడు అక్రమ వలసదారులను గుర్తించడానికి విద్యాశాఖ తగిన చర్యలు తీసుకుంటోంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వారి పిల్లలను గుర్తించేందుకు డ్రైవ్‌లను చేపట్టాలని కోరాము అని డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు. ఈ ఆదేశాలపై ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి సంజయ్‌సింగ్ స్పందిస్తూ అక్రమ వలసదారుల పేరుతో మున్సిపల్ కార్పొరేషన్ పూర్వాంచల్ నుంచి వలస వచ్చిన ప్రజలను అవమానపరుస్తోందని అన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా వారిని రోహింగ్యా, బంగ్లాదేశీ చొరబాటుదారుల జాబితాలో చేర్చారని మండిపడ్డారు. ఈ ఆర్డర్ ద్వారా ఉత్తరప్రదేశ్, బీహార్ నుంచి వలస వచ్చిన పేదలను అగౌరవపరచాలని వారి నివాసాలు, దుకాణాలను కూల్చాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కేజ్రీవాల్ విచారణకు గవర్నర్ అనుమతి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో చాలా రోజుల తరువాత మరోసారి కదలిక వచ్చింది. ఈ కేసులో శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా వున్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ)కు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా అనుమతులు మంజూరు చేశారు, ఈ మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. లిక్కర్ స్కాంలో మనీలాం దరింగ్ అంశంపై కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఈడీ అధికారులు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను కోరుతూ ఈ నెల ఐదవ తేదీన లేఖ రాశారు. మనీలాండరింగ్‌కు సంబంధించి కేసు ల్లో ప్రజాప్రతినిధులను విచారించాలంటే ముందస్తు అనుమతులు తప్పనిసరి. ఈ నేపథ్యం లోనే ఈడీ అధికారులు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా కు లేఖ రాశాకు, కాగా తనను ఈడీ విచారించడాన్ని నిలిపి వేయాలని కోరుతూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టి వేయడం తెలిసిందే. కాగా లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్‌ను ఈ ఏడాది మార్చి 21వ తేదీన ఈడీ అధికారులు అరెస్టు చేయడం విదితమే. కాగా జూన్ 27వ తేదీ నుంచి సిఇబి కస్టడీలో భాగంగా కేజ్రీవాల్ జుడిషియల్ కస్టడీలో భాగంగా తిహర్ జైల్లో నిర్బంధంలో వుండగా సెప్టెంబర్ నెలలో ఆయనకు బెయిల్ వచ్చింది.

### ఢిల్లీ లిక్కర్‌స్కాంలో కీలక పరిణామం




# దళిత విద్యార్థులకు అంబేద్కర్ సమ్మాన్ ఉపకారవేతనం

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తరుణంలో కేజ్రీవాల్‌మరో కొత్త వరం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** దేశ రాజధాని ఢిల్లీఅసెంబ్లీ ఎన్నికలకు రోజులు దగ్గరపడుతున్న కొద్దీ ఆమ్ ఆద్మీపార్టీ దూకుడు పెంచింది. రోజురోజుకూ ప్రత్యేక వరాలను కురిపిస్తోంది ఇప్పటివరకూ పదిలక్షలు ఆటోడ్రైవర్లకు బీమా, కుటుంబంలో కుమార్తెకు విద్య, 60 ఏళ్లు దాటిన అందరికీ వయోజన స్వాస్థ్య సమ్మాన్ పథకం ప్రకటించింది. తాజాగా ఇపుడు దళిత విద్యార్థులకు అంబేద్కర్ సమ్మాన్ ఉపకార వేతనం పథకాన్ని ప్రకటించింది. దళిత విద్యార్థులను చదువులో మరింత ప్రోత్సహించేందుకుగాను ఈపథకాన్ని ప్రవేశపెడుతున్నట్లుకేజ్రీవాల్ ఆధ్వర్యంలోని ఆమ్ ఆద్మీపార్టీప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేగిన తరుణంలోకేజ్రీవాల్ దళిత విద్యార్థులకు ప్రత్యేక పథకం ప్రకటించడం ఓటు బ్యాంకును మరింత పటిష్టంచేస్తుందని నిపుణుల అంచనా. విదేశీ యూనివర్సిటీలకు ఎంపికయిన దళిత విద్యార్థులకు కూడాఆప్ ప్రభుత్వంచేయూతనిస్తుందని ప్రకటించారు. విదేశీ యూనివర్సిటీల్లో ఢిల్లీలోని దళిత విద్యార్థి ఏఒ ఒక్కరూ చదువుకోలేకపోయామన్న ఆందోళన వారికి ఉండకూడదని నిధుల కొరత వారికి ఉండకూడదన్న లక్ష్యంతోఈ పథకం ప్రవేశపెట్టామన్నారు. భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ తాను లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్, పొలిటికల్ సైన్స్ చదువుతుండగా ఆర్థిక ఇబ్బందులవల్లనే వదులుకుని రావాల్సి వచ్చిందని తెలిపారు. అంబేద్కర్ తర్వాత భారత్‌కు వచ్చి నిధులు అందుబాటులోకి తెచ్చుకుని తన ఎల్ఎస్ఈ ఉన్నత విద్యను పూర్తిచేసారని కేజ్రీవాల్ తెలిపారు.

# పాకిస్థాన్‌లో సైనిక స్థావరాలపై దాడి కేసు..

# 25 మంది పౌరులకు సైన్యం జైలుశిక్ష



**ఇస్లామాబాద్, డిసెంబరు 21:** పాకిస్థాన్ మిలిటరీ కోర్టు 25 మంది పౌరులకు జైలు శిక్ష విధించింది. గతేడాది మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌ను అరెస్టు చేయడంతో నిరసనలు చేపట్టిన వీరు సైనిక స్థావరాలపై దాడి చేయడమే అందుకు కారణం. దీంతో తాజాగా పౌరులకు శిక్ష విధించింది. అల్‌ఖాదిర్ ట్రస్టు కేసులో గతేడాది మేలో తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ (పిటిఐ) అధినేత, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ అరెస్టును నిరసిస్తూ ఆయన మద్దతుదారులు నిరసన చేపట్టారు. ఇవి అల్లర్లకు దారి తీశాయి. రావల్పిండిలోని ఆర్మీ ప్రధాన కార్యాలయంతోపాటు ఫైసలాబాద్‌లోని ఐఎస్ఐ భవనం సహా అనేక స్థావరాలపై ఆందోళనకారులు దాడులు చేశారు.

సైనిక స్థావరాలపై దాడి కారణంగా దేశవ్యాప్తంగా వందలాది మంది అనుమానితులను అరెస్టు చేశారు. విచారణ నిమిత్తం 103 మందిని సైనిక అధికారులకు అప్పగించారు. తాజాగా ఈ ఘటనపై మిలిటరీ కోర్టు విచారణ చేపట్టింది. 25 మంది పౌరులను దోషులుగా తేల్చింది. వీరికి రెండు నుంచి పదేళ్ల వరకు జైలు శిక్షను విధించింది. మిగిలిన వారికి కూడా శిక్ష విధిస్తామని, గడువు ప్రక్రియ ముగిసిన తర్వాత ఈ అంశాన్నిపరిశీలిస్తామని న్యాయస్థానం తెలిపింది. కాగా పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇమ్రాన్‌ఖాన్ ప్రస్తుతం అడియాలా జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఐటిఐ పార్టీ మద్దతుదారులు గత నెలలో కూడా ఆందోళనలు చేపట్టారు. దాంతో రాజధాని ఇస్లామాబాద్ రణరంగంగా మారింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది గాయపడ్డారు.

# మోడీ పాలనలో 9 వేల మంది మిలిటెంట్ల లొంగుబాటు

## కేంద్ర మంత్రి అమిత్ షా

**అగర్తలా, డిసెంబరు 21:** ప్రధాని నరేంద్రమోడీ పదేళ్ల పాలనలో దేశంలో ఉగ్రదాడులు తగ్గుముఖం పట్టాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఈ పదేళ్లలో ఈశాన్య భారత్‌లో దాదాపు 9 వేల మంది సాయుధ మిలిటెంట్లు లొంగిపోయారని అన్నారు. అగర్తలలో జరిగిన నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ 72వ ప్లీనరీ సమావేశంలో అమిత్ షా పాల్గొని, ప్రసంగించారు. 20 శాంతి ఒప్పందాల ద్వారా ఈశాన్య భారత్‌లో ప్రధాని శాంతి నెలకొల్పారని రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేశారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈశాన్య భారత్‌లో రైలు అనుసంధానత కోసం రూ.81 వేల కోట్లు, రోడ్ల



నిర్మాణానికి రూ.41 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. అంతేకాకుండా ఈ రాష్ట్రాల్లో సేంద్రియ సాగుపై కేంద్ర ప్రభుత్వంపై దృష్టి సారించిందిదని తెలిపారు. దీనికోసం ఇప్పటికే నేషనల్ ఆర్గానిక్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. సేంద్రీయ ఉత్పత్తుల ప్యాకేజింగ్, మార్కెటింగ్, ఎగుమతి కోసం ఎన్ఓసిఎల్‌తో ఒప్పందాలు కుదుర్చుకోవాలని ఈశాన్య రాష్ట్రాల సిఎంలు అభ్యర్థించారన్నారు. నాలుగు దశాబ్దాలుగా ఇక్కడి పోలీసులు వేర్పాటువాదులతో పోరాడారని ప్రస్తుతం వారి దాడులు తగ్గాయి, ఇకపై ప్రజలకు సత్వర న్యాయం చేసేలా పోలీసు యంత్రాంగం తీరులో మార్పు రావాల్సిన సమయం ఆసన్నమైందని హోం మంత్రి పేర్కొన్నారు.

# ఆప్ కీలకనేతలు బిజెపిలో చేరిక



**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** అసెంబ్లీ ఎన్నికల ముందుఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలకనేతలు బల్బీర్‌సింగ్ సుఖ్‌బీర్‌దలాల్ రాజీనామాచేసి బిజెపిలోచేరారు. ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్రసచ్‌దేవ పార్టీ జనరల్ సెక్రటరీ ఆశీస్ సూద్ కేంద్రమంత్రి హర్షమల్హోత్ర సమక్షంలో ఇద్దరు బిజెపిలో సభ్యత్వం తీసుకున్నారు. బల్బీర్‌సింగ్ ఏకంగా ఆరు పర్యాయాలు ఢిల్లీ సిక్ గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడిగా పనిచేసారు. బిజెపి ప్రభుత్వం తన సూచనను పరిగణనలోనికి తీసుకోవడం లేదని ఢిల్లీ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే స్కూళ్లలో పంజాబీ టీచర్లను నియమించడంలేదని ఆయన ఆరోపించారు. ఢిల్లీ సర్కారు ఏ పని సరిగ్గా చేయడంలేదని సుఖ్‌బీర్ దలాల్ విమర్శించారు. వచ్చే ఫిబ్రవరిలోనే ఎన్నికలు జరుగుతుండటంతో రాజకీయ పార్టీల్లో వలసలు జోరందుకున్నాయి. ఆమ్ ఆద్మీపార్టీ ఇప్పటికే అన్ని స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. బిజెపి కూడా త్వరలో తమ జాబితాను వెల్లడించే అవకాశం ఉంది. ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీనుంచి, ముఖ్యమంత్రి అతిశి కల్కాజీ నుంచి మంత్రులు సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాస్ నుంచి గోపాల్‌రాయ్ బాబర్‌పూర్ నుంచి బరిలోకి దిగుతున్నారు.

# నేనేమీ అత్యాచారం చేయలేదు..నన్ను ఇరికించారు

## కోర్టులో జడ్జిముందు ప్రధాన నిందితుడి వాంగ్మూలం



**కోల్‌కత్తా, డిసెంబరు 21:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యవిద్యార్థిని హత్యాచారానికి సంబంధించినకేసులో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్ తాను ఆమెపై అత్యాచారం చేయలేదని పోలీసులకు పదేపదే చెపుతూ వచ్చాడు. 33 ఏళ్ల ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్ ఒక్కడే ఈ కేసులో నిందితుడు. న్యాయస్థానంలో హాజరయిన ఈ నిందితుడు జడ్జిముందు తానేమీ ఆమెను అత్యాచారం చేయలేదని చెప్పుకొచ్చాడని ఆతడి తరపు న్యాయవాది సౌరవ్ బంధోపాధ్యాయ్ వెల్లడించారు. నేనేమీ చేయలేదు జడ్జిగారు, తనను ఈకేసులో ఇరికించారని సంజయ్‌రాయ్ కోర్టుకు తెలిపాడని ఆయన లాయర్ తెలిపారు. సివిక్ వలంటీరుగా ఆసుపత్రిలో పనిచేస్తున్న సంజయ్‌రాయ్ హత్యాచారం జరిగిన మరుసటిరోజే పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. నేరం రుజువయితే ఆతనికి మరణశిక్ష కూడా పడే అవకాశం ఉంది. గతనవంబరు 11వ తేదీనుంచి కోర్టు విచారణ ప్రారంభించింది. సుమారు 50 మంది సాక్షుల నుంచి వాంగ్మూలాలు సేకరించింది. కాగా సంజయ్‌రాయ్‌ను కూడా విచారణచేసింది. న్యాయమూర్తి అనిర్బన్‌దాస్ సంజయ్‌రాయ్‌పై వందకుపైగా ప్రశ్నలు వేసారు. ఆరుగంటలపాటు జరిగిన ఇన్‌కెమేరా విచారణ సాయంత్రం పొద్దు పోయేంతవరకూ జరిగిందని బందోపాధ్యాయ్ చెప్పారు. గతంలో జైలుకు తరలిస్తున్న సందర్భంలో జైలు వాన్ నుంచే తానేమీ నేరం చేయలేదని, తాను అమాయకుడినని, తనను ఈకేసులో ఇరికించారని పెద్దగా అరుస్తూ వెళ్లాడు. అప్పటినుంచి కస్టడీలో ఉన్న సంజయ్ రాయ్ కోర్టుకు పూర్తిబందోబస్తుమధ్య తీసుకువస్తున్నారు. విచారణ తదుపరి తేదీని జనవరి రెండవ తేదీ అని ప్రకటించి జడ్జి వాయిదా వేసారు.

# అంబేద్కర్‌పై వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించుకోవాలి

## లేనిపక్షంలో 24నుంచి దేశవ్యాప్త బిఎస్పీ నిరసనలు: మాయావతి

**లక్నోడిసెంబరు 21:** రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షాచేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని బిఎస్పీ అధినేత్రి మాయావతి డిమాండ్ చేసారు. అలా చెప్పనిపక్షంలో బిఎస్పీ దేశవ్యాప్త నిరసనలు చేపడుతుందని, ఈనెల 24వ తేదీనుంచే నిరసనలు చేపడతామని మాయావతి హెచ్చరించారు. బాబాసాహెబ్ డాక్టర్ బీమ్‌రావ్ అంబేడ్కర్‌దళితుల ఆత్మగౌరవం,సామాజిక సంక్షేమం కోసం రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు పొందుపరిచారని వారి హక్కులు అణిచివేత ఎంతకాలం కొనసాగకూడదనే ఆకాంక్షించారని ఆమె పేర్కొన్నారు. దళితులతోపాటు ఇతర అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం నిరంతరం తపించిన వ్యక్తి అంబేడ్కర్ అని ఆమె కొని యాడారు. అలాంటి రాజ్యాంగ నిర్మాతను అమిత్‌షా అవమానించడం ఆ వర్గాల ఆత్మ గౌరవం దెబ్బతీయడమేనని అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలకు కేవలం దళితు లేకాకుండా అన్నివర్గాలప్రజలు ఆగ్రహంతో ఉన్నారని పార్లమెంటులో ఆయన చేసిన వ్యాఖ్యలు అందరినీ బాధించాయని ఆమె అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసం హరించుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్త నిరసనలు చేపడతామని అన్నారు.



# నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా కోట వీరబాబు



**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా సీనియర్ తెలుగుదేశం నేత,న్యాయవాది కోట వీరబాబును ఎన్నికయ్యారు.విద్యార్థి దశ నుంచి చురుగ్గా రాజకీయాల్లో పాల్గొంటున్న కోట వీరబాబు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన దగ్గర నుంచి పార్టీలో క్రియాశీలకంగా నిర్వహించారు.పలు పదవులు,వివిధ నియోజక వర్గాల పరిశీలకులుగా వ్యవహరించారు.ప్రాజెక్టు చైర్మన్‌గా ఎన్నికైన కోట వీరబాబు ఈ రోజు విజయవాడ లోని జలవనరుల శాఖ రైతు శిక్షణ కేంద్రం లో ప్రత్యేక కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా తన ఎన్నిక ఎకగ్రీవం గా జరిగేందుకు సహకరించిన తెలుగుదేశం రాష్ట్ర పార్టీ నాయకులకు, కూటమి నాయకులకు, రాష్ట్ర మంత్రులకు, ఎంపీలకు,ఎన్డీఏ భాగస్వామ్యపక్ష నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని శాసనసభ్యులకు, జిల్లా పార్టీ నాయకులకు రైతు సంఘాల ప్రతినిధులకు, డిసి చైర్మన్ లకు నాకు అన్ని విధాలుగా సహయ సహకారాలు అందించిన పార్టీ శ్రేణులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.నాగార్జున సాగర్ ప్రాజెక్టు చైర్మన్ గా ఎకగ్రీవం గా ఎన్నిక కావడానికి సహకరించిన కూటమి నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు ి, యువనేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి కోణిదెన పవన్ కుమార్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గబాటి పురంధరేశ్వరి గారికి రాష్ట్ర మంత్రులు కోల్లు రవీంద్ర గారికి, కోలుసు పార్థసారథి గారికి ఇన్ చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారికి ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయిడు యంపి లు కేశినేని శివనాథ్ , బాలశౌరి గారికి, పుట్టా మహేష్ యాదవ్ జిల్లాలోని ఎమ్మెల్యేలు శ్రీరాం తాతయ్య గారికి,తంగిరాల సౌమ్య , వసంత వెంకట కృష్ణ ప్రసాదు కోలికపూడి శ్రీనివాసరావు ి,యార్లగడ్డ వెంకట్రావు చింతమనేని ప్రభాకర్ గారికి జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టం రఘురాం ఆర్టీసీచైర్మన్ కోనకళ్ళ నారాయణ , ఓడేటి బుజ్జి గారికి జిల్లా తెలుగురైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు గారికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసారు.సాగర్ కాల్వలకు మరమ్మత్తులు,టైల్యాండ్ వరకు నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## బయోమెట్రిక్ ద్వారా జీతాలివ్వడాన్ని ఖండిస్తున్నాం:

### గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం

**విజయవాడ, డిసెంబర్ 21, ప్రభాత'వార్త' :** గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ ఈనెల 19 న గ్రామ వార్డు సచివాలయంలో పనిచేసే ఉద్యోగులందరికి బయోమెట్రిక్ ఆధారంగా జీతాలివ్వాలని అన్ని జిల్లాకలెక్టర్లకు ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఖండన వ్యక్తం చేసింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రెవెన్యూ డిపార్ట్మెంట్లో కీలకంగా టైంతో సంబంధం లేకుండా రాత్రులు, పగలని చూడకుండా, విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో కూడా ఏ టైంలో పిలిచినా పనిచేసే మాగ్రామ రెవెన్యూ అధికారులను కూడా సచివాలయ వ్యవస్థలో భాగంగా చూపిస్తూ గతంలో 2021లో ఇచ్చిన మెమోలో మార్పులు చేస్తూ గ్రేడ్ 1 విఆర్వోలను కూడా ఇపుడు సచివాలయంలో బయోమెట్రిక్ వేస్తేనే జీతాలిస్తామని ఎలా మెమో ఇస్తారని ప్రశ్నించారు. గతంలో ఏపి ఎఫ్ఆర్ఎస్ అని యాప్ ఇచ్చి అందరినీ ఎఫ్ఆర్ఎస్‌లో ఫేస్ అటెండెన్స్ వేయమని తహసీల్దార్లు చెప్పడంతో అప్పటినుండి విఆర్వోలు ఏపిఎఫ్ఆర్ఎస్‌లో వేస్తున్నారన్నారు. తీవ్రమైన పనిఒత్తిడితో వుండే తమకు బయోమెట్రిక్ ద్వారా జీతాలు ఇస్తామనడంపై రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఎక్కడైనా బయోమెట్రిక్ వేసుకునేలా అవకాశం కల్పించాలన్నారు.

#### బతుకు జీవనం కోసం కువైట్‌కు వెళితే..

## సేట్ కొడుతున్నారు బాధితురాలి రోదన

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త** ఇల్లుగడవక,కుటుంబాన్ని పోషించుకోలేక బతుకు జీవనం కోసం అరబ్‌దేశాలకు వెళ్ళితే అక్కడ షెట్‌ల వేధింపులు ఏజెంట్ సాధింపులు,కనీసం అన్నం పెట్టక పోగా ఇష్టం వచ్చినట్లు కొడుతున్నారని ఓ బాధితురాలు తన ఆవేదనను స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డికి మొరబెట్టుకుంది. ఆమె పంపిన వీడియో చూపరులను కన్నిరు పెట్టించింది. వివరాలు ఇలా ఉన్నాయి. బతుకు జీవనం కోసం కడప,చిత్తూరు,తిరుపతి జిల్లాల్లోంచి అరబ్ దేశాల్లోని కువైట్‌కు మహిళలు వెళుతున్నారు. ఇక్కడ నుంచి ఓ ఏజెంట్, కువైట్‌లో మరో ఏజెంట్‌లు ఉంటున్నారు. వారి పర్యవేక్షణలో భారత దేశం నుంచి మహిళలు ఇళ్ళలో పనులు చేయటానికి వెళుతున్నారు. అయితే అక్కడకు వెళ్ళిన తరువాత పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉంది. శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్ నుంచి ఓ మహిళ మునిలక్ష్మీ కువైట్‌కు వెళ్ళారు. ఆమెను పీలేరుకు చెందిన శ్రీనివాసులు సొమ్ములు తీసుకొని కువైట్‌లోని కుమార్ అనే ఏజెంట్ వద్దకు పంపారు. ఆయన ఓ షెట్ వద్ద పనికి ఏర్పాటు చేసారు. ఆమె అక్కడకు వెళ్ళిన తరువాత భాష రాక షెట్‌లు చెప్పె భాష అర్థం కాక తిప్పలు పడుతున్నట్లు సమాచారం. పనులు చేస్తూ ఉన్నా షెట్‌లు కొడుతున్నారని కనీసం పని చేస్తే తినటానికి తిండికూడా పెట్టడం లేదని రోదిస్తూ వివరించింది. ఇక తాను ఇక్కడ పని చేయలేనని ఏజెంట్ కుమార్‌కు చెబితే అతను రూ.2.3లక్షలు తిరిగి ఇవ్వమని శాసిస్తున్నాడని మునిలక్ష్మీ తన బాధలను రికార్డు చేసి పంపింది. ఈ వీడియో కూడా సహాచర ఉద్యోగి వద్ద ఫోన్ ద్వారా పంపారు.తాను పని చేయటానికి వెళితే కువైట్‌లోని ఏజెంట్ కుమార్ రెండు ఇళ్ళలో పని చేయమంటూ శాసిస్తున్నారని తన ఆవేదనను రికార్డు చేసింది. శాసనసభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి తన బాధలను వేధింపులను గుర్తించి తనను తిరిగి ఇండియాకు రప్పించాలని తనను మోసం చేసిన ఏజెంట్లు గురించి చర్యలు తీసుకోవాలని మునిలక్ష్మీ ఏడుస్తూ వీడియో పంపింది. ఈ వీడియోను ఆమె కుమార్తె శాసనసభ్యునికి వివరించింది. దాంతో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తనకున్న అనుభవంతో స్పందించారు. మునిలక్ష్మీ కుటుంబానికి భరోసా ఇస్తూ మీ అమ్మకు ఏమి కాదని సురక్షితంగా శ్రీకాళహస్తికి రప్పిస్తామంటూ ఓదార్చారు.మరి ఏం జరుగుతుందో వేచి చూడాలి. ఇండియా నుంచి వెళ్ళిన మహిళల బాధలు ఇలాగే ఉన్నాయంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## పెన్షన్ ఎవరో పెట్టే భిక్ష కాదు కార్మికుడి హక్కు

### ఎఐఆర్ఆర్ఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.వి.సుంకప్ప

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 21, ప్రభాత వార్త:** పెన్షన్ ఎవరో పెట్టే భిక్ష కాదు, అది కార్మికుడి హక్కు అని " అఖిల భారత రిటైర్డ్ రైల్వే సమాఖ్య జాతీయ ప్రెసిడెంట్, గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి డాక్టర్. వి.సుంకప్ప ఉద్ఘాటించారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో గొప్ప బహిరంగసభ జరిగింది. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో సి ఎం ఎస్ డాక్టర్. వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ డి పి ఓ క్యాప్రియల్ అరోరా, సీనియర్ డి ఎఫ్ ఎం పగడాల వి రామిరెడ్డి, డాక్టర్. మధుకుమార్ ప్రభుతులు మాట్లాడుతూ రైల్వే పెన్షనర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పెన్షనర్స్ డే ను నేపథ్యంలో డివిజనల్ రైల్వే ఆసుపత్రి యాజమాన్యం పెన్షనర్లకు, అర్హులైన వారి కుటుంబ సభ్యులకు మెడికల్/హెల్త్ చెకప్ క్యాంపును ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..ఉమ్మీద్ కార్డుల జారీలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని, కమ్యూటేషన్ మొత్తాన్ని 15 ఏండ్లకు బదులు 12 సంవత్సరాలకే చెల్లించాలని కోరారు. అలాగే అదనపు పెన్షన్ ను 65 సంవత్సరాలకు 5 శాతం, 70 ఏండ్లకు 10 శాతం, 75 ఏండ్లకు 15 శాతం చొప్పున మంజూరు చేయాలని కోరారు. ఫిక్స్ డ్ మెడికల్ అలవెన్సును వెయ్యి రూపాయల నుంచి మూడు వేల రూపాయలకు పెంచాలని, గౌరవ న్యాయస్థానం తీర్పు, రైల్వే బోర్డు ఆదేశాల మేరకు జూన్ 30న పదవి విరమణ చేసిన వారికి ఒక నోషనల్ ఇంక్రిమెంట్ ను మంజూరు చేయాలని,కోవిడ్19 నేపంతో 01 012020 నుంచి 30062021 వరకు స్తంభింప జేసిన 11 శాతం డి ఆర్ ను వెంటనే చెల్లించాలని వారు కోరారు. సమావేశంలో పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రామ్మూర్తి, భాస్కర్, డాక్టర్.వీరన్న, సత్యవిజయరాజ్, ఆంజనేయులు, చింతలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల రెవెన్యూ లీలలు

### - దుకాణాదారుల గగ్గోలు



**తిరుమల,డిసెంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కొండపై అనధికార తట్టలు,పట్టలు వ్యాపారాలు తొలగించాలని ప్రాదేయపడితే ఏకంగా టిటిడి రెవెన్యూలో ఓ ఉద్యోగి తనదైన శైలిలో లైసెన్స్ కలిగిన దుకాణాదారులను బెదిరించడం ఇప్పుడు తిరుమలలో సంచలనంగా మారింది. ఆ ఉద్యోగిని అక్రమాలు,ఆగడాలపై పలువురు దుకాణాదారులు స్వయంగా టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడుకు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి ఫిర్యాదు చేశారు. స్వయంగా ఆ ఇద్దరు ప్రముఖులు ఆ ఉద్యోగిని పిలిపించుకుని గత ఐదేళ్ళ నిర్వాకంపై మండిపడ్డారు. అయితే ఆ ఉద్యోగి ఏకంగా లైసెన్స్ కలిగిన దుకాణాదారులు పై ఆక్రమణల పేరుతో నోటీసులు ఇవ్వడం ఇప్పుడు మరింత రగడకు కారణంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టిటిడి బోర్డు నియామకమైన ఇప్పుడు తిరుమలలో అనధికార హాకర్లు, తట్టలు ఉండరాదని హెచ్చరించారు. అదేస్పీడుతో ఆక్రమణలను తొలగిస్తూ అనధికారులను పంపేస్తున్నారు. తీవ్రస్థాయిలో అనధికార వ్యాపారులను బెదిరించాల్సిన రెవెన్యూలో కొందరు లైసెన్స్ కలిగిన దుకాణాదారులపై చర్యలు తీసుకోవడానికి నోటీసులు పేరుతో బెదిరించడంపై భగ్గుమంటున్నారు. 24వతేదీ మంగళవారం తిరుమలలో జరిగే బోర్డు సమావేశంలో ఈ విషయంపై చర్చించి ఆ ఉద్యోగిపై చర్యలు తీసుకునే సూచనలు లేకపోలేదు. ఈ వివాదం ఎక్కడకు దారితీస్తుందో చూడాల్సిందే.

## రాష్ట్రంలో సాహసోపేత క్రీడా కార్యకలాపాలను నిర్వహిస్తాం

### - స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు



శాప్ చైర్మన్ రవినాయుడిని సత్కరిస్తున్న కొరియన్ కల్చరల్ సెంటర్, ఇండియా తైక్వాండో సభ్యులు

**విజయవాడ, డిసెం బరు21,ప్రభాత వార్తప్రతినిధి:** క్రీడారంగానికి పెద్దపీట వేస్తున్న ఆంధ్రప్రదేశ్‌లో సాహసోపేత క్రీడా కార్యకలాపాలను నిర్వహించాలని, సాహస క్రీడా నైపుణ్యాల శిక్షణా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్షించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆర్మీ అడ్వెంచర్ వింగ్ డైరెక్టర్ కల్నల్ పీఎస్ చౌహాన్‌ను, ఆయన బృందాన్ని శాప్ చైర్మన్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో అడ్వెంచర్ స్పోర్ట్స్ యాక్టివిటీస్‌కు సంబంధించిన అంశాలపై కల్నల్ బృందంతో ఆయన సమీక్షించారు. అడ్వెంచర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు కావాల్సిన సౌకర్యాలను కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తుందని విన్నవించారు. దీనిపై కల్నల్ చౌహాన్ కూడా సానుకూలంగా స్పందించారని రవినాయుడు తెలియజేశారు. తైక్వాండోను విస్తృతం చేస్తాం.. ఢిల్లీలో కొరియన్ కల్చరల్ సెంటర్ మరియు ఇండియా తైక్వాండో సంయుక్తంగా నిర్వహించిన ఆల్ ఇండియా తైక్వాండో లీడర్స్ సెమినార్‌లో శాప్ చైర్మన్ రవినాయుడు శనివారం పాల్గొన్నారు. ప్రోగ్రామ్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు సెమినార్‌లో ఆయన క్రీడలను ఉద్దేశిస్తూ ఏపీలో అమలు చేస్తున్న నూతన స్పోర్ట్స్ పాలసీల గురించి వివరించారు. అనంతరం ఏపీలోనూ తైక్వాండోను విస్తృతం చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొరియన్ కల్చరల్ సెంటర్, ఇండియా తైక్వాండో సభ్యులు రవినాయుడు గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ సేవింగ్ స్పోర్ట్స్ కమిషన్ చైర్మన్ ప్రదీప్‌నాయుడు, తదితరులున్నారు.

## క్రీడలకు తెనాలిలో సువిశాల క్రీడా మైదానంపర్పాటు: మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, డిసెంబర్ 21, ప్రభాత'వార్త' :** క్రీడలను ప్రోత్సహిస్తూ తెనాలిలో సువిశాల క్రీడా మైదానం ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. రాబోయే సంక్రాంతిలోపు పలు అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెనాలి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. తెనాలి, గుంటూరు, విజయవాడ ప్రధాన రహదారులు విస్తరణ, మెరుగైన విద్య సదుపాయాలు, రక్షిత మంచినీటి పథకం ద్వారా నీటి సరఫరా, తెనాలి కళాకారుల సంస్కృతి తదితర అంశాలను ప్రాథమికంగా తీసుకుని తెనాలి పట్టణాన్ని అభివృద్ధి నిర్మాణంలో నడిపిస్తామన్నారు. తెనాలి పరిధిలో రోడ్ల విస్తరణతో పాటు నిఘా కెమేరాలు ఏర్పాటుకు పరిశీలన చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి రు.25 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇందులో భాగంగా తెనాలి కొల్లిపర సిసిరోడ్లు అభివృద్ది చేస్తామన్నారు. 1.76 ఎకరాల సువిశాల మున్సిపల్ భూమిని సేకరించి రు.3కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తామన్నారు. అందులో వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టులు, స్విమ్మింగ్‌పూల్ ఏర్పాటు చేస్తామన్నారు. రు.20లక్షలతో చినరావూరు పార్క్‌ను మరమత్తులు చేపట్టి డిసెంబర్ 30 నాటికి సుందరీకరణ చేస్తామన్నారు.

# వైఎస్సార్సీ అధినేత జగన్ జన్మదిన కార్యక్రమాలు



జగన్ జన్మదిన కార్యక్రమాల్లో కేక్ కోస్తున్న వైకాంగ్రెస్‌పార్టీ నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి తదితరులు

### కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించిన సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణులు రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాయి,రక్తదాన శిబిరాలు,అన్నదానాలు చేసారు.ఇకవిజయవాడ శివారు తాడేపల్లిలోని వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానుల సంబరాలతో పార్టీ కార్యాలయం కోలాహలంగా మారింది. పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, రుహుల్లా, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ నేతలు పుత్తా ప్రతాప్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, హర్ష వర్ధన్ రెడ్డి, అంకంరెడ్డి నారాయణమూర్తి, కాకుమాను రాజశేఖర్, కొమ్మూరి కనకారావు, చిల్లపల్లి మోహన్ రావు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మితో పాటు పలువురు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా వైయస్ జగన్ కు భగవంతుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ సర్వమత ప్రార్థనలు జరిగాయి. అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అలాగే పార్టీ కార్యాలయం ప్రాంగణంలో గుంటూరు రెడ్ క్రాస్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వైయస్ జగన్ పుట్టినరోజున స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన అభిమానులను ఆయన అభినందించారు.

ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ. ప్రపంచంలో వైయస్ జగన్ గారిని అభిమానించే తెలుగువారికి నేడు పండగ రోజు. రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని తీసుకువచ్చిన ధీశాలి, గొప్ప విజనరీ వైయస్ జగన్ జన్మదినం మన అందరికీ నిజమైన పర్వదినం. ప్రతి ఇంటిలోనూ కుటుంబసభ్యుడుగా ప్రజల ప్రేమాభిమానాలను సొంతం చేసుకున్న ప్రజానాయకుడు వైయస్ జగన్. కోట్లాది మంది అభిమానుల గుండె చప్పుడు, ఆత్మస్థైర్యం వైయస్ జగన్. అన్నారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీగా రూపం దిద్దుకోవడానికి ముందు నుంచి విలువలు, నిబద్ధతతో కూడిన నాయకుడుగా ఆయన తన ప్రస్థానం మొదలుపెట్టారు. కేవలం పదేళ్ళలో ఒక విజనరీగా, తాను ఏం అనుకుంటున్నాడో దానిని కార్యరూపంలోకి తీసుకురాగలిగిన ప్రజాప్రతి నిధిగా, మంచి పరిపాలకుడు, జనరం జకుడుగా ఎదిగారు. వైయస్ జగన్ గారు తన ఆదర్శపాలనను దేశం అంతా గొప్పగా చెప్పుకునే స్థాయికి తీసుకువెళ్లారు.

మాటకు కట్టుబడే నాయకుడుగా జనం ఆయనను మెచ్చారు. అందుకే అధికారంను కట్టబెట్టారు.

రాజకీయాల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే విలువలకు వైయస్ జగన్ నిలువెత్తు నిదర్శనం. ఆయన నిలబెట్టుకోలేని హామీలు ఇవ్వడానికి ఏనాడు అంగీకరించలేదు. ప్రతిసారీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పులను సగౌరవంగా స్వీకరించారు. గెలుపు ఓటములు కాదన్నారు.

## రాష్ట్రాన్ని గాడిన పెట్టే సామర్థ్యం సిఎం చంద్రబాబుకే ఉంది

### - ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి



**కుప్పం, డిసెంబర్ 21 ప్రభాతవార్త** ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో ఛిన్నాభిన్న మైన రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టే సామర్థ్యం సిఎం చంద్రబాబు నాయుడుకు మాత్రమే ఉందని సిఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా శనివారం నారా భువనేశ్వరి రామకుప్పం మండలం మొద్దులవంక, గాంధీనగరం, శాంతిపురం మండలం మొరసనపల్లి, శాంతిపురంలో పర్యటించారు. ఈసందర్భంగా గ్రామస్తులు, మహిళలతో ఏర్పాటుచేసిన ముఖాముఖి కార్యక్రమాల్లో ఆమె ప్రసంగించారు. సిఎం చంద్రబాబు 2047 విజన్‌తో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. సిఎం చంద్రబాబునాయుడుపై నమ్మకంతో ప్రజలు రాష్ట్రాన్ని ఆయన చేతుల్లో పెట్టారని ఆ నమ్మకాన్ని చంద్రబాబు నిలబెట్టుకుంటారని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల గురించే ఆలోచించే సిఎం చంద్రబాబు రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతారన్నారు. మహిళలు రూపాయి కోసం బాధపడుతున్నారని అలాంటి మహిళలు ఆర్థికంగా పైకి రావాలని భావించి సిఎం చంద్రబాబు ముప్పై ఏళ్ల క్రితం డ్వాక్రా సంఘాలకు శ్రీకారం చుట్టారన్నారు. నేడు స్త్రీలు లక్షలాది రూపాయల లావాదేవీలు బ్యాంకుల్లో జరుపుతున్నారని అది డ్వాక్రా సంఘాలతోనే సాధ్యపడిందన్నారు. మహిళలు కుటుంబానికి ఎంతో ముఖ్యమన్నారు. అలాంటి మహిళలు సంతోషంగా ఉంటేనే కుటుంబాలు బాగుంటాయన్నారు. సిఎం చంద్రబాబు మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం పలు పథకాలు తెచ్చారని ఇంకా కొత్త పథకాలు తీసుకువస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో గంజాయి రక్కసిపై ఉక్కుపాదం మోపేందుకు సిఎం చంద్రబాబు కఠిన చర్యలు తీసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు తగ్గాయని పేర్కొన్నారు. కుప్పాన్ని సిఎం చంద్రబాబునాయుడు రోల్‌మోడల్ నియోజకవర్గంగా చేస్తారన్నారు. ఈసందర్భంగా మహిళలు, ప్రజలు వివిధ సమస్యలపై నారా

## మంత్రుల పేషీల్లో సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌లు, అసిస్టెంట్ పోస్టులు

**విజయవాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రుల పేషీల్లో తాత్కాలిక ప్రాతిపదికన సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌లు సోషల్ మీడియా అసిస్టెంట్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రతి మంత్రి పేషీలో ఒక సోషల్‌మీడియా ఎగ్జిక్యూటివ్ ఒక సోషల్ మీడియా అసిస్టెంట్ చొప్పున నియమించనున్నట్లు పేర్కొంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేస్తూ సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌లకు బీఈ/బీటెక్ సోషల్ మీడియా అసిస్టెంట్లకు ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగి ఉండాలి. ఆయా శాఖల పనితీరుపై అవగాహన ఉండాలి. ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఎండీ చైర్మన్‌గా, సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారులు, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌లు సభ్యులుగా ఉన్న కమిటీ అర్హుల్ని ఎంపిక చేస్తుంది. ఎంపికైన అభ్యర్థులకు రెండు నెలల పాటు శిక్షన ఉంటుంది. శిక్షన పూర్తయ్యాక అభ్యర్థి పనితీరును మదింపు చేస్తారు. ఏడాది కాలపరిమితిలో పొరుగు సేవల ప్రాతిపదికన వీరిని ఉద్యోగాల్లో నియమిస్తారు. సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్‌లకు నెలకు రూ.50 వేలు, సోషల్ మీడియా అసిస్టెంట్లకు నెలకు రూ.30 వేల వేతనం చెల్లిస్తారు.

## బిసిలు రాజ్యాధికారానికి కరుణానిధిని ఆదర్శంగా తీసుకోవాలి: పుస్తకావిష్కరణ సభలో వక్తలు

**విజయవాడ,డిసెంబరు 21,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీల హక్కుల కోసం ఉద్యమాలు చేసే ఉద్యమ నాయకులు తమిళనాడు పూర్వపు ముఖ్యమంత్రి కరుణానిధిని ఆదర్శంగా తీసుకోవాలని బీసీ ప్రముఖులు పిలుపునిచ్చారు . సీనియర్ పాత్రికేయులు రచయిత అన్నవరపు బ్రహ్మయ్య రచించిన "ద్రవిడ సూరీడు" (కరుణానిధి రాజకీయ జీవిత చరిత్ర)పుస్త కాన్ని డిసెంబర్ 21వ తేదీ భవానిపురం పున్నమి హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో సీనియర్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, తెలంగాణ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి. చిరంజీవులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చిరంజీవులు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో బీసీ నేతలు కరుణానిధిని ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారం వైపు పయనించాలని కోరారు. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎం రవీంద్రనాథ్ బాబు సభకు అధ్యక్షత వహించిన ఈ సభలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి బిఎస్పి నాయకులు డాక్టర్ జె పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రాజకీయ అధికారులు రెడ్లు , కమ్మ ,కాపు .వెలమ సామాజిక వర్గం వారు బీసీలను తమ అనుచరులుగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు . ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకర్ రావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు బీసీలకు పూర్తిస్థాయిలో అందాలంటే బీసీ కుల గణన జరగాల్సిందేనని అన్నారు . బీసీల రిజర్వేషన్ విషయంలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి దేశం మొత్తానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు . బీసీ నాయకులు కోలనుకొండ శివాజీ , విద్యావేత్త, జాతీయ బిసి సంఘ అధ్యక్షులు ఎన్ వి రావు, బీసీ టైం పత్రిక సంపాదకులు సూర్యా రావులు మాట్లాడుతూ బీసీ నేతలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సగటు తలసరి ఆదాయం రికార్డ్ స్థాయిలో ఉన్నదని తెలిపారు , అందుకు బీసీ నేతల సామర్థ్యమే కారణమన్నారు . రచయిత డాక్టర్ ఎం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా కరుణానిధి చేసిన అభివృద్ధి అనేక రాష్ట్రాలలో ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. పుస్తకాన్ని సీనియర్ పాత్రికేయులు సిహెచ్ వివి సత్యనారాయణ సమీక్షించారు. పుస్తక రచయిత అన్నవరపు బ్రహ్మయ్య మాట్లాడుతూ బీసీ హక్కుల కోసం పోరాడే వారు కరుణానిధి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఇంకా ఈ సభలో మల్కాపురం కనకారావు , బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి తదితరులు ప్రసంగించారు,నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమికొండ సాంబశివరావు(కలిమిశ్రీ) రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం నాయకుడు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా మధుమూర్తి

**విజయవాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తి నియమితులయ్యారు. విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ నిట్ బోర్డ్ ఆఫ్‌గవర్నర్స్ సభ్యుడిగాప్రొ.మదుమూర్తి .

## పాదయాత్రగా దుర్గమ్మ ఆలయానికి భవానీలు

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 21, ప్రభాత'వార్త' :** జై దుర్గా, జయ జయ దుర్గా, భవానీ మాతాకీ జై అంటూ భవానీ మాల ధారులు ఇంద్రకీలాద్రికి తరలివస్తున్నారు. మాల విరమణలకోసం అశేషంగా తరలివస్తున్న భవానీలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ కెఎస్ రామారావు, డిపూ ్యటి ఇఓ ఇతర ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. శనివారం దుర్గమ్మవారి ఆలయంలో హోమగుండాల్లో అగ్నిప్రతిష్టాపనతో ప్రారంభమైన భవానీ మాలధారుల దీక్షవిరమణ కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. ఇఓ కెఎస్ రామారావు ఆలయ ప్రాంగణమంతా కలియ తిరుగుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. భవానీ మాలధారులు దుర్గమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఇరుముడి పాయింట్ల వద్ద ఇరుముడులను గురుస్వాములకు సమర్పించారు.

## విశాఖ రైల్లో బాలికల అక్రమ రవాణా?

**విశాఖపట్నం, డిసెంబర్ 21:** విశాఖపట్నం రైల్వే స్టేషన్లో ఏం జరుగుతుందో బాలికల అక్రమ తరలింపు కలకలం రేపింది. శనివారం రైల్వే స్టేషన్లో విధి నిర్వహణలో ఉన్న పోలీసులు వీరిని గుర్తించారు. విశాఖ రైల్వే స్టేషన్ మీదుగా గత కొద్ది నెలలుగా అనేకమంది బాలికలను ఇతర రాష్ట్రాలకు తరలించినట్లు పోలీసులు తెలుసుకున్నారు. తాజాగా 11 మంది బాలికలను తరలిస్తున్న రవికుమార్ బి సాయి ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారితో ఉన్న బాలికలను కూడా విచారించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ వ్యవహారంపై పోలీస్ కమిషనర్ దృష్టి సాధించి నిజ నిజాలను నిర్ధారించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. దీంతో రంగంలో దిగిన పోలీసులు బాలికలు ఆధార్ కార్డులు మార్ఫింగ్ చేసి నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి వారిని అక్రమ రవాణా చేస్తున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. వీరంతా ఒడిస్సా రాష్ట్రంలో గల నవరంగపూర్ కు చెందిన బాలికలు గా గుర్తించారు.

ఒడిస్సా, ఛత్తీస్గడ్ ,జార్ఖండ్, నేపాల్ లోని మారుమూల ప్రాంతాల నుంచి బాలికలు ను తరలిస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. హ్యూమన్ ట్రాఫిక్ కింగ్ కాదు.. తేల్చి చెప్పిన పోలీసులు బాలిక అక్రమ రవాణా అంటూ వస్తున్న వార్తల్లో ఎటువంటి నిజం లేదని పోలీసులు చెప్పారు.

హ్యూమన్ ట్యాపింగ్ కాదని తిరువూరు గార్మెంట్ బట్టల షాపులో పనిచేసేందుకు ఈ బాలికలను తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. బాలికలందరూ 18 ఏళ్లలోపు వయసు గల వారాలని వాళ్ల ఆధార్ కార్డు ట్రాఫికింగ్ చేశారని బాలిక తల్లిదండ్రులకు వారిని అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

## పంచాయతీల్లో పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రామ పంచాయతీల్లో రెండేళ్లుగా వున్న పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సర్కారును కోరింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి శనివారం లేఖ రాశారు. బిఆర్ఎస్ హయాంలో సర్పంచ్‌ల చేత పనులు చేయించడం తప్పిదమని, అయితే ప్రభుత్వ ఆదేశాలు కాదనలేక వారు లక్షలాది రూపాయలు అప్పుగా తెచ్చి అభివృద్ధి పనులు చేశారని, అయితే దీనికి సంబంధించిన బిల్లులు ఇప్పటి వరకు రాలేదని, దీనివల్ల అనేకమంది సర్పంచులు అప్పుల ఊబిలో కూరుకు పోయారని, కొందరు ఆత్మహత్యలు పాల్పడ్డారని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రతీ ఎంఎల్‌ఎకు అభివృద్ధి పనుల కింద పది కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని, ఇదేవిధంగా సర్పంచులకు రావాల్సిన బకాయిలు కూడా విడుదల చేయాలని ఆయన కోరారు. మరో మూడు లేదా నాలుగు నెలల్లో పంచాయతీలకు ఎన్నికలు జరిగే వీలుందని, ఈ తరుణంలో పాత బకాయిలను విడుదల చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం అనేది ఒక నిరంతర కొనసాగింపు వ్యవస్థగా ఆయన వెల్లడించారు. పంచాయతీలకు సర్కారు బకాయిపడ్డ నిధులను వెంటనే విడుదల చేయడం వల్ల అక్కడ అభివృద్ధి పనులు వేగం పుంజుకునే వీలుందని పద్మనాభరెడ్డి తెలిపారు.

## రవాణా శాఖలో పదోన్నతులు పొందిన వారికి పోస్టింగ్‌లు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రవాణాశాఖలో డిటీసీలు, జెటిసీలుగా పదోన్నతులు పొందిన అధికారులకు పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శనివారం ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్లుగా పదోన్నతి పొందిన ఎం.చంద్రశేఖర్‌గౌడ్‌కు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఐటి జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా, శివలింగయ్యకు అడ్మినిస్ట్రేటివ్, ప్లానింగ్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్లుగా పదోన్నతులు పొందిన రవీందర్‌కుమార్‌ను ఆదిలాబాద్ డిటిసిగా, ఎన్.వాణిని నల్గొండ డిటిసిగా, అఫ్రిన్ సిద్ధిఖీని కమిషనర్ కార్యాలయంలో డిటిసిగా, కిషన్‌ను మహబూబ్‌నగర్ డిటిసిగా, సదానందంకు రంగారెడ్డి డిటిసిగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



## హనుమంతుడి గుడిలోని విగ్రహం ధ్వంసం

### ప్రభుత్వం వైఫల్యం వల్లే ఆలయాలపై దాడులు

### చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**మొయినాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో హిందూ దేవా లయాలకు రక్షణ కరువయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యంతోనే హిందూ దేవాలయాలపై వరుసదాడులు జరుగుతున్నాయని, వాటిని రక్షించే స్థితిలో ప్రభుత్వం లేదని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మొయినాబాద్ మండలంలోని తోల్కట్టలోని బీజాపూర్ రహదారి పక్కన నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయంలోని విగ్రహాలను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారని, ఈ విషయం తెలుసుకున్న హిందు వులు ఘటనాస్థలానికి చేరుకొని పెద్దఎత్తున నిరసన తెలియ జేశారు. బీజాపూర్ రహదారిపై బైఠాయించి నిందితులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలంటూ రాస్తారోకొ నిర్వహించారు. ఘటనాస్థలానికి చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం, కంజర్ల ప్రకాష్ తదితర బిజెపి నాయకులు కార్యాకర్తలు, పెద్దఎత్తున చేరుకొని ధర్నాలో పాల్గొన్నారు. విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హిందూ దేవాలయాలకు రక్షణ కరువైందన్నారు. వరుసగా ఆలయాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు చేస్తుంటే ప్రభుత్వం ఏంచేస్తుందని ప్రశ్నించారు. దుండగులను వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకోకపోతే తీవ్రస్థాయిలో హిందువులంతా ఉద్యమించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి రవీందర్, మండల భజరంగ్‌దళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నై-పుణేవిమానం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసర ల్యాండింగ్

**శంషాబాద్, డిసెంబరు 21. ప్రభాతవార్త:** చెన్నై నుండి పుణే వెళ్తున్న విమానం శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండింగ్ అయింది. శనివారం ఉదయం 1,080 మంది ప్రయాణికులతో వెళుతున్న విమానంలో ఇంధనం కొరత ఏర్పడింది. దీనితో అత్యవసరంగా శంషాబాద్‌లో విమానాన్ని ల్యాండింగ్‌చేసి ఇంధనాన్ని నింపుకొని తిరిగివెళ్లింది.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సఫాయి కర్మచారి జిల్లా స్థాయి సమావేశంలో సఫాయి కర్మచారిల సమస్యలను తెలుసుకుంటున్న ఎం.వెంకటేషన్ తదితరులు.

## మహిళా సఫాయి కర్మచారీల కోసం ఆంతరంగిక కమిటీలను ఏర్పాటు చేయాలి

### జాతీయ ఎస్సీ, ఎస్టీ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ వెంకటేశన్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మహిళా సఫాయి కర్మచారుల కోసం అంతరంగిక కమిటీలను ఏర్పాటు చేయాలని, వారికి ఏమైనా వేధింపులు, సమస్యలుంటే వెంటనే ఆ కమిటీల ద్వారా పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ, ఎస్టీ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేషన్ సూచించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సఫాయి కర్మచారి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో ఆ చైర్మన్ ఎం.వెంకటేషన్ మాట్లాడుతూ సఫాయి కర్మచారిలు ఏమైనా సమస్యలు ఉంటే ముందుకు అధికారులకు తెలియజేయాలని, పరిష్కారం కాకుంటే మాత్రం యూనియన్ వారి దృష్టికి తీసుకవెళ్లాలని, అక్కడ కూడ పరిష్కారం కాకుంటే కమిషన్‌కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. కమిషన్‌కు 01124648924 నెంబరుకు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన తెలిపారు. సఫాయి కార్మికులకు యూనిఫామ్, ఐడికార్డులు, నెలలో 4రోజుల సెలవులు వంటి వారి హక్కులను తెలియజేస్తూ నెలకొకసారి వారిని కలుసుకుని సమస్యలను తెలుసుకోవాలని లేబర్ కమిషనర్‌ను చైర్మన్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి డిఆర్ఓ శంకర్‌కుమార్, ఎస్సీకార్పోరేషన్ ఇడి మోసిన్‌బాబు, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్‌కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 'రైతుబంధు'కు ఉరివేయబోతున్నారా?

### వ్యవసాయదారుల సుస్థిర ఆదాయాభివృద్ధికి
### పరిమితుల్లేని రైతు భరోసా కావాలి
### 96 శాతం రైతులు సన్న,చిన్నకారు రైతులే
### అసెంబ్లీలో రైతు భరోసాపై స్వల్పకాలవ్యవధి చర్చలో కెటిఆర్



**హైదరాబాద్ డిసెంబరు 21, ప్రభాతవార్త:** రైతుబంధు పథకానికి ఉరి వేయ బోతున్నారనే అనుమానం వ్యక్తమవుతోందని సిరిసిల్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ వ్యవసాయదారుల సుస్థిర ఆదాయాభివృద్ధికి పరిమితుల్లేని రైతు భరోసా కావాలని, అప్పుడే వ్యవసాయం పండుగ అవుతుందని సూచించారు. రైతుబంధుపై అబద్ధాలు ప్రచారం చేశారని ఆయన విమర్శించారు. అన్నదాత బాగుపడితే కొందరు ఓర్వలేకపోయారని మండిపడ్డారు. తెలంగాణలో నూటికి 95 శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్ధిదారులు 5 ఎకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే ఉన్నారని కెటిఆర్ అన్నారు. రూ.72 వేల కోట్లు రైతుబంధులో పెద్ద రైతులకు ఇచ్చింది 1.39 శాతం మాత్రమేనని వెల్లడించారు. 80 శాతం మంది లబ్దిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారు. 4.5 లక్షల ఎకరాల ఆర్వోఎఫ్ఆర్ భూములను గిరిజనులకు ఇచ్చామని, ఆ భూముల్లో ఒక్క పంట మాత్రమే పండుతుందని, వారికిచ్చే పంటసాయంలో కోత పెట్టొద్దని సూచించారు. రైతు భరోసా భారంగా కాకుండా బాధ్యతగా చూడాలన్నారు. ఒక పంట కాదు.. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారని కెటిఆర్ గుర్తు చేశారు. అలాగే తాము మూడు పంటలకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని కెటిఆర్ అన్నారు. ఇచ్చిన హామీని తప్పకుండా నిలబెట్టుకోవాలి. మొదటి వంద రోజుల్లోనే రైతుభరోసా ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేదు. అప్పుడేమో అందరికీ అని ఇప్పుడేమో కొందరికే అని కోతలు పెట్టారు. వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టినట్లే.. ఇప్పుడు కూడా రైతుబంధు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. పరిశ్రమలకు లక్షల కోట్లరూపాయల రాయితీలు ఇస్తూ అన్నం పెట్టేరైతుకు వేల రూపాయలు పెట్టుబడి సహాయం చేస్తే ఏడుపు ఎందుకని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మహబూబ్‌నగర్ నుంచి 30,40 ఎకరాల భూమి ఉన్నవాళ్లు కూడా ఎవుసం వెల్లుబాటుకాక పొట్టచేతపట్టుకొని హైదరాబాద్, ముంబయ్ వెళ్లి చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకున్నారని ఇప్పుడిప్పుడే వ్యవసాయదారుల జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయని, ఆత్మహత్యలు తగ్గిపోతున్నాయని ఆయన వివరించారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారని, మేం ఒక దఫా మాత్రమే చెల్లించామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చెప్పడం అభినందనీయమని కెటిఆర్ అన్నారు. ఇక మంత్రి తుమ్మల ఆర్వోఎఫ్ఆర్ భూముల గురించి ప్రస్తావించారు. నాలుగున్నర లక్షల గిరిజన బిడ్డలకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. ఆర్వోఎఫ్ఆర్ పట్టాల కింద ఉన్న భూముల్లో ఒక పంట మాత్రమే సాగు చేసే అవకాశం ఉంటుంది. మేజర్ కాల్వలు ఉండకపోవడం వల్ల వాళ్లు కష్టంతో సాగు చేస్తారు. ఈ గిరిజన బిడ్డలకు రెండో విడత రైతుబంధు ఇస్తారా..? ఇవ్వరా..? సమాధానం చెప్పాలి. రైతుబంధుకు కోతలు పెట్టే ఆలోచన లేకపోతే పీఎం కిసాన్ గురించి మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు ఎందుకు ప్రస్తావించారు. పీఎం కిసాన్ మార్గదర్శకాలు మీకు మార్గదర్శకమైతే.. 25 శాతం మంది రైతులకే రైతు భరోసా వర్తిస్తుంది. పీఎం కిసాన్ మార్గదర్శకాలను పాటించమని మంత్రి తుమ్మల చెబుతున్నారు. మరి ఉన్నది ఉన్నట్టు ఇచ్చేందుకు రైతుబంధుపై చర్చ ఎందుకు అని కెటిఆర్ అన్నారు.

## ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరగకుండా చూడాలి

### ప్రభుత్వానికి శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచన

### వివిధ సమస్యలపై స్పెషల్ మెన్షన్లు చేసిన ఎమ్మెల్సీలు



**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** శాసన మండలి సమావేశాల్లో ఎమ్మెల్సీలకు ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్‌లో ఉల్లంఘనలు జరుగుతున్నాయని మండలి ఛైర్మన్ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. దాంతోపాటు పలు ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు మండలి సమావేశాలు ప్రారంభం కాగానే.. భూభారతి బిల్లుపై స్వల్ప కాలిక చర్చ చేపట్టనున్నట్టు ప్రకటించి.. భూభారతి చట్టం అమల్లోకి రాకముందే పేపర్లలో ప్రకటనలు వచ్చాయన్నారు. అదేవిధంగా ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి తప్పులు భవిష్యత్‌లో జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఛైర్మన్ సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్సీలను ఆహ్వానించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రొటోకాల్‌పై కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అనంతరం స్పెషల్ మెన్షన్లకు అవకాశం కల్పించారు. శాసన మండలిలో అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్సీలు స్పెషల్ మెన్షన్ కింద పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1000కిపైగా గురుకులాలున్నాయని.. 495 కేజీబీవీలు, 194 ఆదర్శ పాఠశాలలున్నాయని వాటిలో పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో ఎదురవుతున్న సమస్యలపై రాజకీయ పార్టీలు రాజకీయాలు చేయడం తగదన్నారు. నాణ్యమైన భోజనంతో పాటు అందులో పనిచేసే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ పెన్షన్ విధానం, పాత పెన్షన్ స్కీమ్ అమలు అంశాలను ప్రస్తావించారు. ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్(తీన్మార్ మల్లన్న) మాట్లాడుతూ అక్రమ క్లినికల్ ట్రయల్స్ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై ప్రభుత్వం విచారణ జరిపి ప్రజలకు వాస్తవాలు వెల్లడించాలని కోరారు. ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి మాట్లాడుతూ హోంగార్డుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని, జిల్లాల వారిగా ఎక్కడి వారికి అక్కడే డ్యూటీలు ఇవ్వాలని, కారుణ్య నియామకాల్లో వారికి స్థానమివ్వాలని కోరారు.
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ.. స్పెషల్ మెన్షన్‌లో లేవనెత్తిన సమస్యలపై ప్రభుత్వం నుంచి స్పందన లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్ రమణ మాట్లాడుతూ సర్వ శిక్షాభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. తాతా మధు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడు తున్న ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బలిదానమైన వారి కుటుంబాలకు రూ.20వేల పింఛన్, ఇండ్ల స్థలం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బస్వరాజు సారయ్య మాట్లాడుతూ రజకుల కరెంటు బిల్లుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. శేరి సుభాష్ రెడ్డి మాట్లా డుతూ వనదుర్గా ప్రాజెక్టు ఆయకట్టుకు సాగునీటి విడుదలపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఎంఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ టూరిజం పాలసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, వారికి జరుగుతున్న అన్యాయాన్ని సరిచేయాలని కోరారు. ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన కవులు, కళాకారుల ఉద్యోగ, ఉపాధి కల్పనపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బల్మూరి వెంకట్ మాట్లాడుతూ ఫ్రీ లాంచ్ అఫర్లతో అక్రమ వెంచర్ల ప్లాట్లను, నిర్మాణాలను విక్రయిస్తున్న అక్రమ వ్యవహారాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎగ్గె మల్లేశం మాట్లాడుతూ గొర్రెల స్కామ్ విచారణతో డీడీలు కట్టిన వారికి అన్యాయం జరుగుతుందని, వారికి న్యాయం చేయాలని కోరారు. కోటిరెడ్డి మాట్లాడుతూ నాగార్జున సాగర్ క్వార్టర్స్ రిజిస్ట్రేషన్ల వివాదం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అనుమతించాలని కోరారు. మహ్మద్ అలీ మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థుల సమస్యలను, హామీల అమలుకు చర్యల తీసుకోవాలని కోరారు. సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సంబంధిత శాఖలకు పంపించి చర్యలు తీసుకుం టామని మంత్రి పొన్నం ప్రభాకర్ సభకు తెలిపారు.

## ఏడు రోజులు.. 28 గంటలపాటు కొనసాగిన సభ

### 8 బిల్లులను ఆమోదించిన శాసనమండలి

### మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

### రైతు భరోసాపై రాతపూర్వక సూచనలు చేయాలన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏడు రోజులపాటు శాసనమండలి సమావేశాలు జరిగాయి. సమావేశాలకి సంబంధించిన వివరాలను శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శనివారం సమావేశాల ముగింపు సందర్భంగా ప్రకటించారు. సమావేశాలు ఏడు రోజులపాటు జరిగినట్టు తెలిపారు. సభలో 8 బిల్లులను ఆమోదించినట్టు చెప్పారు. 38 ప్రశ్నలకు సమాధానం చెప్పారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ఒక స్టేట్ మెంట్ చేశారని.. మూడు అంశాలపై స్వల్ప కాలిక చర్చలు జరిగినట్టు తెలిపారు. ఏడు రోజుల్లో 28 గంటల 3 నిమిషాల పాటు సభ కొనసాగిం దన్నారు. సభలో 74 మంది ప్రసంగించినట్టు తెలిపారు. శనివారం జరిగిన సమావేశాల్లో సాయంత్రం వరకు భూభారతి బిల్లుపై చర్చ జరిగింది. అనంతరం రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చకు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అను మతించారు. దీంతో రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు భరోసాకి సంబంధించిన సమాచారాన్ని సభ్యులకు అందజేశామని.. ఇప్పటికే సభ్యులు భూభారతితోపాటు ఇతర బిల్లులపై చర్చించిఉన్నందున వారి అభిప్రాయాలను రాతపూర్వకంగా ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. రైతు భరోసాని తెలంగాణ రాష్ట్రంలో సంక్రాంతి నుంచి అమలు చేయనున్నట్టు మంత్రి సభలో తెలిపారు. తర్వాత శాసన మండలిని నిరవధికంగా వాయిదావేస్తున్నట్టు మండలి ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డిన ప్రకటించారు.

## రైతులకు, శాస్త్రవేత్తలకు సమాజం రుణపడి ఉంటుంది

### రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరు మురళి

### రెండోరోజు విద్యావేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు మధ్య చర్చాగోష్టి

### ముగిసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలు



**హైదరాబాద్ (అత్తాపూర్) డిసెంబరు 21, ప్రభాతవార్త :** రైతులకు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, విద్యార్థులకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుం దని రాష్ట్ర విద్యాకమిషన్ ఛైర్మన్ ఆకునూరు మురళి అభిప్రాయ పడ్డారు. అందరికీ అన్నం పెట్టేది రైతులు, వ్యవసాయ రంగమేనని అటువంటి విద్యని, వృత్తిని ఎన్నుకున్న వారిని అందరూ అభినందిం చాలన్నారు. వ్యవసాయ విశ్వ విద్యాలయం వజ్రోత్సవ ఉత్సవంలో భాగంగా రెండోరోజు శనివారం విద్యావేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు మధ్య చర్చాగోష్టి కార్యక్రమం రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం ఆడిటో రియంలో జరిగింది. దీనికి ఆకునూరు మురళి ముఖ్యఅతిథిగా హాజరయ్యి ప్రసంగించారు. ప్రతి వ్యవసాయ విద్యార్థి వృత్తిలో భాగంగా మూడు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గెస్ట్ ఆఫ్ హానర్‌గా కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి. రాజిరెడ్డి ప్రసంగించారు. వాతావరణ మార్పుల్ని, వర్షాపాత అంతరాలని తట్టుకొని వ్యవసాయం చేయడం అనేది ప్రదానాంశమని ఆయనన్నారు. వ్యవసాయ విద్యార్థుల నుంచి కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు వచ్చేలా శాస్త్రవేత్తలు అధ్యాపకులు ప్రోత్సహించాలని రాజిరెడ్డి సూచించారు. పూర్వ విద్యార్థి అయిన కాన్సాస్ యూనివర్సిటీ, యూ ఎస్ ఏ డైరక్టర్ పి.వి వరప్రసాద్ ఖిఖిఆహార, పౌష్టికాహార, వాతావరణ, భూసార భద్రతలని సాధించడానికి నవ కల్పనలు అన్న అంశంపై వజ్రోత్సవ ఉత్సవ ప్రసంగం చేశారు. కొన్నాళ్లుగా ఈ రెండు విశ్వవిద్యాలయాలు అనేక అంశాల్లో కలిసి పనిచేస్తున్నాయన్నారు.

## రైతులకు ఆధునిక వ్యవసాయ పనిముట్లు సరఫరా చేయండి

### వ్యవసాయ క్షేత్రాలకు రోడ్డు సౌకర్యం విస్తరించాలి

### ఆదిలాబాద్ బిజెపి ఎమ్మెల్యే పాయల శంకర్



**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఆధునిక వ్యవసాయ పనిముట్లు రైతులకు సరఫరా చేయాలని రైతు భరోసా పథకం 20 ఎకరాల వరకు సాగుచేసే రైతులకు కూడా కల్పించాలని ఆదిలాబాద్ బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. అసెంబ్లీలో రైతుభరోసా స్వల్పవ్యవధి చర్చలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ క్షేత్రాలకు రోడ్డు సౌకర్యం విస్తరించాలని ఎన్ఆర్‌జిఇసి వ్యవసాయానికి అనుసంధానంచేసి ఆయా కూలీలకు చెల్లింపుల భారం కొంతమేరకు రైతుకు తగ్గించేలా చేయాలని ఆయన సూచించారు. వ్యవసాయదారులకు కార్పొరేట్ వైద్యం అందించాలని, వారి పిల్లలు కార్పొరేట్ విద్యాసంస్థలలో మంచి నాణ్యత కలిగిన విద్యను పొందేందుకు 90శాతం ఫీజురియంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. 2014 ముందు రైతులే లేనట్లు, వారే వ్యవసాయాన్ని సృష్టించినట్లు కాంగ్రెస్, బిఆర్ఎస్ మాట్లాడుతున్నాయని పాయల్ శంకర్ వ్యంగ్యంగా అన్నారు. వ్యవసాయం రాష్ట్రానికి సంబంధించిన అంశమని రైతులందరిని ఆదు కోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వ్యవసాయానికి కేంద్రం చేసిన సాయం గురించి ఎవరూ మాట్లాడట్లేదని ఆవేదన చెం దారు. ఈ రోజు పత్తికి మార్కెట్‌లో ధర లేదు, సీసీఐ పత్తి కొనకుంటే లక్షల మంది రైతులు రోడ్డున పడేవారని పాయల్ శంకర్ అన్నారు. పిఎం కిసాన్ ద్వారా వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో కేంద్రం ఇస్తోందన్నారు. మోడీ ఇస్తున్న పైసలు వస్తున్నాయని, రాష్ట్రం నుంచి మాత్రం పైసలు రావట్లేదని రైతులు మాట్లాడుకుంటున్నారని ఆయన అన్నారు.



## రాష్ట్రపతి ద్రౌపదిముర్మును జ్ఞాపికతో సత్కరించిన ఐఎఎస్ భార్యల సంఘం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఐఎఎస్ అధికారుల భార్యల సంఘం ప్రతినిధులు రాష్ట్రపతి ద్రౌపదిముర్మును మర్యాద పూర్వకంగా కలిసి తెలంగాణ సాంప్రదాయాలతో కూడిన జ్ఞాపికలు ఆమెకు బహుకరించారు. టిజిఐఎఎస్‌ఒడబ్ల్యుఎ అసోసియేషన్ ప్రసిడెంట్ ప్రియాంకగోయెల్, కార్యదర్శి రుచిరంజన్ తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడే చేర్యాల ఆర్టు, తెలంగాణ ఇతివృత్తకథ స్ఫూర్తిని ప్రదర్శించే జ్ఞాపికలు అందజేశారు. రిసైకిల్ బాటిల్ మెటిరియల్‌తో తయారించిన శాలువాను కూడా ప్రధానంచేశారు. ఈ రెండు బహుమతులు ఆమె స్వీకరించి ఐఎఎస్‌ఒడబ్ల్యుఎ చేస్తున్నమంచి పనినిమెచ్చుకున్నారు. పర్యావరణ పరిక్షణకోసం ప్లాస్టిక్ పునర్వినియోగం కోసం ప్రయత్నాలు చేయాలని ప్లాస్టిక్ వినియోగాన్నితగ్గించేందుకు ప్రజలను ప్రేరేపించాలని ఆమె వారిని హితవు చెప్పారు.



అంబర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో కేంద్రమంత్రి అమిత్‌షాపై ఫిర్యాదు చేస్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై పోలీసులకు మాజీఎంపి విహెచ్ ఫిర్యాదు

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** బిఆర్ అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలను చేసినందుకు ఖండిస్తూ మాజీ ఎంపి వి.హనుమంతరావు శనివారం అంబర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి విహెచ్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడంతో స్థానికంగా కొంత ఉత్కంఠ నెలకొంది. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ కేంద్రమంత్రి అమిత్‌షాపై కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అంబేద్కర్‌కు తీవ్రఅవమానం జరిగిందని, వెంటనే అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలని, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఆర్. లక్ష్మణ్‌యాదవ్, టిపిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ పులి జగన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న తెలంగాణ భాషా సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్

## ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : వెన్నెల గద్దర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులు, కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలంగాణ భాషా సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మగౌరవ సదస్సులో ఆమె మాట్లాడుతూ.. మన హక్కులను సాధించుకునేందుకు ఉద్యమకారులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. గత ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా పోటీ చేశానని, నేనుఓడిపోయినా ప్రజాపాలన గెలిచిందన్నారు. ఉద్యమకారుల ఫోరం చైర్మన్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి 10వేల కోట్లు కేటాయించాలని, అర్హులైన ఉద్యమకారులకు రూ. 25వేల పెన్షన్ కల్పించాలని, వెయ్యిమంది అర్హులైవారికి సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఫోరం కన్వీనర్ యేల్లా పోశెట్టి, ప్రధాన కార్యదర్శి పట్లోళ సురేందర్రెడ్డి, గాయకుడు నేర్నాల కిషోర్, వరాల దేవయ్య, బొడ్డ రాములు, దయానంద్, కొంతం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్‌ట్రార్డినరీ స్టోరీ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'


వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. అనన్య నాగళ్ల, సీయా గౌతమ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. ఈచిత్రం డిసెంబర్ 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనన్య నాగళ్ల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.


హీరోయిన్ అనన్య నాగళ్ల

**శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ కథలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్?** ఇప్పటివరకూ ఇలాంటి కథ నేను వినలేదు. మోహన్ గారు కథ చెప్పినపుడు చాలా కొత్తగా అనిపించింది. ఒక సంఘటన జరిగినపుడు అందులో ఒకొక్కరి కోణం నుంచి ఒకొక్క పెర్స్పెక్టివ్ ఉంటుంది. **టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?** ఇందులో డిటెక్టివ్ అమ్మ పేరు షర్మిలమ్మ, నాన్న పేరు లోకనాథ్, తన పేరు ఓం ప్రకాష్. ఈ మూడు పేర్లలో ఫస్ట్ లెటర్ సౌండింగ్ తో షెర్లాక్ హోమ్స్ అని పెట్టడం జరిగింది. తెలుగులో డిటెక్టివ్ సినిమా అనగానే చిరంజీవి చంటబ్బాయ్ గుర్తుకు వస్తుంది. **మీ పాత్ర గురించి?** ఇందులో నా పాత్ర పేరు భ్రమరాంబ. కథలో నారోల్ చాలా బావుంటుంది. ఇప్పటివరకూ చేయని రోల్. అలాగే ఇది ఎక్స్‌ట్రార్డినరీ స్టోరీ. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వైజాగ్ పర్యటన ముగించుకొని అదే రోజు శ్రీపెరంబుదూర్ వెళ్లి అక్కడ చనిపోయారు. ఒక పెద్ద ఇన్సిడెంట్ జరిగినప్పుడు చిన్న సంఘటనలని ఎవరూ పట్టించుకోరు. అదే రోజు ఓ కేసు జరిగింది. ఆ కేసు తీగలాగితే డొంక కదిలినట్లుగా చాలా మలుపులతో కథనం ఎంగేజింగ్‌గా ఉంటుంది. **మ్యూజిక్ గురించి?** ఇప్పటివరకూ వచ్చిన మూడు పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి, శ్రీకాకుళం పాటకు బాగా కనెక్ట్ అయ్యారు. లవ్ స్టోరీ సాంగ్ కూడా చాలా బాగా వచ్చింది. **పవన్ కళ్యాణ్ గారితో వర్క్ చేశారు కదా.. ఆయన ఎలాంటి కాంప్లిమెంట్స్ ఇచ్చారు?** కోర్టు సీన్ చేస్తున్నప్పుడు చాలా బాగా చేస్తున్నారు మీలో ఎమోషనల్ కోషెంట్ చాలా వుంది. **ఫీమేల్ ఓరియెంటెడ్ సినిమాలు చేసే ఆలోచన ఉందా?** తెలుగుతో పాటు హిందీలో ఓ ఫీమేల్ ఓరియెంటెడ్ సినిమా ఆల్రెడీ చేస్తున్నాను.

# వందేళ్ల హిందీ సినిమా చరిత్రను తిరగరాసిన అల్లు అర్జున్

పుష్ప2 ది రూల్ వైల్డ్ ఫైర్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌తో బాలీవుడ్‌లో ఐకాన్‌స్టార్ సరికొత్త చరిత్ర ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ కలయికలో రూపొందిన అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం పుష్ప2 ది రూల్. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం డిసెంబరు 5న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. ఈ చిత్రం విడుదలకు ముందే పలు కొత్త రికార్డులను క్రియేట్ చేసిన ఈ ఇండియన్ బిగ్గెస్ట్ మూవీ విడుదల తరువాత సృష్టిస్తున్న సంచలనాలు అన్నీ ఇన్నీ కావు. విడుదలైన తొలిరోజే నుంచే అన్ని ఏరియాల్లో కలెక్షన్స్ విషయంలో ఆల్‌టైమ్ రికార్డులు నెలకొల్పుతున్న పుష్ప2 ది రూల్ బాక్సాఫీస్ వద్ద



తన హవా కొనసాగిస్తుంది. ముఖ్యంగా వందేళ్ల హిందీ సినీ చరిత్రలో పుష్ప2 చిత్రంతో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ కొత్త రికార్డులు క్రియేట్ చేస్తున్నాడు. ఇప్పటి వరకు హిందీ సినీచరిత్రలో ఏ సినిమా కలెక్ట్ చేయని విధంగా కేవలం 15 రోజుల్లోనే 632 కోట్ల 50 లక్షల రూపాయల వసూళ్లను సాధించిన తొలి భారతీయ చిత్రంగా పుష్ప2 దిరూల్ ఆ ఘనతను దక్కించుకుంది. ఇప్పటి వరకు హయ్యెస్ట్ వసూళ్లను సాధించిన చిత్రంగా ఉన్న స్త్రీ2 చిత్రం లైఫ్ టైమ్ రన్‌ను కేవలం 15రోజుల్లోనే పుష్ప2 అధిగమించడం విశేషం. దీంతో పాటు అత్యంత వేగంగా 14రోజుల్లోనే రూ.1500 కోట్ల రూపాయాలు సాధించిన తొలి భారతీయచిత్రంగా, కేవలం ముంబైలోనే 200కోట్ల రూపాయాల నెట్‌ను వసూలు చేసిన తొలి చిత్రంగా పుష్ప2 రికార్డు క్రియేట్‌చేసింది. ఇక 2024 సంవత్సరంలో హాయ్యెస్ట్ గ్రాస్‌ను సాధించిన తొలి భారతీయసినిమాగా రికార్డును నమోదు చేసింది. అల్లు అర్జున్ తన కెరీర్‌లో పుష్ప ది రైజ్, పుష్పది రూల్ చిత్రాలతో 2021, 2024లో బ్యాక్ టు బ్యాక్ హ్యాయెస్ట్ గ్రాసర్స్ వసూలు చేసిన ఇండియన్ సినిమాల హీరోగా కొత్త రికార్డును సాధించాడు. భవిష్యత్‌లో పుష్ప2 ది రూల్ లాంగ్ రన్‌లో మరిన్ని సరికొత్తరికార్డులు ఐకాన్ స్టార్ సొంతం చేసుకోబోతున్నాడని అంటున్నాయి ఇండియన్ ట్రేడ్ వర్గాలు.

# 'పుష్ప 2' జాతర సాంగ్‌కి భారీ రెస్పాన్స్

పుష్ప 2 టైటిల్ సాంగ్, జాతర పాటకి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ కోరియోగ్రఫర్‌గా గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. పుష్ప 2 టైటిల్ సాంగ్, జాతర పాట నా కెరీర్ లో మైల్ స్టోన్‌గా నిలిచిపోతుంది అన్నారు స్టార్ కొరియోగ్రఫర్ విజయ్ పోలాకి మాస్టర్. రీసెంట్‌గా ఆయన కొరియోగ్రఫీ చేసిన పుష్ప 2 టైటిల్ సాంగ్, జాతర పాటలు టాప్ ట్రెండింగ్‌లో నిలిచిన నేపథ్యంలో విలేకరుల సమావేశంలో తన జర్నీ గురించి పలు ఆసక్తికరమైన విషయాలని పంచుకున్నారు విజయ్ పోలాకి మాస్టర్. **ఈ మధ్య కాలంలో ఏ కొరియోగ్రఫర్‌కి రాని గుర్తింపు మీకు వచ్చింది. ట్విట్టర్‌లో ట్రెండింగ్ కొరియోగ్రాఫర్ అని వైరల్ అయ్యారు. ఈసక్సెస్ ఎలా ఎంజాయ్ చేస్తున్నారు?** చాలా హ్యాపీగా అనిపిస్తుంది. ఇంకా భాద్యతగా ఫీలౌతున్నాను ఏ సాంగ్ వచ్చిన బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. **మీ జర్నీ గురించి చెప్పండి?** డ్యాన్సర్‌గా ఉన్నప్పటి నుంచే కొరియోగ్రఫీ అవకాశాలు కోసం తిరిగాను. నేను కొరియోగ్రఫీ చేసిన మొదటి సాంగ్ కొబ్బరిమట్ట సినిమాలోని అఆ ఇఈ. తర్వాత పలాసలో అన్ని పాటలు చేశాను. అందులో నిక్కిలీసు గొలుసు పాట వైరల్ హిట్ అయ్యింది. తర్వాత అల్లు అర్జున్ సుకుమార్ పుష్ప సినిమా అవకాశం వచ్చింది. **జాతర సాంగ్ గురించి చెప్పండి?** నా చిన్నప్పుడు ఊర్లో జాతర ఎలా జరుగుతుందో చాలా నిశితంగా గమనించే వాడిని. తలపై కుండపెట్టుకొని నడుస్తున్నపుడు కాళ్ళని పసుపు నీటితో అడుగుతారు, కొందరు నేలపై చీరలు, పైట పరుస్తారు. జాతర సాంగ్ లీడ్‌ని సుకుమార్ చెప్పినప్పుడు చాలా ఎమోషన్ అయ్యాను. చీర మూమెంట్‌కి చాలా బాగా కనెక్ట్ అయ్యారు. ఈ సాంగ్‌కి మూడు నెలలు ప్రిపేర్ అయ్యి, 20 రోజులు షూట్ చేశాం. సినిమా చూసిన తర్వాత అందరూ జాతర సాంగ్ గురించి మాట్లాడుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. బన్నీ గారు అద్భుతమైన పెర్ఫార్మర్. **ఇప్పటివరకూ మీరు చేసిన సాంగ్స్‌లో ఛాలెంజింగా అనిపించిన పాట?** నేను ప్రతి సాంగ్ ఛాలెంజ్‌గా తీసుకునే చేస్తాను. చేసిన ప్రతి సాంగ్ కి బెస్ట్ ఇవ్వాలనిఫీలౌతాను. **మీకు డ్యాన్స్‌పై ఎప్పుడు ఆసక్తి కలిగింది?** నేను చిరంజీవికి పెద్ద ఫ్యాన్‌ని. ఇంద్ర సినిమాని కేవలం దాయి దాయి దామ్మ వీణ స్టెప్ కోసమే 22 సార్లు చూశాను. ఇంట్లో అమ్మనాన్నలకి కూడా చింజీవి ఇష్టం. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత ఎజాజ్ మాస్టర్ పరిచయమయ్యారు.


కొరియోగ్రఫర్ విజయ్ పోలాకి


కల్యాణీ ప్రియదర్శన్ నయా లుక్

# 'పుష్ప-2' సక్సెస్‌తో 2024కు సెండాఫ్

తన కెరీర్‌లో మెమొరబుల్ ఇయర్ 2024కు సెండాఫ్ ఇచ్చేందుకు రెడీ అయ్యింది నేషనల్ క్రష్ రశ్మికమందన్న.


నేషనల్ క్రష్ రశ్మిక మందన్న

ఈ యేడాది ఆమె పుష్ప 2 వంటి బ్లాక్ బస్టర్ హిట్ దక్కించుకుంది. పాన్ ఇండియా స్థాయిలో బాక్సాఫీస్ వసూళ్లలో బాలీవుడ్‌లోనూ కొత్త రికార్డులు క్రియేట్ చేసింది పుష్ప 2. ఈ చిత్రంలో శ్రీవల్లిగా రశ్మిక పర్ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంది. రశ్మికకు ఎంతోమంది కొత్త అభిమానులను సంపాదించి పెట్టింది. పుష్ప 2తో పాటు రశ్మిక మందన్న నటిస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా టీజర్ రీసెంట్‌గా రిలీజై హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఈ సినిమా రశ్మిక కెరీర్‌లో మరో మైల్‌స్టోన్ కాబోతోంది. బాలీవుడ్‌లో సల్మాన్ ఖాన్ సరసన రశ్మిక నటిస్తున్న సికిందర్ సినిమా కూడా రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. ఈ సినిమాలో నటించడం కూడా రశ్మికకు 2024 మిగిల్చిన ఒక మంచి మెమొరీ. ఈబ్లాక్ బస్టర్ ఇయర్‌కు సెండాఫ్ ఇస్తూ మరో సెన్సేషనల్ స్టార్ట్ కోసం 2025 కు వెల్ కమ్ చెప్పేందుకు రశ్మిక క్యూరియస్‌గా వెయిట్ చేస్తోంది.

# 'డ్రింకర్ సాయి'లో ప్రేక్షకులు కనెక్ట్ అయ్యే క్యారెక్టర్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇంటర్వ్యూలో డ్రింకర్ సాయి సినిమా హైలైట్స్ హీరోయిన్ ఐశ్వర్య శర్మ తెలిపారు. డ్రింకర్ సాయి సినిమాలో నా క్యారెక్టర్ పేరు బాగీ. ఈ కథ విన్నప్పుడు నాది చాలా బలమైన క్యారెక్టర్ అనిపించింది. ఈ క్యారెక్టర్‌ను జెన్యూన్‌గా ప్రెజెంట్ చేయాలని బాధ్యతగా ఫీలయ్యాను. నటిగా నాకు ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఈ సినిమా కోసం ఆడిషన్స్ ఇచ్చాను. కొన్ని సీన్స్ ఇస్తే చేసి చూపించాను. అందులో పర్ ఫార్మెన్స్ నచ్చి ప్రాజెక్ట్ లోకి తీసుకున్నారు. బాగీ క్యారెక్టర్‌కు మీరు బాగా కనెక్ట్ అవుతారు.మా నాన్న స్టేజ్ యాక్టర్. నాపైనా ఆ ప్రభావం తెలియకుండానే పడింది. చిన్నప్పటి నుంచి ఆర్టిస్టుగానే ఉండాలనుకున్నాను. డ్యాన్సర్, సింగర్ కావాలనేది నా కోరిక. ఈ ఫీల్డ్ లోకి రాకుంటే ఫలానా జాబ్ చేయాలనే ఆప్షన్ కూడా పెట్టుకోలేదు. 12 క్లాస్ పూర్తయిన తర్వాత జమ్మూ నుంచి ముంబై వచ్చి యాక్టింగ్ కోర్సులో జాయిన్ అయ్యాను. యాక్టింగ్ కోర్సు పూర్తయ్యాక ఆడిషన్స్ ఇవ్వడం ప్రారంభించాను. గతంలో షార్ట్ ఫిలింస్, వెబ్ సిరీస్‌లలో నటించలేదు. కొన్ని యాడ్స్‌లో నటించాను. డ్రింకర్ సాయితో హీరోయిన్‌గా మీ ముందుకు వస్తున్నా. తెలుగమ్మాయిని కాకపోవడం వల్ల డైలాగ్స్ చెప్పేప్పుడు ఇబ్బందిగా ఉండేది. నేను ఏ డైలాగ్ చెబుతున్నాను అనేది అర్థమయ్యేది కాదు. ఈ సినిమా చేసేప్పుడు భాష ఒక్కటే నేను ఎదుర్కొన్న సమస్య. అది తప్ప సెట్‌లో నటిస్తున్నప్పుడు బాగా ఎంజాయ్ చేశాను. హీరో ధర్మతో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. పర్సనల్‌గా చాలా మంచివాడు. డ్రింకర్ సాయి క్యారెక్టర్‌కు పూర్తిగా భిన్నమైన వ్యక్తిత్వం అతనిది. డైలాగ్స్ చెప్పడంలో నాకు సపోర్టివ్‌గా ఉన్నాడు. ఈ చిత్రంలో సాయి పాత్రలో తను బాగా పర్‌ఫార్మ్ చేశాడు. ప్రేమతో మనకు విడదీయరానికి అనుబంధం ఉంటుంది. మన



హీరోయిన్ ఐశ్వర్య శర్మ

జీవితంలోని ప్రతిదశలో, ప్రతిసందర్భంలో ప్రేమను అనుభూతిచెందుతాం. డ్రింకర్ సాయిలో ఒక మంచి ప్రేమకథను చూస్తారు. ఈ సినిమాలో నటించే అవకాశంరావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈచిత్రంతో కొన్ని మంచి విషయాలు చెబుతున్నాం.

# 'బరోజ్ 3డి' యూనిక్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్


మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ టైటిల్ రోల్ నటిస్తూ స్వీయ దర్శకత్వం వహిస్తున్న ఎపిక్ ఫాంటసీ అడ్వంచర్ బరోజ్ 3డీ. ఈ ఎపిక్ డ్రామా ఫాంటసీ సినిమాని ఆశీర్వాద్ సినిమాస్ పతాకంపై ఆంటోని పెరుంబవూర్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్‌గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసి సినిమాపై అంచనాలు పెంచాయి. వరుస విజయాలతో దూసుకుపోతున్న మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈ సినిమా తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో మోహన్ లాల్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**బరోజ్ జర్నీ ఎలా మొదలైయింది?** బరోజ్ త్రీడీ ఫాంటసీ ఫిల్మ్. ఇప్పటివరకూ మలయాళం నుంచి మూడు త్రీడీ సినిమాలే వచ్చాయి. అయితే బరోజ్ లో ఇప్పుడున్న టెక్నాలజీని వాడుకొని చాలా యూనిక్ గా సినిమాని రూపొందించాం. సినిమా అద్భుతంగా వచ్చింది. విజువల్ వండర్ తో పాటు స్టొరీ టెల్లింగ్‌ని రీడిస్కవర్ చేసేలా ఉంటుంది. పిల్లలు, పెద్దలు అందరికీ నచ్చేలా వుంటుంది. **ఈ కథకు స్ఫూర్తి ఉందా?** గార్డియన్ ఆఫ్ డి గామాస్ ట్రెజర్ నవలను ఆధారంగా చేసుకొని ఒక ఇమాజనరీ అడ్వంచర్ కథని రూపొందించాం. వాస్కో డి గామాలో దాగి ఉన్న రహస్య నిధిని కాపాడుతూ వచ్చే బరోజ్, ఆ సంపద ను దాని నిజమైన వారసుడికి అందించడానికి చేసే ప్రయత్నాలు చాలా అద్భుతంగా వుంటాయి. స్టొరీ టెల్లింగ్ చాలా కొత్త వుంటుంది. ప్రేక్షకులు ఓపెన్ మైండ్ తో వచ్చి ఈ ఇమాజినరీ వరల్డ్ ని ఎక్స్ పీరియన్స్ చేయాలని కోరుకుంటున్నాను. **త్రీడీ సినిమా నిర్మించడంలో ఎదురుకున్న సవాళ్ళు?** త్రీడీ సినిమా చేయడం అంత ఈజీ కాదు. ప్రత్యేకమైన కెమరాలు అవసరం పడతాయి. అన్ని కెమరాల విజన్ పర్ఫెక్ట్‌గా సింక్ అవ్వాలి. ప్రేక్షకుడికి గొప్ప త్రీడీ అనుభూతి ఇవ్వడానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. **తొలిసారి దర్శకత్వం వహించడం ఎలా అనిపించింది?** ఈ సినిమాకి ప్రఖ్యాత సాంకేతిక నిపుణులు పని చేశారు. హాలీవుడ్ పాపులర్ కంపోజర్ మార్క్ కిల్లియన్ బీజీఎం ఇచ్చారు. ఆడియన్స్‌కి చాలా కొత్త అనుభూతిని ఇస్తుంది. 12యేళ్ల లిడియన్ నాదస్వరం ఈ సినిమాకి సాంగ్స్ కంపోజ్ చేయడం మరో విశేషం. టాప్ లెన్స్ మ్యాన్ సంతోష్ శివన్ కెమేరా వర్క్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.



# 'ఓదెల 2' నుంచి తమన్నా టెర్రిఫిక్ లుక్ రిలీజ్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఓదెల 2, ఇది 2021లో హిట్ అయిన ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్. అశోక్ తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. నాగ సాధు పాత్రలో తమన్నా పెరోషియస్, స్టన్నింగ్ పోస్టర్స్ క్యూరియాసిటీని పెంచాయి. తమన్నా భాటియాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఓదెల2 నిర్మాతలు తమన్నాను తన పెరోషియస్ నాగ సాధు అవతార్‌లో ప్రజెంట్ చేస్తూ సరికొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పోస్టర్‌లో ఆమె పుర్రెలపై ధైర్యంగా నడుస్తున్నట్లు కనిపించారు, రాబందులు పైన ఎగురడం టెర్రిఫిక్‌గా వుంది. ఈ అద్భుతమైన పోస్టర్ చిత్రంలో ఆమె పాత్రఇంటెన్స్ అండ్ పవర్ ఫుల్ నేచర్‌ని సూచిస్తున్నాయి. ప్రేక్షకులను అలరించే బ్రెత్ టేకింగ్ స్టంట్స్‌ని పెర్ఫామ్ చేయడానికి తమన్నా భాటియా తన పాత్ర కోసం ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఓదెల2 భారీ బడ్జెట్, హై క్యాలిటీ ప్రొడక్షన్ వాల్యూస్ తో రూపొందిస్తున్నారు. ఈసినిమా ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని ఇవ్వబోతోంది. ఎంగేజింగ్ కథనాలతో థ్రిల్లింగ్ యాక్షన్‌ను బ్లెండ్ చేయడంలో పాపులరైన సంపత్ నంది ఈ చిత్రాన్ని సూపర్ విజన్ చేస్తున్నారు. ఓదెల2కి కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రముఖ డీవోపీ సౌందర్ రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తారు. ఆర్ట్ డైరెక్షన్ రాజీవ్ నాయర్. డైనమిక్ టెక్నికల్ టీమ్‌తో ఓదెల 2 ఒక మరపురాని సినీ ప్రయాణంగా రూపొందుతోంది.



తారాగణం: తమన్నా భాటియా, హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా, యువ, నాగ మహేష్, వంశీ, గగన్ విహారి, సురేందర్ రెడ్డి, భూపాల్, పూజా రెడ్డి
సాంకేతిక సిబ్బంది: నిర్మాత: డి మధు, క్రియేటెడ్ బై: సంపత్ నంది, బ్యానర్లు: మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్, దర్శకత్వం: అశోక్ తేజ, డీవోపీ: సౌందర్ రాజన్ ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్.

# డైస్ ఆర్ట్ ఫిల్మ్స్ తెలుగోడి బీట్ సాంగ్ లాంచ్

డైస్ ఆర్ట్ ఫిల్మ్స్ ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు నోయెల్ తెలుగోడి బీట్ సాంగ్ లాంచ్ ఈవెంట్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, విద్యార్థులు పాల్గొని ఈ వేడుకను మరింత ప్రత్యేకంగా చేశారు. ఈ వేడుకలో నోయెల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. డైస్ ఆర్ట్ ఫిల్మ్స్ తరఫున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మీ ప్రేమ, ప్రోత్సాహం లేనిదే ఈ కార్యక్రమం సాధ్యం కాలేదు. డైస్ ఆర్ట్ ఫిల్మ్స్ టీమ్ హర్షడైస్, మనస్వి రాజేష్ కన్నా మాట్లాడుతూ, నోయెల్ సాంగ్ ఈవెంట్ భారీ విజయాన్ని సాధించింది. దీన్ని మర్చిపోలేని విధంగా చేసినందుకు నా జెఎన్ఎఎఫ్ఎయు విద్యార్థులకు మరియు అతిథులకు ధన్యవాదాలు. నోయెల్ తన అద్భుతమైన ప్రదర్శనకు మరియు మాతో చేరినందుకు మా అతిథులకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమం జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అందరికీ ధన్యవాదాలు. ఈ ఈవెంట్‌ని హోస్ట్ చేసి అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చే అవకాశం లభించినందుకు థ్రిల్‌గా ఉన్నాను. ఇది సంగీతం, నవ్వు మరియు జ్ఞాపకాలతో నిండిన రాత్రి, మేము ఎప్పటికీ ఆదరిస్తాము. మరోసారి, ఈ ఈవెంట్‌ను ఇంత ప్రత్యేకంగా చేసినందుకు మీలో ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో రాహుల్ సిప్లిగంజ్, దేత్తడి హారిక, సిద్దు రెడ్డి కందకట్ల, మెహబూబా, ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ నోయల్ మాట్లాడుతూ.. సాంగ్ చాలా బాగా వచ్చిందని, ఇంత బాగా రావడానికి కారణం అయినా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ పాటకు పని చేసిన డిఓపి భార్గవ్ అత్యద్భుతమైన విజువల్స్ అందించాలని, పాటలో స్టన్నింగ్ విజువల్స్ ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే కొరియోగ్రాఫర్ సుభాష్ మాస్టర్ డాన్స్ చాలా బాగా కంపోజ్ చేశారని తెలిపారు. ఇక ఈవెంట్ కు రాహుల్ సిప్లి గంజ్ రావడం ఎంతో ప్రత్యేకమన్నారు. తన పాటలు మాత్రమే కాకుండా వేరే వాళ్ళ పాటల్లో యాక్ట్ చేశాను అంటే అది రాహుల్ సిప్లిగంజ్ పాటే అని గుర్తు చేసుకున్నారు. ఇక భవిష్యత్తులో కూడా రాహుల్ సిప్లిగంజ్ తో తప్ప ఏ ఒక్కరితో కొలాబరేట్ అవ్వను అన్నారు. ఈవెంట్‌కు వచ్చిన మహబూబా, హారిక కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇక ఈ పాట అందరికీ నచ్చుతుందని డిసెంబర్ 31, సంక్రాంతి పండుగలకు దుమ్ము రేపుతుందని తెలిపారు.



# ఎయిర్ ఫ్రయర్ మంచిదే!



బయట కాలుష్య తీవ్రత గురించీ, దానితో వచ్చే అనారోగ్య సమస్యల గురించి తెలుసు. మరి ఇంట్లోని కాలుష్యం మాటేంటి... అంటే ఇంటి కాలుష్యం పెరగడానికి ప్రధాన కారకాలు,

మన వంటింట్లోంచి వెలువడే హానికారక వాయువులేనట. అందులోనూ మనం వండే పద్ధతులు కూడా ఇంటి కాలుష్యాన్ని పెంచు తున్నాయని అంటోంది యూకేకి చెందిన బర్మింగ్‌హామ్ జ్యూనివర్సిటీ అధ్యయనం. నూనెలో ఎర్రగా వేయించిన వేపుళ్లు తింటే, అవి మన ఆరోగ్యానికి హానిచేస్తాయని తెలుసు. కేవలం ఆ వంటకాలు మాత్రమే కాదు, వాటి నుంచి వెలువడే ఓసీ(వొలైటెల్ కాంపౌండ్స్) కూడా మన ఆరోగ్యానికి హానిచేస్తాయట. ఈ వీఓసీ కణాల క్యాన్సర్, ఆస్తమా, ఇతర శ్వాసకోశ సమస్యలు రావడానికి కారణం. అలాగని వంట వండు కోకుండా ఉండలేం కదా అంటారా... అదీ నిజమే! అన్నిటికీ డీప్ ఫ్రై చేయకపోవడమే మంచిదట. ఒక వేళ చేయక తప్పదంటే, గ్యాస్ స్టవ్ అవెన్ల కన్నా ఎయిర్ ఫ్రయర్ లో మేలని ఈ అధ్యయనం చెబుతోంది. గ్యాస్, అవెన్‌లతో తాజా ఎయిర్ ఫ్రయర్లలో వంటలు చేసినప్పుడు తక్కువ మోతాదులో వీఓసీలు వెలువడు తున్నాయి. □

# చూపు లేకున్నా మహిళలకు ఉపాధి కల్పిస్తూ..



అదొక హాలు, 2030మంది మహిళలు వరుసగా హాజరై వెయ్యప్పం అనే స్వీటు తయారు చేస్తున్నారు. వాళ్ల మధ్యలో ఒకామె కళ్లు మూసుకుని నిర్వహణ బాధ్యతలు చేపడుతోంది. అలాగని కంటిచూపు లేదని కాదు, పాక్షికంగా చూడగలదామె అయితే ఆ చూపు మరెన్నాళ్లు ఉండదని తెలిసి అంధత్వం వస్తే పనెలా చేయాలో ముందుగానే సాధన చేస్తోంది. ఆ తర్వాత ఆమె చూపు పూర్తిగా పోయింది. అయితే, ఆమె వ్యాపార లాభాల బాట పట్టింది. తోటి మహిళలకు ఉపాధి కల్పిస్తూ కోట్ల ఆదాయాన్ని అందుకుంటున్న కేరళకు చెందిన జాస్మిన్ స్ఫూర్తిదాయకమైన కథ ఇది.

పైళ్లైన ఏడాదికే అఖిల్ పుట్టాడు. జాస్మిన్, అజీ దంపతులకు. 5 సంతోషం ఎంతో కాలం నిలవలేదు. సెరెబ్రలాల్సీ బాధితుడని తెలిసి చలించిపోయారా భార్యాభర్తలు కొడుకు కోసం వాళ్ల తిరగని లేరు. చేయించని వైద్యం లేదు. అయినా కొడుకు ఆరోగ్యపరిస్థితిలో మార్పు రాలేదు. ఇది చాలద న్నట్లు అనుకోకుండా జాస్మిన్‌కు కళ్ల సమస్య మొదలైంది. అబిల్కి అప్పుడు రెండేళ్లు. ఓరోజు అకస్మాత్తుగా నా చూపు మసకబారింది. అదే తగ్గుతుందనుకున్నా రోజులు గడుస్తున్నకొద్దీ చూపు మరింత మందగించింది. ఆసుపత్రికెళ్తే ఇదో నరాల సంబంధిత వ్యాధి అన్నారు. చికిత్స లేదనీ క్రమేణా నా చూపు దూరమవుతుందనీ డాక్టర్లు చెప్పేసరికి తల్లడిల్లిపోయా. అబిల్కు నేనున్నంతకాలం తోడుగా ఉండాలనుకున్నా. నేను అంధురాలినైతే నా బిడ్డనెలా సంరక్షించగలననే బాధ మొదలైంది. ఏం తెలియని స్థితిలో ఉండిపోయానని గుర్తు చేసుకుంటుంది జాస్మిన్

**వెనుతిరిగి చూడలేదు....** మానసిక వేదన నుంచి బయటపడాలంటే మెదడుకి ఏదైనా పని చెప్పాలంటూ జాస్మిన్ తెలిసిన ఒక ఆయన సలహా ఇచ్చారు. డిగ్రీ పూర్తిచేసిన జస్మిన్ ఏదైనా ఉద్యోగం చేయాలనున్నా అనారోగ్యంతో ఉన్న కొడుకు, మంచానికి పరిమితమైన అత్తగారిని వదిలి బయటకు వెళ్లలేని పరిస్థితి. ఆ ఇద్దరినీ చూసుకుంటూనే ఇంట్లోనే ఏదైనా చేయాలనుకుంది. అలా వచ్చిన ఆలోచనే చెయ్యప్పం స్వీటు తయారీ ఆలయాల్లో, వివాహాది శుభకార్యాల్లో దిన్నెక్కువగా వడ్డిస్తారు. దీంతో ఇంట్లోనే కొద్దిమొత్తంలో చేసి తెలిసినవారికి, స్నేహితులకూ పంపించా అందరికీ నచ్చింది. దాంతో మరికొన్ని వేసి మావారి కిరాణా దుకాణంలో ఉంచితే రెండు గంటల్లో అమ్ముడు పోయాయి. నాపై వాకు నమ్మకం వచ్చింది. అలా 2005లో 'అప్పూన్ ఫుడ్స్' ప్రారంబించా ఆర్డర్లు మొదలయ్యాయి. అంతలో తీవ్రమైన కంటినొప్పి, కొన్నాళ్లు తయారీ నిలిపే చూపు క్రమేణా తగ్గిపోతున్నట్లు గుర్తించా. నాకు 'రెటినిటిస్ పిగ్మంటోసా' దశలో ఉన్నట్లు తెలిసింది. త్వరలోనే పూర్తిగా చూపు కోల్పోతానని అర్థమైంది. ఈలోపే ఏదైనా సాదించాలని తిరిగి స్వీట్లు తయారీ ప్రారంబించా అయితే ఈసారి కళ్లు మూసి పనిచేయడం సాధన చేశా. పూర్తిగా చూపు పోయాక ఇది పడుకున్నా తర్వాత పూర్తిగా కంటి చూపు పోయింది. అప్పటికి పెళ్లిళ్ల ఆలయాలూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ స్వీట్ల విక్రయాలు పెరిగేలా కష్టపడ్డా 30మందికి ఉపాధి కప్పిస్తున్నానప్పుడు. నెలకు 50 వేల నెయ్యప్పం స్వీట్లు అర్డర్లు వస్తాయి. కొన్నిసార్లు అది వేలల్లోనూ ఉంటుంది. కోటిరూపాయలకుపైగా ఆదాయాన్నీ అందుకుంటున్నాం అంటోన్న జాస్మిన్... వంటకు కావాల్సిన పిండి నుంచి ప్యాకింగ్ వరకు చూపు లేకుండానే చక్కబెట్టేయగలదు. నష్టాలెదురై నప్పుడు రకరకాల పాడుల తయారీతో సిబ్బందికి ఆర్థిక కష్టం రాకుండా కాపాడిందేవి అంతేకాద కాలేజీలకెళ్లి స్ఫూర్తి ప్రసంగాలూ ఇస్తోంది. తనవల్ల మరొకరు స్ఫూర్తి పొందుతున్నారంటేనే చాలా గర్వంగా అనిపిస్తుందంటుందేమో. □

## తిరుప్పావై
## 7వ పాశురము



కీశుకీశెన్దెంగుమ్ ఆనై చ్చాత్తన్,
కలన్దు
పేశిన పేచ్చరవమ్ కేట్టిలైయో
పేయెప్పెణ్ణే
కాశుమ్ పిఱప్పుమ్ కలకలప్ప
కైపేర్తు,
వాశనఱుంగుళల్ ఆయిచ్చియర్,
మత్తినాల్
ఓశైప్పడుత్తత్తయిరరవమ్
కేట్టిలైయో !
నాయగప్పెణ్ పిళ్లాయ్ !
నారాయణన్ మూర్తి,
కేశవన్పైపాడవుమ్ నీకేట్టే
కిడత్తియో
తేశముడైయాయ్! తిఱవేలో
రెమ్బావాయ్

పగలు గూట్లో ఉండబోమని తెలిసిన భరద్వాజ పక్షులు కీచుకీచుమని ఒకదానితోనొకటి మాటలాడుచున్న ధ్వని వినవస్తున్నది. గోపికలు పెరుగు చిలుకుతున్నప్పుడు వాని చేతి గాజులు మరియు ఆభరణముల చప్పుడు విని పిస్తూ మరియు పూలతోనున్న కొప్పుముడి విడివడుటచే సువాసన అంతటా వ్యాపించుచున్నది. కేశియను రాక్షసుని చంపిన సర్వ పదార్థములయందు లోపల మరియు వెలు పల వ్యాపించియున్న కృష్ణరూపమున అవతరించిన ఆ సర్వేశ్వరుని కీర్తించుచున్న ధ్వని వినవస్తున్నది.లోపలనున్న గోపికను పిచ్చిపిల్లాయని, నాయకు రాలాయని బ్రహ్మతేజస్సు కలదానా అని పొగడుతు తెల్లవా రిందని తెలుపుతూ తలుపుతీసి తమతో కలవమని వెలుపల నున్న గోపికలు మేల్కొలుపుతున్నారు.

ఫలం :"తేజస్సు, వర్చస్సు కలుగుతుంది"

## రంగవల్లి





ఎం. హారతి
కల్లూరిపల్లి,
నెల్లూరు

15 చుక్కలు
1 వరకు
సరిచుక్కలు





-సాయి శరణ్య
కె.ఆర్.ఆర్ హిల్స్
హైద్రాబాద్

18 చుక్కలు
4 వరుసలు
ఇటు అటు వదిలి
4 వరకు

## చెలి చిట్కా

- ♦ పసుపునీరును వారానికి ఒకసారి తాగ్రటంవలన ఒంట్లోని వేడిని రక్తాన్ని శుద్ధిచేస్తుంది.
- ♦ వర్షాకాలంలో పాదాలు8నేఅని ఒరుసుకుపోయి బాధకుగురిచేస్తాయి పసుపురాసుకుంటే పాదాలు ఒరుసుకుపోవటం తగ్గుతుంది.
- ♦. పసుపురాసుకుంటే యాంటీ సెప్టిక్‌గా పనిచేసి క్రిములను నివారిస్తుంది. శరీరం మీద ఏరనపడిన దుదరదతో బాధపడు తుంటే పసుపు వేపాకునూరి

## క్యారమెట్ పుడ్డింగ్

**కావలసినవి:** చిక్కటి పాలు రెండు కప్పులు, కస్టర్డ్ పౌడర్ రెండు స్పూన్లు, పంచదార అర కప్పు, వెనీలా ఎక్స్‌ట్రా ట్రాక్ట్ చెంచా, యోగర్ట్ కప్పు, వెనీలా ఎసెన్స్ అర చెంచా

**తయారీ:** నాన్స్టిక్ పాన్లో పంచదార, కొన్ని నీళ్లు పోసి, మరిగించి క్యారమెల్ తయారు చేయాలి. బంగారు రంగులోకి మారాక.. మరో పాత్రలోకి తీసుకోవాలి. పాలు, యోగర్ట్, కస్టర్డ్ పౌడర్, వెనీలా ఎసెన్స్‌లను ఒకసారి గ్రైండ్ చేసి ముందు సిద్ధం చేసిన క్యారమెల్ ఉన్న పాత్రలో పోయాలి. దీన్ని



సుమారుగా అరగంట సేపు ఆవిరి మీద ఉడికించాలి. చల్లారాక మూడు గంటలు ఫ్రిజ్లో ఉంచాలి. అంతే నోరూరించే క్యారమెట్ పుడ్డింగ్ రెడీ..



## క్రిస్మస్ స్నోఫ్లేక్స్

ఇంటి ముందు స్టార్స్.. ఇళ్లల్లో క్రిస్మస్ ట్రీ.. సందడే సందడి. ఎప్పట్లాగే శాంటాక్లాజ్ అనేక కానుకలు తెస్తున్నాడు. మీరూ మీ వాళ్లకోసం డోనటన్స, కేక్స్, కుకీస్ లాంటి వంటలతో పసందైన విందు చేసేందుకు సిద్ధమయ్యే ఉంటారు. ఈ పండుగ మరింత సంతోషాలు పంచాలంటే ఈ ప్రత్యేక రెసిపీలు ప్రయత్నించండి.

## క్రంచీ కుల్‌కుల్స్

**కావలసినవి:** మైదాపిండి రెండు కప్పులు, ఉప్మారవ్వ అర కప్పు, పంచదార పొడి కప్పున్నర, కొబ్బరి పాలు కప్పున్నర, ఉప్పు పావు చెంచా, నెయ్యి పావు కప్పు, నూనె వేయించేందుకు సరిపడా

తయారీ: ఒక పాత్రలో మైదాపిండి, రవ్వ, కరిగిన నెయ్యి, పంచదార పొడి, కొబ్బరి పాలు, ఉప్పు వేసి కలపాలి. మెత్తగా అయ్యేదాకా మళ్లీ మళ్లీ కలిపి, శుభ్రమైన తడి వస్త్రం చుట్టి, అరగంట సేపు పక్కనుంచాలి. ఈ పిండిని చిన్నచిన్న ఉండలుగా చేసుకోవాలి. ఒక్కో బాల్నూ కుల్కుల్ రోలర్ మీద దొర్లించి, వెడల్పుగా అయ్యాక.. రెండు అంచులనూ మెల్లగా కలిపేసి ట్రేలో వేయాలి. రోలర్ లేదంటే ఫోర్క్, లేదా కొత్త దువ్వెన సాయంతో చేయొచ్చు. అన్నీ అయ్యాక కడాయిలో నూనె కాగనిచ్చి, బంగారు రంగు వచ్చేదాకా వేయిస్తే సరిపోతుంది. రుచికరమైన కరకర లాడే కుల్కుల్స్ రెడీ: ఇవి చల్లారాక.. గాలి చొరబడని డబ్బాలో ఉంచితే రెండు వారాలు నిలవుతాయి.



## బెబింకా.

**కావలసినవి:** మైందాపిండి-పావుకిలో,కోడిగుడ్లు-10 పంచాదా- అర కిలో, కొబ్బరి పాలు-గ్లాసు, జాజికాయ పొడి- చిటికెడు. నెయ్యి-పావు కప్పు.

**తయారీ :** ఒక పాత్రలో మైదాపిండి కోడిగుడ్ల సొన, పంచదార, కొబ్బరి పాలు, జాజికాయ పొడి, చెంచా నెయ్యి వేసి బాగా కలపాలి. అవెన్‌లో



పెట్టదగిన అడుగునకాస్త నెయ్యి రాయాలి. దాని మీద తయారు చేసుకున్న పిండిలో సంగం వేసి, సమంగా సర్ది,ర గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేదాకా బేక్ చేయాలి. మిగిలిన పిండిని కూడా ఇలాగే బేక్ చేయాలి. చల్లారాక స్లైసులుగా కట్ చేసి వడ్డించండి.

## జింజర్‌బ్రెడ్ స్నోఫ్లేక్స్ ..

**కావలసినవి:** మైదాపిండి 2 కప్పులు, అల్లం ముద్ద ఒకటిన్నర చెంచా, లవంగాల పొడి, దాల్చినచెక్క పొడి, బేకింగ్ సోడా, బేకింగ్ పౌడర్, జాజికాయ పొడి, ఉప్పు అర చెంచా చొప్పున, నూనె తగినంత, పంచదార పొడి రెండున్నర కప్పులు, సోయా మిల్క్, బెల్లం పాకం పావు కప్పు చొప్పున, ఎగ్ రీప్లేసర్ టేబుల్ స్పూన్, నిమ్మరసం ఒకటిన్నర చెంచా, ఆల్మండ్ ఎక్స్‌ట్రా ట్రాక్ట్ చెంచా, పంచదార ఐదున్నర కప్పులు, ఫుడ్ కలర్ చిటికెడు



**తయారీ:** ఒక పాత్రలో మైదాపిండి, అల్లం ముద్ద, లవంగాల పొడి, దాల్చినచెక్క పొడి, బేకింగ్ సోడా, బేకింగ్ పౌడర్, జాజికాయ పొడి, ఉప్పు, నూనె, పంచదార పొడి వేసి ఎలక్ట్రిక్ మిక్సర్తో మూడు నిమిషాలు బీట్ చేయాలి. సోయా మిల్క్ పోసి మరోసారి బీట్ చేయాలి. ఈ పిండిని రెండు భాగాలుగా చేసి.. పాలిథిన్ కవర్ చుట్టి మూడు గంటలు ఫ్రిజ్‌లో ఉంచాలి. అవెన్ను 350 డిగ్రీ స్థాయి వరకూ ప్రీహీట్ చేయాలి. పిండిని కాస్త మందమైన రొట్టెల్లా వచ్చేట్టు.. చపాతీకర్రతో రోల్ చేయాలి. వాటిని కుకీ కటర్స్తో నచ్చిన ఆకృతుల్లోకి కట్ చేసి., బేకింగ్ షీట్ మీద అమర్చాలి. అలా అన్నీ సిద్ధమయ్యాక.. అవెన్లో బేక్ చేయాలి. ఫ్లేక్స్ సైజు, మందాలను బట్టి 8 నుంచి 12 నిమిషాలు పడుతుంది. ఇవి చల్లారేలోపు.. ఒక పాత్రలో ఎగ్ రీప్లేసర్ పొడి, కొన్ని నీళ్లు పోసి.. నాలుగు నిమిషాలు బీట్ చేయాలి. అందులో నిమ్మరసం, ఆల్మండ్ ఎక్స్‌ట్రా ట్రాక్ట్, పంచదార, ఫుడ్ కలర్ వేసి మెత్తగా అయ్యేదాకా కలపాలి. దీన్ని కోన్లో వేసి కుకీస్ మీద నచ్చిన డిజైన్లు వేయాలి. అంతే.. సూపర్ స్నోఫ్లెక్స్ రెడీ:

## గ్వావా చీజ్

**కావలసినవి:** జామకాయలు కిలో, పంచదార అర కిలో, ఫుడ్ కలర్ చిటికెడు, నిమ్మరసం రెండు చెంచాలు, నెయ్యి మూడు చెంచాలుతయారీ: జామకాయలను కడిగి, తుడిచి నాలుగు భాగాలుగా కోయాలి. గింజలను తీసేసి, చిన్న ముక్కలుగా కోయాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో ఈ ముక్కలు వేసి, కొన్ని నీళ్లు పోసి మూత పెట్టి ఉడికించాలి. మెత్తగా మగ్గిన తర్వాత రెండు చెంచాల నెయ్యి, పంచదార, నిమ్మరసం కలపాలి. ఇంకో రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉడికించి, దించాలి. ఒక ప్లేటులో మిగిలిన నెయ్యి రాసి జామకాయ మిశ్రమాన్ని సమంగా సర్దాలి. ముక్కలుగా కోసి గాలి చొరబడని పాత్రలో నిలవచేసుకోవాలి. ఈ గ్వావా చీజ్ డిజర్ట్ ఎంత రుచిగా ఉంటుందో, అంత ఆరోగ్యం కూడా.



## వహ్వా అనిపించే చాక్లెట్ బ్రౌనీస్

**కావలసినవి..** కోడిగుడ్లు 6, పంచదార పొడి 400గ్రా, మైదా 250గ్రా, కోకో పౌడర్ 50వెనీలా ఎసెన్స్ చెంచా, డార్క్ చాక్లెట్ 150గ్రా, వెన్న 300గ్రా

**తయారీ..** చాక్లెట్ను చిన్న ముక్కలుగా కట్ చేసి, చిన్న పాత్రలో వేయండి. ఆ పాత్రను మరుగుతున్న నీళ్లలో ఉంచి చాక్లెట్‌ను కరిగించండి. అది చల్లారాక వెన్న జతచేసి బాగా కలప కోడిగుడ్లలో పంచదార పొడి, వెనీలా ఎసెన్స్ వేసి నురగ వచ్చేదాకా బీట్ చేయాలి. అందులో చాక్లెట్ మిశ్రమం జతచేసి కలియబెట్టాలి. తర్వాత జల్లించిన మైదా, కోకో పౌడర్ కూడా జోడించి.. కట్ అండ్ ఫోల్డ్ మెథడ్‌లో స్పాటులాతో అంతా కలిసేలా కలపాలి. మోల్డ్ బటర్ పేపర్ ఉంచి దాని మీద చాక్లెట్ మిశ్రమం పోసి నెమ్మదిగా తడితే.. లోపల బుడగలు ఉంటే పోతాయి. అవెన్ను ప్రీహీట్ చేసి, కేక్ మోల్డ్ ఉంచాలి. 180 డిగ్రీ దగ్గర 40 నుంచి 50 నిమిషాలు బేక్ చేసుకోవాలి. బయటకు తీసి, పూర్తిగా చల్లారే దాకా మోల్డ్‌లోనే ఉంచాలి. తర్వాత అంచులని తీసేసి ముక్కలుగా కట్ చేసుకోండి. వీటిని ఐస్క్రీమ్తో తింటే. మరింత రుచిగా ఉంటాయి. □




మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్,
డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్- 80.
Gmail: cheli@
vaartha. com

# శిరోజాలకు శీతకాలం మాస్కులు !

వారానికి మూడుసార్లు తలకు నూనె మసాజ్, అపై స్నానం అంటూ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా... చలిగాలుల ప్రభావం నుంచి తప్పించుకోలేం. ఈ సీజన్‌లో మాడు పొడిబారి చుండ్రు, శిరోజాలు రాలడం వంటి సమస్యలు లేవు. కొన్ని ప్రత్యేక మాస్కులతో వీటికి పరిష్కారాలు, అదనపు ప్రయోజనాలనూ పొందొచ్చు.

**ఉల్లిరసంతో....** ముందుగా పావుకప్పు ఉల్లి రసానికి రెండు చెంచాల కొబ్బరినూనె కలిపి తలకు పట్టించాలి. ఆపై అరగంట ఆరనిచ్చి తలస్నానం చేయాలి. ఇది కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచి జుట్టు పెరుగుదలకు తోడ్పడుతుంది. ఉల్లిలోని సల్ఫర్ కొలాజెన్ ఉత్పత్తికి శిరోజాలను ఒత్తుగా అయ్యేలా చేస్తుంది. చుండ్రుకు కారణమయ్యే బాక్టీరి యాతో పోరాడటా నికీ... తోడ్పడు తుంది. ఇందులోని యాంటీఆక్సి డెంట్లు మాడుపై మృత కణాలను తొలగించి దురద, ఇరిటేషనన్ను తగ్గిస్తాయి. చుండ్రు రాకుండా నివారి స్తాయి. మడుపై రక్తప్రసరణను మెరుగుపరిచి శిరోజాలను సంరక్షి స్తాయి.



**పెరుగుకు ఇవి కలిపి...** గంటసేపు నీటిలో నానబెట్టిన రెండుచెంచాల మెంతుల్లో నాలుగైదు వేప ఆకులు వేసి మెత్తగా పేస్టులా మిక్సీ పట్టుకోవాలి. ఇందులో రెండు టేబుల్‌స్పూన్ల పెరుగు వేసి కలిపిన మిశ్రమాన్ని మాడుకు పూతలా వేయాలి. అరగంట తర్వాత స్నానం చేస్తే చాలు. లేదా రెండు చెంచాల పెరుగుకు చెంచా తేనె కలిపి మాడుకు పట్టించి 1015 నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. అంతేకాదు, మూడు టేబుల్స్పూన్ల ఉసిరిపొడికి చెంచా పెరుగు, తగినన్ని నీటిని కలిపిన మిశ్రమాన్ని మాడుకు పట్టించి 20 నిమిషాల తర్వాత స్నానం చేస్తే చాలు. పెరుగులోని ప్రొటీన్లు, జింక్, ఫ్యాటీయాసిడ్లు, బి విటమిన్ మాడుపై చర్మాన్ని తేమగా ఉంచి చుండ్రు నివారణకు తోడ్పడతాయి. జుట్టుకు సహజమైన కండిషనర్గా, మాయిశ్చరైజర్గానూ పనిచేస్తుంది.

**కలబందతో....** రెండు టేబుల్స్పూన్ల చొప్పున కలబంద గుజ్జు, నిమ్మరసం తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమంలో నాలుగైదు చుక్కల ఆలివ్ నూనె వేసి మాడుకు పట్టించి ముప్పావు తర్వాత తలస్నానం చేయాలి. విటమిన్లు, ఖనిజలవణాలు, అమైనోయాసిడ్స్ మెండుగా ఉన్న ఈ మిశ్రమం మాడుకు సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌గా పనిచేసి తేమగా ఉంచుతుంది. చుండ్రును దరి చేరనివ్వదు. □

## సొరకాయతో వైద్యం

- ★ పచ్చి సొరకాయ రసం తల్లిపాలతో సమానం.
- ★ టిబి వ్యాధి గలవారికి సొరకాయ రసాన్నిస్తే దగ్గుతగ్గి బరువు పెరుగుతారు.
- ★ పచ్చిసొరకాయ రసంలో కొద్దిగా తేనెకలిపి తీసుకుంటే కడుపులో మంట తగ్గటమే కాకుండా గొంతు సంబంధబాధలు కూడా తగ్గుతాయి.
- ★ సొరకాయరసం మూత్రసంబంధ వ్యాధులను నివారి స్తుంది.



# టెస్టు మ్యాచ్‌ల్లో థ్రిల్లింగ్ మూమెంట్లు



## 100 కంటే తక్కువ స్కోరుకీ టీమ్స్ పాట్లు

**న్యూఢిల్లీ:** దాదాపు 150 సంవత్సరాల సుదీర్ఘ టెస్ట్ క్రికెట్‌చరిత్రలో అద్భుతమైన పోరాటాలు ఉన్నాయి. ముఖ్యంగా నాలుగో ఇన్నింగ్స్‌లో టీమ్‌లు అతి తక్కువ స్కోర్‌ని కాపాడుకున్న థ్రిల్లింగ్ మూమెంట్స్ చాలానే ఉన్నాయి. ఇప్పటి వరకు టెస్ట్ క్రికెట్‌లో 150 కంటే తక్కువ స్కోర్‌ని ఆయా టీమ్‌లు 19 సార్లు కాపాడుకున్నాయి. వీటిలో కేవలం రెండు సార్లు మాత్రమే ఒక జట్టు 100 కంటే తక్కువ లక్ష్యాన్ని కాపాడుకుంది. ఈ రెండు అరుదైనరికార్డులు 118 సంవత్సరాల నుంచి చెక్కు చెదరకుండా ఉన్నాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య 1882లో ఓవల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ క్రికెట్ చరిత్రలో చాలా పాపులర్. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 63 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లాండ్ బౌలర్ ఫ్రెడరిక్ స్పోఫోర్త్ ఏడు వికెట్లతో చెలరేగాడు. తర్వాత ఇంగ్లాండ్ 101 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా కేవలం 122 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంగ్లాండ్‌కు 512తో శుభారంభం చేసినా, ఆసీస్ బౌలర్ స్పోఫోర్త్ మరో మ్యాజిక్ స్పెల్ అందిం చాడు. ఏడు వికెట్లు తీసి ఇంగ్లాండ్‌ను 77 పరుగులకు ఆలౌట్ చేయడంతో ఆస్ట్రేలియా ఏడు పరుగుల తేడాతో గెలిచింది. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యంత స్వల్ప లక్ష్యం కాపాడుకున్న జట్టుగా ఆసీస్ రికార్డు సృష్టించింది.

ఇక జింబాబ్వేతో 2000లో స్పెయిన్‌లో జరిగిన సిరీస్ మొదటిటెస్టులో వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 187, రెండో ఇన్నింగ్స్‌లో 147 పరుగులు చేసింది. జింబాబ్వేకు విండీస్ 99 పరుగుల లక్ష్యాన్ని నిర్దే శించింది. దీంతో మ్యాచ్‌పై విండీస్ ఆశలు వదులు కుంది. అయితే 4వ ఇన్నింగ్స్‌లో జింబాబ్వే బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలింది. గ్రాంట్ ఫ్లవర్ 26 పరుగులు తప్ప, ఎవరూ రెండంకెల స్కోర్‌కు చేరు కోకపోవడంతో 63 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో వెస్టిండీస్ 35 పరుగుల తేడాతో గెలిచింది. ముంబయి వేదికగా 2004లో ఆసీస్‌తో జరిగిన టెస్టులో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 104 పరుగులకే ఆలౌటైంది. ఆస్ట్రేలియా 99 పరుగుల ఆధిక్యం సాధించింది. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 205 పరుగులకే ఆలౌటైంది. ఆసీస్ ముందు 107 పరుగుల స్వల్పలక్ష్యం ఉంది. కానీ భారత స్పిన్నర్లు ఆసీస్‌ని ముప్పతిప్పలు పెట్టారు. ఆస్ట్రేలియాను 93 పరుగులకే ఆలౌట్ చేశారు. ఫలితంగా భారత్ 13 పరుగుల తేడాతో విజయం అందుకుంది. కాగా 1887 సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో కేవల 45 పరుగులకే ఆలౌటైంది. ఆస్ట్రేలియా 119పరుగులు చేయ గలి గింది. కీలకమైన 74పరుగులఆధిక్యాన్ని పొందింది. అయితే ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 184 పరు గులుచేసి, ఆస్ట్రేలియాకు 111 లక్ష్యాన్ని నిర్దేశిం చింది. ఆస్ట్రేలియా ఓదశలో 584తో లక్ష్యాన్ని అందుకునేలా కనిపించింది. ఇంగ్లాండ్ బౌలర్ బిల్లీ బర్న్స్ అసాధారణమైన బౌలింగ్‌తో ఆరు వికెట్లు పడగొట్టి, ఆస్ట్రేలియాను 97 పరుగులకే ఆలౌట్ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. 1896లో ఆస్ట్రేలియా మ్యాచ్‌లో ఇంగ్లాండ్ తొలిఇన్నింగ్స్‌లో 26 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని పొందింది. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 84 పరుగులకే ఆలౌటైంది. మొత్తానికి 4ఇన్నింగ్స్‌లోఆసీస్‌ముందు 111 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అయితే ఆస్ట్రేలియా అనూ హ్యంగా 44 పరుగులకే కుప్పకూలింది. ఇది టెస్ట్ క్రికెట్‌లో వారి మూడో అత్యల్ప స్కోరు. ఫలితంగా ఇంగ్లాండ్ 66 పరుగులతో అద్భుత విజయాన్ని అందుకుంది.




## జాతీయ ఆర్చరీలో.. స్వర్ణాలతో మెరిసిన ధీరజ్, దీపిక

**న్యూఢిల్లీ:** ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ధీరజ్, దీపికాకు స్వర్ణ పతకాలు దక్కాయి. ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్ జాతీయ సీనియర్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. పారిస్ ఒలింపిక్స్‌లో మెరుగైన ప్రదర్శన కనబర్చినా పతకం సాధించలేకపోయిన ఈ ఆంధ్ర ఆర్చర్ జాతీయ టోర్నీలో పెద్దగా పోటీ ఎదుర్కోకుండానే స్వర్ణం గెలుచుకున్నాడు. జంషెడ్‌పూర్‌లో జరిగిన రికర్వ్ సింగిల్స్ ఫైనల్లో ధీరజ్ 6-2తో హరియాణాకు చెందిన దివ్యాన్స్‌చౌదరిపై విజయంసాధించాడు. తొలి రెండుసెట్‌లలో వెనుక బడిన ధీరజ్ ఆతర్వాత పుంజుకుని అదరగొట్టాడు. ఉత్తరాఖండ్‌కు చెందిన అతుల్ వర్మ కాంస్యం గెలుచుకున్నాడు. ఇక మహిళల విభాగంలో నాలుగుసార్లు ఒలింపియన్ దీపికా కుమారి ఛాంపియన్‌గా నిలిచింది. పారిస్ ఒలింపిక్స్‌లో తన సహచర ఆర్చర్ అకింత భకత్‌పై విజయంతో దీపికా కుమారి పసిడి పతకం కైవసంచేసుకుంది. ఫైనల్లో దీపిక 6-2తో అంకితపైగెలిచింది. సిమ్రన్‌జీత్ కౌర్‌కు కాంస్యం దక్కింది. మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లోనూ దీపిక స్వర్ణం గెలిచింది. ఫైనల్లో పీఎస్పీబీ 6-2తో పంజాబ్ టీమ్‌పై విజయం సాధించింది.

## ఇండియన్ సూపర్ లీగ్‌లో.. గోవా హ్యాట్రిక్ విజయం

### 2-1తో మోహన్ బగాన్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)-2024లో గోవా జట్టు హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. పనాజీలో జరిగిన పోరులో గోవా ఫుట్ బాల్ క్లబ్ 2-1 గోల్స్ తేడాతో మోహన్ బగాన్‌పై గెలుపొందింది. గోవాజట్టు తరఫున బ్రిసన్ ఫెర్నాండెజ్ (12వ నిముషం, 68వ నిమిషాల్లో) డబుల్ గోల్స్‌తో విజృంభించగా, మోహన్ బగాన్ జట్టు తరఫున దిమిత్రి పెట్రాటస్ (55వ నిమిషంలో) ఏకైక గోల్ చేశాడు. మ్యాచ్ ఆరంభం నుండి ఇరు జట్లు హోరాహోరీగా తలపడగా, మోహన్ బగాన్ జట్టు 59 శాతం బంతిని తమఆధీనంలో పెట్టుకుని మూడుసార్లు ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై దాడి చేసి ఒక గోల్ నమోదు చేసింది. అదేసమయంలో 5 సార్లు ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై దాడి చేసిన గోవా జట్టు అందులో రెండుసార్లు సఫలమైంది. లీగ్‌లో ఇప్పటి వరకు 12మ్యాచ్‌లు ఆడిన గోవాజట్టు 6విజయాలు, 2 పరాజయాలు, 4 డ్రాలతో 22 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. మోహన్ బగాన్ జట్టు 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు, 2 పరాజయాలు, 2 డ్రాలతో 26 పాయింట్లు సాధించి టేబుల్ టాపర్‌గా కొనసాగుతోంది.



## ఆసియా ఛాంపియన్‌షిప్‌లో.. జ్యోస్నకు స్వర్ణం

**న్యూఢిల్లీ:** భారత్ యువ వెయిట్ లిఫ్టర్ జ్యోస్న సబర్ ఆసియా యూత్ ఛాంపియన్‌షిప్‌లో పసిడి పతకంతో మెరిసింది. ఖతర్ వేదికగా ప్రారంభమైన ఈ ఛాంపియన్‌షిప్‌లో జ్యోష్న 40 కేజీల విభాగంలో రికార్డు బరువు ఎత్తి స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. జ్యోష్న 135 కేజీలు ఎత్తి రికార్డు బద్దలు కొట్టడంతో పాటు, వరల్డ్ రికార్డుకు ఒక కేజీ దూరంలో నిలిచింది. స్నాచ్‌లో 60 కేజీలు ఎత్తిన జ్యోష్న, క్లీన్ అండ్ జెర్క్‌లో 75 కిలోలు ఎత్తింది. 45 కేజీల విభాగంలో పాయల్ 155 కేజీల (70 స్నాచ్+85 క్లీన్ అండ్ జెర్క్) బరువెత్తి కాంస్య పతకం కైవసం చేసుకుంది. ఇక బాలుర 49 కేజీల విభాగంలో బాబులాల్ 197 కేజీల (88 స్నాచ్+109 క్లీన్ అండ్ జెర్క్) బరువెత్తి కాంస్యం గెలుచుకున్నాడు.

## ప్రొకబడ్డీలో తెలుగు టైటాన్స్ 12వ విజయం



### పూణెరి పల్టన్‌పై 48-36తో విక్టరీ

**న్యూఢిల్లీ:** ప్రొకబడ్డీ లీగ్ (పికెఎల్-11)-2024లో తెలుగు టైటాన్స్ 12వ విజయాన్ని సాధించింది. పూణేలో జరిగిన పోరులో టైటాన్స్ 48-36తో పుణెరి పల్టన్‌పై విజయం సాధించింది. తెలుగు టైటాన్స్ జట్టును కెప్టెన్, రెయిడర్ పవన్ సెహ్రావత్ ముందుండి నడిపించాడు. 16 సార్లు రెయిడింగ్‌కు వెళ్లిన కెప్టెన్ 11 సార్లు విజయవంతంగా పాయింట్లు తెచ్చాడు. 4 బోనస్ పాయింట్లు కలుపుకొని మొత్తం 15 పాయింట్లు సాధించాడు. డిఫెండర్లలో అంకింత్ 6 పాయింట్లు, అజిత్ పవార్ 3 పాయింటులతో రాణించారు. పుణెరి జట్టులో రెయిడర్ అజిత్ 10 పాయింట్లతో అదరగొట్టాడు.

సబ్‌స్టిట్యూగా ఆలస్యంగా మైదానంలోకి దిగిన అజిత్ 133 సార్లు కూతకెళ్లి 10 పాయింట్లు చేశాడు. మిగిలిన సహచరుల్లో రెయిడర్ ఆర్యవర్ధన్ నవలె 8 పాయింట్లు, డిఫెండర్లు అమన్ 5 పాయింట్లు, దాదాజో పూజారి 3 పాయింట్లతో రాణించారు. అంతకుముందు జరిగిన తొలి మ్యాచ్‌లో జైపూర్ పింక్పాంథర్స్ 31-28తో బెంగాల్ వారియర్స్‌పై గెలుపొందడంతో ప్లే ఆఫ్స్‌కు ఐదో జట్టుగా అర్హత సాధించింది. జైపూర్ జట్టులో కెప్టెన్, రెయిడర్లు అర్జున్ దేశ్వాల్ (9), అభిజిత్ మాలిక్ (7) నిలకడగా స్కోరుచేశారు. మిగతావారిలో డిఫెండర్లు రెజా మీర్‌టఘేరి(5), అంకుశ్ రాఠి(3) మెరుగ్గా ఆడారు. బెంగాల్ వారియర్స్ తరఫున రెయిడర్లు ప్రణప్రయ్ (8), అర్జున్ రాఠి (7) ఆకట్టుకున్నారు. డిఫెం డర్లలో వైభవ్ గార్డే 4 పాయింట్లు చేశాడు.

## బీమాపై జీఎస్‌టి రద్దు వాయిదా


**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీ (జీఎస్‌టి) తొలగింపు సహ పలు అంశాల్లో ఎజెండాగా జీఎస్టీ కౌన్సిల్ సమావేశం (జీఎస్‌టి కౌన్సిల్ సమావేశం) శనివారం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 55వ సమావేశానికి రాజస్థాన్‌లోని జైసల్మేర్ వేదికైంది. పలు వస్తువులపై రేట్ల హేతుబద్ధీకరణ, శ్లాబుల మార్పు వంటి అంశాలు ఇందులో చర్చకు రానున్నాయి. అయితే, జీవిత బీమా, ఆరోగ్య బీమాపై జీఎస్టీ తొలగింపు మండలి మరోసారి వాయిదావేసింది. మరింత పరిశీలన అవసరం అని మండలి అభిప్రాయపడినట్లు తెలిసింది. ఆరోగ్య బీమా, టర్మ్ జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని మినహాయించాలని పాలసీ దారులు ఎప్పటి నుంచో కోరుతు న్నారు. పరిశీలించిన మంత్రుల బృందం(జీఓఎం) నవంబర్ లో సమావేశమై చర్చిం చింది. జీఎస్టీ తొల గించేందుకు నిర్ణ యించింది. టర్మ్ పాలసీలు సహా పెద్దలు తీసుకున్న ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీ రద్దు మంత్రుల బృందం సుముఖత వ్యక్తం చేసిం ది. సాధారణ వ్యక్తులు తీసుకునే రూ.5 లక్షలలోపు ఆరోగ్య బీమా పాలసీలపైనా జీఎస్టీని మినహా యించాలని, రూ.5 లక్షలు దాటిన ఆరోగ్య బీమా పాలసీ లకు ప్రస్తుత 18 శాతం జీఎస్టీని



కొనసాగించాలని నిర్ణయించింది. ఈ వెంటనే వాయిదా వేసింది. దీంతో సామాన్యులకు మరోసారి నిరాశేఎదురైంది. ఇతర విషయాల చర్చ జరుగు తోంది. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లపై విధిస్తున్న 18 శాతం జీఎస్టీ (ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో కూడిన)ని 5 శాతం (ఐటీసీ లేకుండా) తగ్గించేందుకు ఫిట్‌మెంట్ కమిటీ ప్రతిపాదించింది. ఈ అంశం సమా వేశంలో చర్చకురానుంది. పాత విద్యుత్ వాహనాలతో పాటు చిన్న పెట్రోల్/ డీజిల్‌కార్లపై ప్రస్తుతం 12శాతం జీఎస్టీని 18% పెంచాలన్న ప్రతిపాదనపైనా ఈ భేటీలో చర్చ జరగనుంది. ప్రస్తుతం పెద్ద కార్లకు 18 శాతం జీఎస్టీ వర్తిస్తోం ది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్)ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చే అంశంపైనా చర్చించనున్నారు. స్థిరాస్తి జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణకు సంబంధించి ఏర్పాటైన మంత్రుల బృందం 148వస్తువుల రేట్లను హేతు బద్ధీకరించాలని ప్రతిపాదించింది. అందులో సిగరెట్లు, శీతలపానీయాలు, పొగాకు ఉత్పత్తులు ఉన్నాయి. ప్రస్తుతం వీటి పై ఉన్న 28 శాతం జీఎస్టీని5% చేర్చాలన్న కీలక ప్రతిపాదనపై కౌన్సిల్‌లో చర్చిం చనున్నారు. ప్రస్తుతం జీఎస్టీలో 5,12,18, 28 పన్ను శ్లాబులున్నా యి.

## రియాల్టీలో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు


**ముంబై, డిసెంబరు 21:** దేశీయ రియాల్టీ రంగంలో ప్రైవేట్ ఈక్విటీ(పిఇ) పెట్టుబడులు భారీగా పెరిగాయి. ప్రస్తుత కేలండర్ ఇయర్‌లో ఇప్పటి వరకూ 4.15 బిలియన్ డాలర్లు లభించాయి. ఒక నివేదిక ప్రకారం వార్షికంగా ఇవి 32శాతం అధికం. పెట్టుబడుల్లో అత్యధికంగా హౌసింగ్ విభాగానికి ప్రవహించి నట్లు తెలియచేసింది. 2024 ఇండియాలో పిఇ పెట్టుబడుల ట్రెండ్‌పేరుతో నివేదికను విడుదల రియాల్టీ రంగ మొత్తం పిఇ పెట్టుబడుల్లో వేర్‌హౌసింగ్ 45శాతం వాటాతో అగ్రస్థానంలో నిలవగా, రెసిడెన్షియల్ విభాగం 28శాతం వాటాను ఆక్రమించింది. కార్యాలయ విభాగం 26శాతం పెట్టుబడులను ఆకట్టుకుంది. అయితే గతేడాదితో పోలిస్తే రెసిడెన్షి యల్ విభాగం రెట్టింపునకుపైగా వృద్ధితో 117.7 కోట్ల డాలర్లు అందుకుంది. గృహ కొనుగోళ్లలో విని యోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్ ప్రభావం చూపుతోంది. కాగా వేర్‌హౌసింగ్‌కు 187.7 కోట్ల డాలర్లు అందితే, ఆఫీస్ ప్రాపర్టీలకు 109.8 కోట్ల డాలర్లు లభిం చాయి. ప్రధానంగా భారత్‌లో గత దశాబ్ద కాలం నుంచి



పెట్టుబడులు పుంజుకుంటున్నట్లు కూడా ఆ నివేదిక వెల్లడించింది. ఇ-కామర్స్, థర్డ్‌పార్టీ, లాజిస్టిక్స్ ఊపందుకున్న నేపథ్యంలో వేర్ హౌసింగ్‌కు భారీ డిమాండ్ నెలకొన్నట్లు వివరించింది. వెరసి వేర్ హౌసింగ్ విభా గం అత్యధిక పెట్టుబడులకు నెలవుగా మారినట్లు తెలియ చేశారు. ఈబాటలో గృహ రంగం కూడా ప్రస్తావించదగ్గ స్థాయిలో పెట్టుబడులను ఆకట్టు కుంటున్నట్లు పేర్కొన్నారు. పిఇ పెట్టుబడుల్లో కార్యాలయ విభాగం కొంతమేర నీరసిం చేసింది. ఈ వివరాల ప్రకారం 2024లో ఇప్పటి వరకూ రియాల్టీ లో పిఇ పెట్టుబడులు 415 కోట్ల డాలర్లను అధిగమిం చాయి. చినపట్టికీ, ఉద్యోగులు తిరిగి వర్క్‌ప్లేస్ లకు రావడం, ఆఫీసులుపెరగడం, అద్దెలుబలపడడంవంటి అంశాలు అండగా నిలుస్తున్నట్లు వివరించింది.

## 2030 నాటికి 'ఈవీ'ల్లో 5 కోట్ల ఉద్యోగాలు!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 21:** భారత్ ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఇవి) రంగం వచ్చే ఐదేళ్లలో వేగంగా అభివృద్ధి చెందుతుందని, 2030 నాటికి రూ.20 లక్షల కోట్ల స్థాయికి చేరే అవకాశం ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఉద్యోగాల కల్పన కూడా ఎన్నో రెట్లు పెరుగు తుందని అంచనా వేశారు. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్ప టికీ ప్రారంభదశలోనే ఉన్నాయి. మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటా లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్-డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా ఇవిలు రిజిస్టర్ అయినట్లు తెలిపారు.



ఇది మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే చాలా తక్కువ. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉన్నాయి, మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాతో ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మరియు డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా 'ఇవి'లు రిజిస్టర్ అయ్యాయి, విభాగాల్లో మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే తక్కువ. కానీ 2030 నాటికి పరిస్థితి పూర్తిగా మారు తుందని మంత్రి అన్నారు. ఇవి పర్యావరణ వ్యవస్థలో సుమారు 5 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేశారు. ప్రస్తుతం రూ.4.50 లక్షల కోట్లుగా ఉన్న మార్కెట్ ఐదు రెట్లు పెరిగి 2023 నాటికి రూ.20 లక్షల కోట్ల మార్కెట్‌కు చేరుకుంటుందని, భవిష్యత్తులో భారత్ గ్లోబల్ ఇవి హబ్‌గా మారాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇవిల ఫైనాన్స్ మార్కెట్ పరిమాణం కూడా రూ.4 లక్షల కోట్లకు చేరొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. రవాణా రంగం నుంచే 40 శాతం వాయు కాలుష్యం నమోదవు తోందని, అలాగే శిలాజ ఇంధనాల దిగుమతులు రూ.22 లక్షల కోట్ల స్థాయికి చేరినట్లు తెలిపారు. ఇది అతి పెద్ద ఆర్థిక సవాలుగా ఇది మారిందని వివరించారు. అందువల్లనే కేంద్ర ప్రభుత్వం హరిత ఇంధనంపై అధికంగా దృష్టిసారిస్తోందని, మొత్తం విద్యుత్‌లో 44 శాతం సౌర విద్యుత్ ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. జల విద్యుత్, సౌర విద్యుత్, హరిత విద్యుత్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

## 10% మంది గూగుల్ ఉద్యోగులకు ఉద్వాసన

**వాషింగ్టన్, డిసెంబరు 21:** టెక్ దిగ్గజం గూగుల్‌తో సహా చాలా టెక్ కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విప్లవాన్ని తీసుకొచ్చాయి. ఓపెన్ ఎఐతో సహా అనేక ఎఐ ఫెసిలిటీస్ అందుబాటులోకి రావడం కారణంగా, ఇప్పుడు అన్ని విభాగాలలో హ్యూమన్ రిసోర్సెస్ వినియోగం తగ్గింది. గూగుల్ కోసం ఎఐని అభివృద్ధి చేసే ఉద్యోగులు ఇప్పుడు ఇబ్బం దుల్లో పడ్డారు. ఎందుకంటే గూగుల్ ఇప్పుడు ఉద్యోగులలో 10 మందిని తొలగించింది. ముఖ్యంగా మేనేజర్లు, డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్లు సహా కీలక పదవుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. ఓ సమావేశానికి గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సహా బోర్డు కీలక సభ్యులు హాజరయ్యా రు. ఉద్యోగాలు కోత గురించి కీలక చర్చ తర్వాత 10 ఉద్యోగుల తొలగింపును ప్రకటించారు. ఒక విధంగా చూస్తే గూగుల్‌లో ఇకపై కొన్ని పొజిషన్స్ అవసరం లేదు, ఇది స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాటిని నిర్వహించబడుతుంది అనేది కనిపి స్తుంది అని తెలిపారు. కృత్రిమ మేధస్సు ఉద్యోగాల కోతకు ప్రత్యక్ష కారణంకాదు. ముఖ్యంగా గత సంవత్సరం గూగుల్ ఆదాయంలో 57 సెర్చ్ ఇంజిన్ నుండి వచ్చింది. అయితే గూగుల్ పోటీ రోజురోజుకూ పెరుగు తోంది. దీనికి పరిహారం చెల్లించే బాధ్యత కూడా గూగుల్‌పైనే ఉంది. ఇవన్నీ ఉద్యోగాల కోతలో భాగమే. గూగుల్ కొన్ని సంవత్సరాల క్రితం ఉద్యోగాల కోతలను ప్రారంభించింది. గూగుల్ సెప్టెంబర్ 2022లో ఉద్యోగాల కోతలను ప్రారంభించింది. ఇక క్రమంగా ఉద్యోగాలను తొలగిస్తోంది. ఇప్పుడు చేసిన 10% కోత కూడాఇందులో భాగమే. ఈ చర్య 2024లో గూగుల్ చేసిన నాల్గవ దశ తొలగిం పులు. 2024 ప్రారంభంలో అంటే జనవరిలో గూగుల్ గ్లోబల్ అడ్వర్టైజింగ్ టీమ్ నుండి 100కంటే ఎక్కువ మంది ఉద్యోగా లను తొలగించింది. జూన్‌లో క్లౌడ్‌టీమ్ నుండి 100 మందికి పైగా ఉద్యోగాలు తొలగించగా ఈ విధంగా, 2024లో ఇప్పటి వరకు 4 సార్లు ఉద్యోగాల్లో కోత విధిం చింది. జనవరి2025 నాటికి గూగుల్ మొత్తం ఉద్యోగాల కోతలు 12,000కి చేరుకుం టాయి. అంటే ప్రపంచవ్యాప్తంగా 6.4 గూగుల్ ఉద్యోగులు ఉద్యోగాలను కోల్పోతారు. గూగుల్ ఉద్యోగ కోతలలో చాలా అంశాలను పరిగణిస్తారు. ఉద్యోగి పర్ఫార్మెన్స్, ఆదాయం, అవసరాలు, పని స్థాయి, బాధ్యతలు మొదలైన వాటితో సహా కీలక అంశాలు పరిగణిస్తారు.



## వాణిజ్యం

## ఎన్‌సిడిఆర్‌సి నిర్ణయాన్ని కొట్టివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** గడువు ముగిసిన క్రెడిట్ కార్డు చెల్లింపులపై వడ్డీ రేట్లకు సంబం ధించి దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. గడువు ముగిసిన కార్డు చెల్లింపులపై ఏటా 30వ తేదీ వడ్డీరేట్లను పరిమితం చేస్తూ జాతీయ వివాదాల పరిష్కార కమీషన్ (ఎన్‌సిడిఆర్‌సి) 2008లో ఇచ్చిన తీర్పు సుప్రీంకోర్టు ఇటీవల కొట్టివేసింది. ఈ తీర్పువల్ల కార్డు చెల్లింపులపై వడ్డీ రేట్లను నిర్ణ యించే బ్యాంకులకు ఎక్కువ స్వయంప్రతిపత్తిని ఇచ్చినట్లు అవుతుందని కొందరు అభిప్రాయ పడుతున్నారు. క్రెడిట్ కార్డు లేట్ పేమెంట్ చెల్లింపులపై వడ్డీ రేట్లను సంవత్సరానికి 30శాతానికి పరిమితం చేస్తూ ఎన్‌సిడిఆర్‌సి తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆవాజ్ ఫౌండేషన్ అనే ఎన్‌జిఒ సుప్రీంకోర్టులో పిటి షన్ దాఖలు చేసింది. కార్డు బకాయిలపై ఏడాదికి 36 శాతం నుంచి 49 శాతం వరకు వడ్డీ రేట్లను వసూలు చేయడం వడ్డీ విధానాలకు వస్తుందని పీటీషన్ కింద కాగా, ఇటువంటి అధిక వడ్డీరేట్లు మితిమీరినవని, అన్యాయమైన వాణిజ్య పద్ధతిని ఎస్ సీడీఆర్సీ గతంలో తీర్పుఇచ్చింది. అయితే సుప్రీంకోర్టు ఇటీవల ఈ నిర్ణయాన్ని కొట్టివేస్తూ, ప్రస్తుత నిబంధనలకు లోబడి బ్యాంకులు తమ



సొంత వడ్డీ రేట్లను నిర్ణ యించు కునే వెసు లుబాటు కల్పించిం ది. ఈ మేరకు న్యాయమూర్తి బేల ఎం త్రివేది, న్యాయ మూర్తి సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాస నం ఎస్‌సిడిఆర్‌సి నిర్ణయాన్ని కొట్టివేసింది. వడ్డీ రేట్లను మార్కెట్ డైనమిక్స్, ఆర్బీఐ నియంత్రణ పర్యవేక్షణ ద్వారా నియంత్రిస్తారని కోర్టు పేర్కొంది.

## నెట్‌ఫ్లిక్స్‌కు రూ.42.3 కోట్ల జరిమానా..

**ముంబై, డిసెంబరు 21:** సాంకేతికత అభివృద్ధి చెందడంతోపాటు వినోదం కూడా పెరిగింది. గతంలో సినిమాథియేటర్లు, టెలివిజన్లు, రేడియోలు వినోదం కోసం ఉప యోగిస్తున్నాము. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్ వంటి ఒటిటి ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తున్నారు. ఈ పరి స్థితిలో నెట్‌ఫ్లిక్స్ ఒటిటి సైట్‌పై మోసం ఆరోపణలు వచ్చాయి. నెట్‌ఫ్లిక్స్ఒటిటి సైట్ తన వినియోగదారుల సమాచారం ఎలా ఉపయోగించబడుతుందో సరిగ్గా వివరిం వ్యక్తిగత సమాచా రాన్ని ఎలా ఉపయోగి స్తుందనే దానిపై తగిన సమాచారం అందించ లేదని అధికారులు తెలి పారు. అందువల్ల విని యోగదారులు తమ వివ రాలను ఎలా ఉపయోగి స్తున్నారు అనే ప్రశ్నలను లేవనెత్తినప్పటికీ, వారికి సరైన సమాధానాలు చడంలో విఫల మైనందున పెనాల్టీ పడింది. మరో మాటలో చెప్పాలంటే, 2018-2020 మధ్య వినియోగదారుల వివరా లను ఎలా ఉపయోగించారో నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా వివరిం చలేదు. దీనిపై దర్యాప్తు 2019లో ప్రారంభ మైంది. ఈ దర్యాప్తులో నెట్‌ఫ్లిక్స్ జిడిపిఆర్ (యూరోపియన్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్) వ్యవస్థ సూత్రాలకు అనుగుణంగాలేదని కనుగొన్నారు. డిపిఎ (డచ్ డేటా ప్రొటెక్షన్ అథారిటీ) చేసిన ఈ పరిశోధనలో నెట్ ఫ్లిక్స్ వారికంపెనీ విధానాల గురించి, వారి వినియోగదారుల సమాచారం ఎలా నిర్వహించబడుతుందనే దానిపై స్పష్ట తలేనట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా నెట్‌ఫ్లిక్స్ వినియోగ దారుల ఇవ్వలేదని అంటున్నారు. ఫలితంగా డీపీఏ నెట్ ఫ్లిక్స్‌కు 4.75 మిలి యన్ యూరోల జరి మానా, భారతకరెన్సీలో దాదాపు రూ.42.35 కోట్ల జరిమానా విధించారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.